సమావేశము - VIII
రెండవ విడత సమాగమం
వాల్యూం - I
నెం. 7

వెల : రూ. 97-50
15 మార్చి, 2022
మంగళవారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి. నెం.
1. సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
2. జీరో అవర్	...	01
3. వాయిదా తీర్మానం	...	22
4. ప్రభుత్వ బిల్లులు :	...	22

* 2022, తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు (2022 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. 3)

* 2022, తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు (2022 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం. 4)

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎన్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము – రెండవ విడత సమాగమం – ఏడవ రోజు)

మంగళవారం, మార్చి 15, 2022

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

MR. SPEAKER:- Please resume your seats. All the papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy in each of the 1st, 2nd ,3rd and 4th Annual Reports of the Telangana State Seeds Development Corporation Limited for the years, 2015-16, 2016-17, 2017-18 and 2018-19 respectively, as required under Section 395 (1)(b) of the Companies Act, 2013, along with reasons for delay.

2. A copy in each of the Reports of the Comptroller and Auditor General of India on the State Finances Audit Report (Report No.1 of 2021) for the year ended 31st March, 2020, Finance Accounts (Volumes/I and II) and Appropriation Accounts for the Year, 2020-21, as required under Article 151(2) of the Constitution of India".

There is one announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that the Hon'ble Members have approached me today, before commencement of the House stating that as they have some matters of public importance relating to their Constituencies, that have to be brought before+ the House and requested that opportunity be provided to raise those matters on the Floor of the House.

In view of the above request, as a special case, I deem it appropriate to consider their request and to afford them an opportunity to raise the matters before taking up today's Business to be transacted in the House. The concerned Ministers may treat the matters so raised as 'Zero Hour' Mentions.

The Hon'ble Members are requested to make a brief mention one after the other, as called by the Chair, so that more Members may get the opportunity.

Now, we will take up Zero Hour.

జీరో అవర్

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో సిరోల్ అనే పెద్ద గ్రామం ఉన్నది. ఈ గ్రామం ఇప్పుడున్నటువంటి కొరవి మండల కేంద్రానికి ఇరవై కిలో మీటర్ల దూరంలో ఉన్నది. అదే విధంగా డోర్నకల్‌లో ఉండే గ్రామాలు కూడా ఈ సిరోల్ గ్రామానికి దగ్గరగా ఉన్నాయి. రెండు, మూడు సార్లు మీ దయతో ఈ వేదికగా నేను మాట్లాడటం జరిగింది. సిరోల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తే ఇరవై గ్రామాలకు, ముప్పై తండాలకు చాలా దగ్గరవుడమే కాకుండా పరిపాలన

సులభతరమవుతుంది. కాబట్టి దయచేసి డోర్నకల్ నియోజకవర్గంలోని సిరోల్ గ్రామాన్ని మండల కేంద్రంగా డిక్లేర్ చేస్తే తద్వారా ప్రభుత్వానికి కూడా మంచి పేరు రావడమే కాకుండా నాకు కూడా మంచి పేరు వస్తుంది. పబ్లిక్‌కు కూడా సౌకర్యవంతమవుతుంది. అందువల్ల సిరోల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా నా మనవిని లేఖ ద్వారా ఇవ్వగా వారు కూడా సదరు విషయం గురించి రిపోర్టు అడిగితే కలెక్టర్ గారి నుంచి ప్రభుత్వానికి రిపోర్టు కూడా అందింది. రిపోర్టు చాలా పాజిటివ్‌గా, అనుకూలంగా ఉన్నందున దయచేసి సిరోల్ గ్రామాన్ని రెవెన్యూ మండలంగా, పంచాయతీ మండలంగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- దయచేసి గౌరవ సభ్యులకు నా విజ్ఞప్తి ఏమిటంటే దయచేసి జీరో అవర్‌లో మంత్రులను డిస్టర్బ్ చేయకండి. ఎందుకంటే వాళ్లు సభ్యులు మాట్లాడిన అంశాలను నోట్ చేసుకోవాల్సి ఉంటుంది.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు రెడ్యానాయక్ గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. అది నా సొంత మండలం అయినందున నేను కూడా వారితో కలిసి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి సిరోల్ మండల కేంద్రం ఏర్పాటుకు నేను కూడా సహకరించడంతోబాటు కృషి చేస్తానని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

శ్రీ వై. అంజయ్య:- అధ్యక్షా, మా షాద్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాలు ఉంటే నాలుగు మండలాలలో జూనియర్ కళాశాలలు లేవు. ఒకొక్క మండలంలో యాభై నుంచి అరవై వేల జనాభా ఉంటుంది. కాబట్టి నాలుగు మండలాలలో వెంటనే జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అంజయ్య గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఎన్. దివాకర్ రావు :- అధ్యక్షా, ఇది గిరిజన శాఖామాత్యులకు సంబంధించిన ప్రశ్న. ట్రైబల్ ఏరియాలలో మా ఆజ్గరు మండలంలోని నాగారం గ్రామం ట్రైబల్స్ వ్యవసాయ రంగానికి డబ్బులు కట్టినప్పటికీ దానికి సంబంధించిన కరెంటు పోల్స్ వేయలేదు. గతంలో ఐటిడిఏ సంస్థ కట్టేది కానీ ఇప్పుడు కట్టడం లేదు. నాగారం గ్రామంలో 22మంది అప్లై చేసుకున్నారు. కరెంటు పోల్స్ గురించి డబ్బులు కట్టాలంటే సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు అవుతుంది. ఈ సమస్య కేవలం మా ప్రాంతంలోనే కాదు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో అలాంటి రైతులు ఎవరైతే కట్టుకుంటారో వారందరికీ వ్యవసాయ రంగంగా ఆ కరెంటు పోల్స్‌ను ఐటిడిఏ గాని, ప్రభుత్వం గాని కట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు దివాకర్‌రావు గారు ప్రసావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ బడ్జెట్‌లో కూడా ట్రైబల్ ఏరియాలో త్రీ ఫేజ్ కరెంటు రైతులకు అందించడానికి బడ్జెట్ కేటాయించుకున్నందున దానిని సమీక్షించి ఆ పని పూర్తి చేయడానికి నేను చర్యలు తీసుకుంటాను.

10.10 ఉ.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! میرا مسئلہ وزیر صحت سے متعلق ہے۔ میرے حلقہ اسمبلی میں چار ہاسپٹلس ہیں، نیلوفر ہاسپٹل ہے جو بچوں کے لئے ہے، ایم این جے کینسر ہاسپٹل ہے جو کینسر کے مریضوں کے لئے ہے، مدر ونی دیوی آئی ہاسپٹل ہے جو آنکھ کے مریضوں کے لئے ہے اور اس کے ساتھ ایریا ہاسپٹل نامپلی بھی ہے۔ میں جب سے ہاسپٹلس ڈیولپمنٹ کمیٹی کا چیرمین بنا ہوں، اس ہاسپٹل نے بہت زیادہ ترقی کی ہے۔ پہلے آؤٹ پیشنٹ میں روزانہ 80-100 مریض آتے تھے لیکن آج 1,500 سے زیادہ مریض آؤٹ پیشنٹ میں آرہے ہیں۔ اسی طرح زچگیاں بھی روزانہ 400 سے زیادہ ہورہی ہیں اور دیگر چیزیں بھی اچھی ہورہی ہیں۔ جب ہمارے لکشمارڈی صاحب وزیر صحت تھے، اس وقت سے میں مسلسل نمائندگی کررہا ہوں۔ ایریا ہاسپٹل نامپلی میں آئی سی یو یونٹ قائم کیا جانا چاہئے۔ ایسے ہی آج ڈائلاسس سنٹر بھی بے حد ضروری ہے کیونکہ آج کئی لوگ گردہ کے امراض میں مبتلا ہیں۔ اس کے لئے ایریا ہاسپٹل نامپلی میں ڈائلاسس سنٹر کے قیام کے لئے ہم مسلسل نمائندگی کررہے ہیں۔ اس پر عمل آوری کی جانی چاہئے۔ اسی طرح نیلوفر ہاسپٹل بچوں کا دواخانہ ہے۔ اس میں بچوں کے تمام امراض کا علاج کیا جاتا ہے لیکن جو بچے دل کے امراض میں مبتلا ہوتے ہیں، ان کے لئے کوئی علاج کی سہولت نہیں ہے۔ اگر بچوں کے دل میں سوراخ ہوتا ہے تو ان کو علاج کے لئے کسی خانگی دواخانہ سے رجوع کرنا پڑتا ہے۔ تو میری حکومت سے گزارش ہے کہ نیلوفر ہاسپٹل میں بچوں کے دل کے امراض کے لئے بھی کارڈیالوجی یونٹ قائم کرتے ہوئے علاج کی سہولت فراہم کیجئے۔ یہ میری گزارش ہے۔ بہت بہت شکریہ۔

جناب کے۔تارک راما راؤ(JANAB K.TARAKA RAMA RAO): اسپیکر صاحب! جناب جعفر حسین صاحب نے نامپلی ایریا اسکول میں آئی سی یو اور ڈائلاسس سنٹر کی سہولت اور ٹیلی فرما اسکول میں کارڈی الوجی سنٹر کے بارے میں کہا۔ آپ لکھ کر بھی دے دیجئے۔ میں وزیر صحت کو دے دوں گا۔ ہم نے نوٹ بھی کرلیا ہے، لیکن اگر آپ لکھ کر بھی دیں تو اور آسانی ہوگی۔

శ్రీ ఆరూరి రమేష్ :- అధ్యక్షా, జాతీయ రహదారి-563 కాకినాడ వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ రహదారి. మా నియోజకవర్గంలోని హసన్‌పర్తి హెడ్‌క్వార్టర్స్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారి చలువతో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ల సాగుతో మా దగర భూముల ధరలు పెరిగాయి. మా నియోజకవర్గానికి చెందిన పర్వతగిరి, ముచ్చెర్ల, హసన్‌పర్తి ప్రాంతాల్లోని రైతుల భూములు ఎకరాల కొద్ది ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ రహదారి కొరకు భూసేకరణ చేయడం జరిగింది. కాబట్టి, దయచేసి ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం సరైన నష్టపరిహారాన్ని నిర్ణయించి రైతున్నలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు శ్రీ ఆరూరి రమేష్ గారు వారి నియోజకవర్గం హసన్‌పర్తి ప్రాంతంలోని జాతీయ రహదారి-563 గ్రీన్‌ఫీల్డ్ రహదారి కోసం జరుగుతున్నటువంటి భూసేకరణ భూముల ధరల విషయం ప్రస్తావించారు. ఈ అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, సంబంధిత అధికారులతో మాట్లాడటం జరుగుతుంది.

శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్:- అధ్యక్షా, మన ఊరి-మన బడి కార్యక్రమంలో భాగంగా మూడు విడుతలుగా పాఠశాలలన్నీ బాగు పడతాయని పూర్తి విశ్వాసం ఉంది. నా నియోజకవర్గంలోని మెట్‌పల్లిలో ఉపాధి హామీ పని కింద నిర్మాణం చేపట్టిన ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంది. సదరు డిగ్రీ కళాశాల మౌళికసదుపాయాల కొరకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఇప్పటికే గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకురావడం జరిగింది. దయచేసి మన ఊరి-మన బడిలో భాగంగా పాఠశాలలే కాకుండా అక్కడక్కడ నడవలేకుండా, సౌకర్యాలు లేని స్థితిలో జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు ఏవైతే ఉన్నాయో, అటువంటి వాటికి కొంత, కొంత అయినా నిధులు కేటాయించాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు వారి నియోజకవర్గంలోని డిగ్రీ కళాశాల సౌకర్యాల అంశాలను ప్రస్తావించారు. నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు ఈ అంశాన్ని చేరవేస్తాను.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, నా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులున్నాయి. అందులో 17 వార్డులకు గానూ సంబంధిత మున్సిపాలిటీ మెయింటనెన్స్ చేస్తుంది. మిగతా 17 వార్డులు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉన్నటువంటి స్థలంలో ఉన్నాయి. ఈ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉన్నటువంటి స్థలాల్లో కొంతమంది సింగరేణిలో పని చేసి పదవీ విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్నారు. అలా నివసిస్తున్న కార్మికులకు పట్టాలివ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో సింగరేణి అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతాన్ని ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. కానీ, సంబంధిత కార్మికులకు పట్టాలు మాత్రం ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాంతమంతా మంచినీరు మరియు విద్యుత్ కొరత ఏర్పడింది. మా ప్రాంతానికి మంచినీరు మరియు విద్యుత్ ఇవ్వడం లేదేంటని సింగరేణి అధికారులను అడుగగా, ఇప్పటికే ఆ ప్రాంతాన్ని ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. మాకు ఎలాంటి సంబంధం లేదని సింగరేణి అధికారులు అంటున్నారు.

అక్కడ మున్సిపాలిటీ వారు మెయింటెనెన్స్ చేద్దామంటే, సదరు ప్రభుత్వ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగించలేదు. కాబట్టి, ఈ ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న కార్మికులకు పట్టాలిప్పించి, ఆ స్థలంలోని డ్రైనేజీ సిస్టమ్‌కి గానీ, సెంట్రల్ లైటింగ్‌కి గానీ, రోడ్ల మరమత్తు లాంటి మెయింటనెన్స్ కొరకు పట్టణ ప్రగతి నిధుల నుండి కొన్ని నిధులను కేటాయించాలని కోరుతున్నాను. ఈ అంశానికి సంబంధించిన ఫైలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ఉన్నది. దయచేసి రెండు, మూడు రోజుల్లో ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు: గౌరవ సభ్యులు శ్రీ దుర్గం చిన్నయ్య గారు కార్మికులకు పట్టాలు ఇవ్వాలనే అంశాన్ని

ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు సింగరేణికి సంబంధించి గతంలోనే జి.ఓ. నెం.76 ఇచ్చి వారికి కొంత వెసులుబాటు కల్పించారు. ఇంకా ఏమైనా సమస్యలు అపరిష్కృతంగా ఉంటే, దానిని కూడా పరిశీలించి న్యాయం చేస్తాం.

శ్రీ లావుడ్యా రాములు:- అధ్యక్షా, నా వైరా నియోజకవర్గంలో జూలూరుపాడు అని ఒక గిరిజన మండలం ఉంది. ఈ మండలం అటు ఖమ్మం జిల్లాకు అరవై కిలోమీటర్ల దూరంలో, ఇటు కొత్తగూడెం జిల్లాకి 30 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అంటే రెండు జిల్లాలకు బార్డర్‌లో ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా కూడా అక్కడ కేవలం ఉన్నత పాఠశాల సౌకర్యం మాత్రమే ఉంది కానీ జూనియర్ కళాశాల సౌకర్యం లేదు. అక్కడున్నటువంటి ఎస్సీ/ఎస్టీలు, బిసిల కులాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతిలోనే డ్రాపవుట్ అవుతున్నారు.

కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో తెలంగాణ వినూత్నంగా ముందుకు పోతున్న సందర్భంలో దయచేసి అక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాములు గారు జూలూరుపాడు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కొరకు ప్రస్తావించారు. ఈ అంశాన్ని సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తాను.

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం ఖైరతాబాద్ నియోజకవర్గానికి సంబంధించినది. గౌరవ ముఖ్యమంత్రి గారు మా నియోజకవర్గంలోని దీన్‌దయాల్ నగర్, దుర్గాభవాని నగర్, నవ నిర్మాణ్ నగర్, అంబేద్కర్ రోడ్డు నెం.46 ప్రాంతాల్లో రెండు పడక గదుల నిర్మాణానికి మంజూరు ఇచ్చారు. కానీ, వాటికి సంబంధించిన నిధులు ఇంకా కేటాయించలేదని అధికారులు తెలపడం జరిగింది. అదే కాకుండా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బిజెఆర్ నగర్‌లో ఒక ఖాళీ స్థలం ఉంది. అక్కడ కూడా రెండు పడక గదుల నిర్మాణం చేపట్టాలని కోరుతూ వెంటనే వీటన్నింటికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతున్నాను.

దాంతోపాటు సిటీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల నిర్మాణం ఆలస్యం అవుతోంది. ఆ పనులకు కూడా తొందరగా ప్రారంభించేందుకు అధికారులను ఆదేశిస్తూ, వెంటనే పొసెషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ దానం నాగేందర్ గారు వారి నియోజకవర్గంలోని రెండు పడక గదుల విషయం మరియు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గురించి ప్రస్తావించారు. వెంటనే ఈ అంశాల పరిష్కారానికి కృషి చేస్తాం.

10.20 ఉ. **శ్రీ చిరుమర్తి లింగయ్య:-** అధ్యక్షా, నా నకిరేకల్ నియోజకవర్గంలో నార్కెట్ పల్లి, చిట్యాల, కట్టంగూర్ మండల పరిధిలో జూనియర్ కళాశాల లేక, విద్యార్థులు దాదాపు 40,50 కిలోమీటర్ల దూరం ఉండే నల్గొండలో ఉన్న కాలేజీకి పోవాల్సి వస్తుంది. నా ప్రాంతంలో ఉన్న పేద వర్గాల మహిళలు, విద్యార్థులు నల్గొండ వెళ్ళి చదువుకోవాలంటే ఇబ్బంది అవుతుంది కాబట్టి జూనియర్ కళాశాలని ఇప్పించాలని కోరుకుంటూ, నల్గొండ హెడ్‌క్వార్టర్‌లో డిగ్రీ కళాశాల ఉంది. జూనియర్, డిగ్రీ కళాశాలలు కంబైండ్‌గా నడుస్తున్నాయి. కాబట్టి డిగ్రీ కళాశాల భవనానికి ఐదు కోట్లు మంజూరు చేయాలని గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ గారిని కోరడం జరిగింది. అదికూడా ఇప్పించే ఏర్పాట్లు చేయాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య గారు ప్రస్తావించిన జూనియర్‌కాలేజ్, డిగ్రీ కాలేజ్ అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

جناب احمد بن عبد اللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! 2017ء ٹی آر ٹی کی 535 جائیدادیں اب تک خالی ہیں۔ اس کی وجہ یہ ہے ایس سی، ایس ٹی، بی سی اور خواتین کے زمرہ کے جو محفوظ سیٹس تھے، 2017ء سے 535 جائیدادیں خالی ہیں۔ ہم ہر اسمبلی سیشن میں اس مسئلہ کو اٹھاتے آئے ہیں۔ حکومت سے میری گزارش ہے کہ وہ ان جائیدادوں کو de-reserve کرے۔ جن طلبہ نے امتحان میں میرٹ میں کامیابی حاصل کی ہے، آپ ان کو ملازمت فراہم کیجئے۔ چونکہ اردو میڈیم میں ایس سی اور ایس ٹی کے امیدوار نہیں آتے، وہ جائیدادیں ویسے ہی خالی پڑی ہوئی ہیں۔ ان کو

de-reserve کرنے کا ایک process ہے۔ ان کو de-reserve کرکے جو امیدوار میرٹ میں ہیں ان کو ملازمت دی جائے۔ ہم اس مسئلہ کو اسمبلی کے ہر سیشن میں اٹھا رہے ہیں۔ ہم امید کرتے ہیں کہ اسمبلی کے اس سیشن کے بعد حکومت اس پر عمل آوری کرے گی۔ شکریہ۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బలాలా గారు ఉర్దూ టీచర్ల కోసం ప్రస్తావించారు, వారు రాతపూర్వకంగా ఇస్తే సంబంధిత మంత్రిగారికి చర్యల నిమిత్తం పంపిస్తాము.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి:– ధన్యవాదాలు అధ్యక్షా, ఇది ఈ రాష్ట్రంలోని మొత్తం రైతాంగానికి సంబంధించిన సమస్య. మన దగ్గర బయోఫెర్టిలైజర్, బయో పెస్టిసైడ్స్ అనే ఎరువులు చాలా చోట్ల అమ్ముతున్నారు. వాటికి లీగల్‌గా పర్మిషన్లు కూడా లేవు. అవి గుంటూరు, ఆంధ్రా ప్రాంతాలనుంచి సరఫరా అవుతున్నాయి. అవి మా ప్రాంతానికి దగ్గరగా ఉంటుంది కాబట్టి అన్ని ఎరువుల షాపుల మీద దాడులు చేస్తున్నారు. దానివల్ల కొంతమంది నిజంగా బయో ఆర్గానిక్ ఎరువులను అమ్ముతున్నా దాడులు చేస్తున్నారు. మాదగ్గర కెవికె అనే బయో ఫెర్టిలైజర్ ఉంది. మిర్చి పూతకి ఆ ఎరువు బాగా పనిచేసింది. కాబట్టి పర్మిషన్లు లేకుండా అమ్మేవారి మీద చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే కెమికల్స్ – ఆ బయోఫెర్టిలైజర్, బయో పెస్టిసైడ్స్‌లో కెమికల్స్ కలిసాయో లేదో పరీక్ష చేసే యంత్రాంగం కూడా లేదు. దీనిమీద కొద్దిగా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మా హుజూర్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలో యాదవులకి గొర్రెలు పంపకం జరగలేదు. మా మునిసిపాలిటీలో ఎక్కువ మంది యాదవ సోదరులు ఇంకా గొర్రెల మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. దయచేసి గొర్రెల పంపిణీ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మునిసిపాలిటీని కూడా కలపాలని కోరుతున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు సైదిరెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ అరెకపూడి గాంధీ:– ధన్యవాదాలు అధ్యక్షా, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి సంబంధించిన అంశం. పేద మధ్యతరగతి ప్రజానీకం ఇల్లుకట్టుకుంటే, అవి అక్రమంగా కట్టుకున్నారని ఎలక్ట్రిసిటీ మీటర్లు ఇవ్వడంలేదు. గతంలో కేటీఆర్‌గారు మన నగరం కార్యక్రమం పెట్టి వీటికి ఎలిజిబిలిటీ బాండ్లను తీసుకుని మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వమని చెప్పినపుడు ఒక సంవత్సరం ఇచ్చారు. రెండవ సంవత్సరం నుంచి ఇవ్వడం లేదు. దాదాపు 300 ట్రాన్స్‌ఫార్మర్ల అవసరం ఉంటే, అక్రమ కట్టడాలు,పర్మిషన్లు లేవని ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదు. దయచేసి కేటీఆర్‌గారు, అలాగే సంబంధిత మంత్రిగారు చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారాన్ని చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ శేరిలింగంపల్లి శాసన సభ్యులు గాంధీగారు ప్రస్తావించిన కరెంటు మీటర్ల అంశాన్ని నోట్ చేసుకున్నాము. తొందరలోనే దాన్ని పరిశీలించి తగు చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్. భాస్కర్ రావు:– అధ్యక్షా, మా మిర్యాలగూడ మునిసిపాలిటీలో దాదాపు 10 వేల మంది మహిళా విద్యార్థినులు ఇంటర్మీడియట్ చదువుకుంటున్నారు. వారికి డిగ్రీ కాలేజీని మంజూరు చేయాలని నేను ఎం.ఎల్.ఎగా ఎన్నిక అయినప్పటి నుంచీ అడుగుతున్నాను. దయచేసి వారికి డిగ్రీ కాలేజీని మంజూరు చేయాలి. మా మునిసిపాలిటీలో నాలుగవ తరగతి, ఐదవ తరగతి ఉద్యోగస్తులకు జి.ఒ నెం.59 ప్రకారం 100 గజాల స్థలంలో ఉన్న ఎన్.ఎస్.పి క్వార్టర్లను కేటాయించారు. వారికి ఆ క్వార్టర్లు పర్మినెంటుగా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు భాస్కర్ రావు గారు వారి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల, అలాగే ఎన్.ఎస్.పి క్వార్టర్ల అంశం ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము.

శ్రీ బానోతు శంకర్ నాయక్:– అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఇది బర్నింగ్ సమస్య. ఎలక్షన్ సమయంలో ఇనుగుర్తి గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని మా ప్రియతమ నాయకులు కోఆర్‌గారు, అలాగే కేటీఆర్‌గారు మాటిచ్చారు. దీనికోసం అక్కడ ప్రజలు రెండునెలలుగా నిరాహార దీక్షకు

పూనుకున్నారు. ప్రభుత్వం వెంటనే దాన్ని మండలంగా ప్రకటించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అలాగే Horticulture Degree College at Malyala, ఈ కాలేజీ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ప్రొసీడింగ్ వచ్చింది, ఇదికూడా త్వరగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శంకర్ నాయక్‌గారు ఇనుగుర్తి మండలం విషయం అలాగే హార్టీకల్చర్ కాలేజ్ గురించి ప్రస్తావించారు, నోట్ చేసుకున్నాను.

శ్రీ పోడెం వీరయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా భద్రాచలం పట్టణానికి సంబంధించిన రెండు విషయాలు – భద్రాచలం పట్టణంలో రెండవ బ్రిడ్జి నిర్మాణం ఇప్పటిదాకా జరగలేదు. దాదాపు ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. ఇప్పటికీ పూర్తి కాలేదు. దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా మన ముఖ్యమంత్రిగారు 2014వ సంవత్సరంలో భద్రాచలం వచ్చినపుడు భద్రాచల పట్టణ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామన్నారు, ఇప్పటివరకు మంజూరు కాలేదు. ఆ 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా పోలవరం నిర్మాణం జరుగుతున్న సందర్భంగా భద్రాచల పట్టణం మునగకుండా అన్నీ చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే అక్కడ ఉన్న పోడు భూములన్నిటికీ పట్టాలు ఇస్తామని అన్ని వివరాలు తీసుకున్నారు, ఇప్పటివరకు పట్టాలు రాలేదు. తక్షణమే చర్యలు తీసుకొని గిరిజనులకు న్యాయం చేయాల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు పోడెం వీరయ్య గారు ప్రస్తావించిన అంశాలన్నీ నోట్ చేసుకున్నాను.

డా. వి.ఎం. అబ్రహాం:- అధ్యక్షా, బోయ వాల్మీకిలను ఎస్.టి జాబితాలో చేర్చాలనే అంశం చాలా కాలం నుంచి పెండింగులో ఉంది. వేరే రాష్ట్రాలలో కర్ణాటక, ఆంధ్రాలలో బోయ వాల్మీకిలను ఎస్.టి జాబితాలలో చేర్చినారు. ఈ అంశంపై గౌరవ ముఖ్యమంత్రిగారు తీర్మానం చేసి కేంద్రప్రభుత్వానికి కూడా పంపించినారు. ఇటీవల జరిగిన వనపర్తి మీటింగులో కూడా ఈ విషయం ప్రకటించినారు. దీనిపై చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు అబ్రహాంగారు బోయ వాల్మీకిలను ఎస్.టి జాబితాలలో చేర్చే అంశం గురించి ప్రస్తావించారు, నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలిస్తాము.

10.30 ఉ.

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! وزیر بلدیہ کے ٹی آر صاحب سے میری یہ گزارش ہے۔ شہر حیدرآباد اور خصوصاً پرانے شہر حیدرآباد میں حالیہ بارش سے جو تباہی مچی تھی، اس تعلق سے میں کہنا چاہتا ہوں کہ نالوں کی توسیع اور ان کے ریٹیننگ والس وغیرہ کے مختلف کام کروڑوں روپئے کی لاگت سے چل رہے ہیں۔ کچھ کام ایسے ہیں جو بالکل سست رفتاری سے چل رہے ہیں۔ اس کے لئے میری درخواست ہے کہ بارش کا موسم شروع ہونے سے پہلے منسٹر صاحب ایک جائزہ اجلاس منعقد کریں تاکہ کہاں کہاں کیسے کام ہو رہے ہیں اور کتنے ہو رہے ہیں، ان کا جائزہ لیا جائے تو بہتر ہوگا۔ ایسا کرنے سے کاموں میں تیزی بھی پیدا ہوگی اور بہت سارے کام جو ست ہو گئے ہیں جیسا کہ کنٹراکٹرس کہتے ہیں کہ ہمیں بل نہیں ملا، جس کی وجہ سے کام روک دئے جا رہے ہیں۔ بارش کا موسم پھر آنے والا ہے۔ اس میں عوام کا دوبارہ کوئی نقصان نہ ہو۔ دوسری بات یہ ہے کہ اگر نئے نالوں کی توسیع کے لئے بھی فنڈس جاری کئے جائیں تو ان کاموں میں تیزی پیدا ہوگی۔ چار دن کے بعد ہمارے پاس شب برات آ رہی ہے۔ اگر آپ زونل کمشنرس کو ایک ٹیلیفون ضرور کر دیں کہ تمام قبرستانوں میں صفائی کا انتظام کیا جائے تو بہتر ہوگا۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب اس پر توجہ دیں گے۔

جناب کے تارک راما راؤ(JANAB K.TARAKA RAMA RAO): اسپیکر صاحب! جناب پاشاہ قادری صاحب نے monsoon preparedness کی بات کی۔ میں ہر ہفتہ اس کا جائزہ لے رہا ہوں۔ اسی طرح آپ نے جاگنے کی رات کے بارے میں بھی کہا۔ میں ضرور ہمارے سارے آفیسرس کو ابھی اطلاع دے دوں گا اور میونسپالٹی کی طرف سے جو بھی کام کرنے ہیں ضرور کروا دیں گے۔

శ్రీ కె. ఉపేందర్ రెడ్డి :- అధ్యక్షా, మా పాలేరు నియోజకవర్గానికి సంబంధించిన అంశం గురించి నేను ప్రస్తావించదలచుకున్నాను. కామంచికల్లు, పడమటి తండా, దారెడు అనే మూడు గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి ఇవి రఘునాథపాలెం మండలంలో ఉన్నాయి. దీని వల్ల పరిపాలనాపరమైన

ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి ఈ మూడు మండలాలను మా ఖమ్మం రూరల్ మండలంలో కలువలసిందిగా కోరుతున్నాను. అలాగే ఖమ్మం రూరల్ మండలం లక్ష కంటే ఎక్కువ జనాభా, ఎనభై వేల ఓట్లతో ఉంటుంది.

ఖమ్మం రూరల్ మండలాన్ని కూడా ఎం.వెంకటాయపాలెం కేంద్రంగా రెండు మండలాలుగా విభజించాలని ఇంతకుముందు కూడా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాము. మరొక సారి తమరి ద్వారా ఈ రెండు మండలాల విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తూ, రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన కొత్త మండలాల ఏర్పాటు అంశాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలిస్తాము.

డా. మెతుకు ఆనంద్:- అధ్యక్షా, ఇది మున్సిపల్ మంత్రిగారికి చెందిన అంశం. గౌరవ ముఖ్యమంత్రిగారి పుణ్యమా అని, మా వికారాబాద్ పట్టణం వికారాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్ కావడం జరిగింది. అక్కడ జనాభా కూడా ఇంచుమించు లక్షవరకు ఉంటుంది. ఈ మధ్యనే రోడ్ డివైడరు, సెంట్రల్ లైటింగ్ చేయడం జరిగింది. ఇంకా బిజేఆర్ చౌరస్తా నుండి రాజీవ్ నగర్ కాలనీ వరకు, ఎన్టీఆర్ చౌరస్తా నుండి రాజీవ్ నగర్ కాలనీ వరకు, బిజేఆర్ చౌరస్తా నుండి అనంతగిరిపల్లి వరకు, ఆలంపల్లి నుండి కొత్తగాడి వరకు, ఎన్నపల్లి నుండి శివారెడ్డి పేట వరకు, గోదంగుడా రైల్వే ట్రాక్ వరకు సెంట్రల్ లైటింగ్, రోడ్డు డివైడర్ చేయాలని కోరుతున్నాను. అట్లాగే శివారెడ్డి పేటకు సంబంధించి ఒక మినీ ట్యాంక్‌బండ్ ఏర్పాటుచేసి, నిధులు సమకూర్చి, వీలైనంత త్వరగా చేయాలని తమరి ద్వారా గౌరవ మున్సిపల్ శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు డా. ఆనంద్‌గారు రోడ్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు నిధులు కోరుతున్నారు. గతంలో కూడా వారి కోరిక మేరకు నిధులు మంజూరు చేశాము. వారు చెప్పినవన్నీ నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ టి. ప్రకాష్‌గౌడ్:- అధ్యక్షా, మాది మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, 57వ వార్డు. ఉమ్మడి రాష్ట్రంలో మాకు స్టేడియం శాంక్షన్ అయింది. కాని అప్పుడు ఎవరూ దానిని పట్టించుకోలేదు. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత దానికి ప్రాధాన్యం ఇచ్చి, నిధులు కేటాయించారు. కాని ఇంచుమించు సగం పనులు చేసి, వదిలేశారు. ఈ విషయం మున్సిపల్ మంత్రిగారికి కూడా తెలుసు. ఇప్పటికి 15 సంవత్సరాలు అవుతున్నది. దానికి మరికొంత డబ్బు ఖర్చుపెట్టినట్లయితే, పనులన్నీ పూర్తవుతాయి. ఎలక్షన్ల లోపు ఈ పెండింగ్ పనులు చేయాలని కోరుతున్నాను.

అలాగే హైదర్‌షాకోట, కిస్మత్‌పురాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తయి, కలరింగ్ పనులు కూడా చేశారు. వాటిని బీదవారికికేటాయించినట్లయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి నియోజకవర్గానికిసంబంధించి హౌజింగు ఇతర పెండింగ్ పనులు గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము.

శ్రీ ఆత్రం సక్కు :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి మహిళా ఆర్థిక ప్రగతికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అమలుపరుస్తున్న ఐకేపి ఉద్యోగుల సమస్యలు, అదే విధంగా కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పనిచేస్తున్న ఆశావర్కర్ల సర్వీసు మరియు ఆర్థికపరమైన సమస్యలు చెబుతున్నాను. ఈ రోజు గిరిజన ప్రాంతాలలో గిరిజనాభివృద్ధి కొరకు కృషిచేస్తూ, ఆశ్రమ పాఠశాలలు మరియు గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్‌టిలు మరియు పార్ట్‌టైం టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలు పచ్చదనం మరియు పరిశుభ్రతతో ఉన్నాయంటే కారణం గ్రామ పంచాయతీ సిబ్బంది, వర్కర్స్‌తోపాటు గ్రామ పంచాయతీ సెక్రటరీలు పూర్తి స్థాయిలో పని చేయడం ద్వారా మన దేశస్థాయిలో అనేక అవార్డులు పొందుతున్నాము. వారికి

సంబంధించినటువంటి సర్వీసు మరియు ఆర్థికపరమైన సమస్యలు కూడా పరిష్కరించాలని కోరుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలను నూటికి నూరు శాతం అక్కడ స్థానికంగా ఉన్న ఆదివాసీలకు ఇచ్చే జీ.ఓ. ఏదైతే ఉందో దానిని పునరుద్ధరించాలని, అదే విధంగా గిరిజన ప్రాంతాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన గిరి వికాస్ అనే పథకం అటవీ భూములకు కూడా వర్తింపజేసి, త్రీ ఫేజ్ కరెంటును చేనులకు కూడా వర్తింపజేసి, ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు, రెండు మూడు విషయాల గురించి ప్రస్తావించారు. అందులో మా శాఖకు సంబంధించిన విషయాలున్నాయి. అధికారులతో చర్చించి, వారు చెప్పిన అన్ని విషయాలకు తగు న్యాయం చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య :- అధ్యక్షా, మా సత్తుపల్లి నియోజక వర్గంలో మొదటి విడతలో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో యాదవ సోదరులు డీడీలు కట్టి ఉన్నారు. గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను. మొదటి విడతలో మా సత్తుపల్లి నియోజకవర్గంలో ఎవరైతే డీడీలు కట్టి ఉన్న వారికి గొర్రెల పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే మాది వ్యవసాయ ప్రాంతం. మా టౌన్‌లోనే వ్యవసాయ భూమి ఎక్కువగా ఉంది. వాళ్లు కూడా డీడీలు కట్టారు. వారికి కూడా గొర్రెల పంపిణీ చేయాలని కోరుతున్నాను.

అలాగే విద్యుత్తు శాఖా మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ వల్ల కిష్టారం, కొమ్మేపల్లి, రేజెర్ల, ఎన్టీఆర్ నగర్, జలగం వెంగళరావు నగర్ ఈ గ్రామాల్లో ఇండ్లు దెబ్బ తింటున్నాయి. గతంలో కూడా తమరు హామీ ఇచ్చి ఉన్నారు. మున్సిపాలిటీకి ఆనుకునే మైనింగ్ ఉంటుంది. కాబట్టి తమరు ఒకసారి రెవ్యూ మీటింగ్ పెట్టి, బాంబ్ బ్లాస్టింగ్ వల్ల, ఇల్లు కూలిపోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

గొర్రెల పంపిణీ సందర్భంగా శ్రీనివాస యాదవ్‌గారే స్వయంగా మా ప్రాంతానికి వచ్చి, మా యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ చేయాలని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం- డీడీలు కట్టిన వారికే కాకుండా, అందరికీ ఇచ్చేటటువంటి కార్యక్రమం జరుగుతుంది. వారి ఆహ్వానం మేరకు తప్పకుండా మేము అక్కడికి వెళ్లి, గొర్రెల పంపిణీ కార్యక్రమం జరిపిస్తాము.

శ్రీ నన్నపనేని నరేంద్ర:- అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అవిభక్త వరంగల్ జిల్లాలో జక్కలోతి అనే గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో మొయినుద్దీన్ ఖాద్రి గారి సంతతికి సంబంధించినటువంటి 297.38 గుంటల స్థలం ఉన్నది. ఆరోజు ఆ స్థలాన్ని కౌలు రైతులందరూ 30,40 సంవత్సరాల నుండి సాగుచేసుకుంటున్నారు. ఆరోజు తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఏ విధంగానైతే పూనుకున్నామో, ఆరోజు అప్పుడు ఉన్నటువంటి జిల్లా అధ్యక్షుడు పెద్ది సుదర్శన్‌రెడ్డిగారి నాయకత్వంలో భూ పోరాటానికి నాంది పలకడం జరిగింది.

10.40 ఉ. అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మన దగ్గర ఉన్న శాసనసభ్యులకు ఎరవేసి దానిని విచ్ఛిన్నం చేసి వారికి కట్టబెట్టడం జరిగింది. గతంలో 38-ఇ సర్టిఫికేట్ ప్రకారం టెనెంట్స్‌కు భూమి ఇవ్వడానికి ప్రధాన కారణం అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం టెనెంట్స్‌ను బెదిరించి నానా ఇబ్బందులు పెట్టి మాకు మీరు అగ్రిమెంట్ చేస్తేనే మేము మీకు సర్టిఫికేట్లు ఇప్పిస్తామని చెప్పి సర్టిఫికేట్లు ఇప్పించి వారే ఓనర్లుగా ఉన్నారు. ప్రస్తుతం పాసుపుస్తకాలలో ఎవరున్నారనే విషయాన్ని కూలంకషంగా దీని మీద విజిలెన్స్ ఎంక్వైరీ వెయ్యాలని తమరి ద్వారా మున్సిపల్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. దయచేసి ప్రభుత్వానికి స్థలాలు తక్కువగా ఉన్నాయి. అక్కడ కొత్త జిల్లాలు ఏర్పడినందున కొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావలసి ఉన్నది. అవసరమైతే ప్రభుత్వం దీని మీద విజిలెన్స్ ఎంక్వైరీ వేసి ఆ భూమిని ప్రభుత్వం ద్వారా తీసుకోవాలని మీకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

శ్రీ కె.తారకరామారావు :- అధ్యక్షా, గౌరవసభ్యులు నన్నపనేని నరేందర్‌గారు కొన్ని వివాదాస్పద భూములు, వాటికి సంబంధించి గతంలో జరిగిన ఉద్యమాలు ఆ తర్వాత ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితుల గురించి చెప్పారు. తప్పకుండా విచారించి తగు న్యాయం చేస్తాము.

శ్రీ బీగాల గణేష్:- అధ్యక్షా, నిజామాబాద్ నగరంలో నాలుగు ప్రధానమైన రోడ్లు ఉన్నాయి. ఇది ముఖ్యంగా ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారికి సంబంధించి ప్రశ్న. హైదరాబాద్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ నగరాలకు వెళ్లే రోడ్లు ప్రధానంగా ఉన్నాయి. హైదరాబాద్‌కు వెళ్లే రోడ్డు ఆల్‌రెడీ ఫోర్‌లైన్‌రోడ్డు ఉన్నది. ఆర్మూరుకు వెళ్లే రోడ్డు నేషనల్ హైవే కాబట్టి ఆల్‌రెడీ ఫోర్‌లైన్ రోడ్డు ఉన్నది. బోధన్ రోడ్డు చాలా న్యారోగా ఉన్నది. సిటి లిమిట్స్ కి సంబంధించి బోధన్ రోడ్డు కానీ, బాన్సువాడ రోడ్డు కానీ ఫోర్‌లైన్ రోడ్లుగా చేయాల్సిందిగా గౌరవ ఆర్ అండ్ బి శాఖ మంత్రిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ శాసనసభ్యులు గణేష్ గుప్తాగారు నిజామాబాద్ టౌన్‌లో నుంచి బోధన్ వైపు వెళ్లే రోడ్డు, బాన్సువాడ రోడ్డు గురించి ప్రస్తావించారు. దానిని పరిశీలిస్తాము.

శ్రీ సుంకె రవిశంకర్ :- అధ్యక్షా, మా నియోజకవర్గం మెట్టప్రాంతం మరియు ఎడారి లాంటి ప్రాంతమైనందున గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారి దయవల్ల నా నియోజకర్గం ఇప్పుడిప్పుడే సస్యశ్యామలంగా మారుతున్నది. మా నియోజకర్గంలో గాయత్రీ పంపుహౌస్, రాంపూర్ పంపుహౌస్ మిడ్ మానేరు ఉంది కానీ నారాయణ్‌పూర్ రిజర్వాయర్, ఎల్లంపల్లి జలాశయాల ద్వారా రావల్సింది. అదే విధంగా పోతారం రిజర్వాయర్ పెండింగులో ఉండడం కారణంగా మల్యాల మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ లేకపోవడం వల్ల మా భూములన్నీ బీడువారి పోయాయి. ఇదివరకే గౌరవ ముఖ్యమంత్రిగారు హైదరాబాద్‌లో రెండుసార్లు ప్రత్యక్షంగా రెవ్యూ చేపట్టడం జరిగింది. వారు రాజన్న సిరిసిల్ల జిల్లా వచ్చినప్పుడు కూడా ప్రత్యేకంగా ఇరిగేషన్ మీద అధికారులను పురమాయించి చొప్పదండి నియోజకవర్గంలో ఉన్న ఇరిగేషన్ సమస్యలన్నీ పరిష్కారం చేయండని స్వయంగా ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికీ ఆ పనులు పెండింగులోనే ఉన్నాయి. ఈ విషయంలో తప్పకుండా పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.తారకరామారావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు సుంకె రవిశంకర్‌గారు చొప్పదండి నియోజకవర్గంలోని ఇరిగేషన్ రంగానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీమతి గొంగిడి సునీత :- అధ్యక్షా, నా నియోజకవర్గం మీదగా వరంగంల్ నేషనల్ హైవే ఉంటుంది. నేషనల్ హైవే నిర్మాణం సందర్భంలో పనులు చేసుకుంటూ వెళ్లారు కానీ ఎక్కడైతే అండర్ పాస్ అవసరముందో అక్కడ నిర్మాణం చేయలేదు. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారి అనుమతితో మా జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిగారి సహకారంతో వారి వెంట డిల్లీకి వెళ్లి నితిన్ గడ్కరీగారికి ఈ విషయాన్ని తెలియజేయడం జరిగింది. అప్పటి నుంచి కూడా జాప్యం జరుగుతున్నది. ఇటీవల నితిన్ గడ్కరీగారు పంపించిన లెటర్‌లో ఏముందంటే, మీకు నిధులు మంజూరై ఆల్‌రెడీ పనులు అయిపోయాయి అందులో ఏమైనా నిధులు మిగిలి ఉంటే మీరు అండర్‌పాస్‌కు వినియోగించుకోమని మా అధికారులకు తెలియజేశారు. నేను పి.డి.గారితో మాట్లాడితే ఆ నిధులు సరిపోవనే విషయం వారు చెప్పారు కాబట్టి గౌరవ మంత్రిగారు ఈ విషయం మీద శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వంగపల్లి గ్రామాన్ని ఆనుకొని వెళ్తున్న బైపాస్‌రోడ్డు అది. దాదాపు 5 మండలాలకు కనెక్టివిటీ ఉండే అండర్‌పాస్ అది. వంగపల్లిలో ఉన్న డ్రైనేజీ మొత్తం కూడా ఆ జంక్షన్ వద్ద ఆగిపోవడం వల్ల ఊరిలో ఉన్న మిల్క్ చిల్లింగ్ సెంటర్స్ మరియు ఇతర భవనాలు డ్రైనేజీలో కూరుకుపోతున్నాయి. అనేకమార్లు మేము కేంద్రానికి చెప్పినా వాళ్లు వినిపించుకోవడం లేదు. ఈ విషయం మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా నీళ్లు వచ్చాయి. గతంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు గజ్వేల్ దగ్గర నిర్మాణమైన వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా మాకు నీళ్లు వస్తున్నాయి. హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్ వారికి కూడా ఇదే వాటర్ ఫిల్టర్ ద్వారా కనెక్షన్ ఇవ్వడం వల్ల అక్కడ హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్ యాజమాన్యం ఉండడం వల్ల నీళ్లు అక్కడికే ఎక్కువగా మళ్లిస్తూ భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు తక్కువగా నీళ్లు రావడం వల్ల ఎండాకాలం వస్తే ఇబ్బందవుతుంది. దీనికి శాశ్వత పరిష్కారం

గౌరవ ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ ఇచ్చారు. మల్లన్నసాగర్‌పైన మరొక వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఇప్పించి ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు ఆ నీళ్లు వచ్చే విధంగా పరిష్కారం చూపించినప్పటికీ ఇంకా ఆ వాటర్ ప్లాంట్ నిర్మాణంలో ఉన్నందున ఈ వేసవికాలంలో ఇబ్బందులు లేకుండా గజ్వేల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా వస్తున్న నీళ్లను సరిపడే విధంగా ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యురాలు గొంగిడి సునీతగారు వారి నియోజకవర్గంలోని నేషనల్ హైవే దగ్గర అండర్‌పాస్ విషయం, అలాగే మిషన్ భగీరథ నీళ్ల విషయం ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను.

డా.ఎం.సంజయ్ :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు వివిధ ప్రైవేటు కళాశాలలో చదువుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను మన ప్రభుత్వమే చెల్లించింది. సుమారు ఏడున్నర సంవత్సరాల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు ఎమ్‌టిఎఫ్, ఆర్‌టిఎఫ్ ద్వారా వేలాదికోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాము. ఆ కళాశాలలో చదివితే ప్రభుత్వం ఎంత మొత్తాన్ని ఒక్కొక్క విద్యార్థికి చెల్లిస్తున్నదనే విషయం అక్కడ చదువుతున్న విద్యార్థులకు తెలియడం లేదు. నేను ఎంత మంది విద్యార్థులను అడిగినా పలానా కోదాడలోని ఇంజనీరింగు కళాశాలలో చదువుతున్నాను, హైదరాబాద్‌లో ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలలో చదువుతున్నాను అని చెబుతున్నారు తప్ప, ఎంత ఫీజు ఎవరు కడుతున్నారనే విషయం ఆ విద్యార్థులకు తెలియదు. ఎమ్‌టిఎఫ్ క్రింద ఆ విద్యార్థులకు పాకెట్ మనీని ప్రభుత్వం ఇస్తున్నది. వేలాది ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ నుంచి ఎమ్‌బిబిఎస్ వరకు అదే విధంగా టెక్నికల్ ఎడ్యుకేషన్, ఎంబిఏ విద్యార్థులకు కూడా ఇవ్వడం జరుగుతున్నది. ఆ విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్న రోజునే ప్రభుత్వం నుంచి ఇంత మొత్తం వస్తుందనే విషయాన్ని ఆ విద్యార్థులకు తెలియజేయాలి. ప్రైవేటు కాలేజీ వాళ్లు ఏమి చేస్తున్నారంటే మాకు ఇంకా ఫీజు రియంబర్స్‌మెంట్ రావడం లేదని విద్యార్థులు డబ్బులు కట్టలేదని అంటున్నారు. ఎమ్‌టిఎఫ్ కోసం విద్యార్థులకు అకౌంట్ ఓపెన్ చేసి ఎటిఎమ్ కార్టు ద్వారా ఆ డబ్బులు కూడా తీసుకున్నట్లు తెలిసింది. దీనికోసం వేలాదికోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. కళ్యాణ లక్ష్మీ పథకానికి ఇస్తున్నట్లుగా, అదే విధంగా రైతుబంధు పథకానికి రూ.50వేలకోట్లు ప్రభుత్వం ఇస్తున్నది. దీనికి కూడా సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినందున ఈ విషయం విద్యార్థులకు తెలియాల్సిన అవసరం ఉన్నది. విద్యాశాఖమంత్రిగారు, యువనాయకుడు కేటీఆర్‌గారు, సంక్షేమశాఖమంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేకంగా స్టాటిస్టిక్స్ చేయాలి. ఎందుకు నేను ఆవేదనతో చెబుతున్నానంటే ఏ ఇంటికి వెళ్లి విద్యార్థిని నీకు ప్రభుత్వం ఎంత కడుతున్నది ఎవరు కడుతున్నారని అడిగితే నూటికి తొంబైఅయిదు శాతం తెలియదనే సమాధానం చెబుతున్నారు. ఇది శాసనసభ్యులందరికి సంబంధించిన సమస్య. దయచేసి ఈ విషయంలో క్లారిటీ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి.సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు సంజయ్‌గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా దాని గురించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బండ్ల క్రిష్ణమోహన్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యోగ ప్రకటన చేసినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రంలో అనేకమంది నిరుద్యోగులు ఉన్నందున ఎప్పుడు ఏ ఉద్యోగాలను నియామకం చేస్తుందనే విషయాన్ని జాబ్ క్యాలెండర్ రూపంలో ఇస్తే ఆ విద్యార్థులకు ప్రభుత్వం తరఫున మేలు చేసినవారమవుతాము. ఇటీవల గద్వాల్ ప్రాంతానికి మెడికల్ కళాశాలను మంజూరు చేసినందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.తారకరామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు బండ్ల క్రిష్ణమోహన్‌రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ రేగా కాంతారావు :- అధ్యక్షా, రాష్ట్ర విభజన కంటే ముందు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చాలా మంది విద్యార్థులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లిన ఏడు మండలాలలో హాస్టల్స్‌లో చదువుకున్న విద్యార్థులు ఉన్నారు. ఆ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ స్థానికులుగా చెందరని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంటున్నది. తెలంగాణ ప్రభుత్వం కూడా వారిని స్థానికులుగా గుర్తించకపోవడం వల్ల ఆ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం పెద్దఎత్తున నోటిఫికేషన్లు ఇస్తున్నందున వారిని స్థానికులుగా గుర్తించకపోతే నాన్‌లోకల్ క్రిందకు వచ్చి ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు. తక్షణమే ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా విద్యాశాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు రేగాకాంతారావుగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి విషయం చేరవేస్తాము.

10.50 ఉ. **శ్రీ ఎ. జీవన్ రెడ్డి :-** ధన్యవాదాలు అధ్యక్షా. ఆర్మూరు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నుంచి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా మారింది. నిర్మాణం కూడా పూర్తయింది. రాష్ట్రంలోనే అత్యధికంగా దాదాపు 20 వేల పైగా ఉచిత డెలివర్‌లు ఇక్కడే జరిగాయి. అత్యధికంగా కేసీఆర్ కిట్‌లు కూడా వచ్చాయి. కాబట్టి ఆ 100 పడకల ఆసుపత్రి నడవాలంటే అందులో డాక్టర్లు మరియు ఇతర సిబ్బంది అవసరం ఉంది. గతంలో పని చేసిన వారు ట్రాన్స్‌ఫర్ అయినారు. ఆ సిబ్బందిని రిక్రూట్ చేసినట్లయితే బ్రహ్మాండంగా నడుస్తుంది. గతంలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అన్న పరిస్థితి నుంచి నేను వస్తా ఆర్మూరు దవాఖానాకు అని ప్రతి నిత్యం వేలాది మంది వస్తున్నారు. దానితోపాటు ఒక డయాలసిస్ సెంటర్ కూడా కావాలని కోరుతున్నాను.

అలాగే ఇరిగేషన్‌కి సంబంధించి మా దగ్గర మచ్చేర్ల, చిక్లి, గుంజిలి లిఫ్ట్‌లు రావలసి ఉన్నది, ఎస్టిమేషన్స్ కూడా అయిపోయాయి. ఏమైనా ఫైనాన్స్ క్లియర్ అయిపోయి జి.ఒ. రావలసి ఉంది. కాబట్టి ఆ లిఫ్ట్‌లు ఇవ్వవలసిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ 100 పడకల ఆసుపత్రికి సంబంధించి మొన్న కోవిడ్ సమయంలో 100 పడకల కోవిడ్ సెంటర్‌గా మారింది. ఆ విషయం జిల్లా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గారికి కూడా తెలుసు. కాబట్టి అందులో స్టాఫ్‌ను వెంటనే రిక్రూట్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు ఆర్మూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల స్టాఫ్ కొరత గురించి అలాగే వారి నియోజకవర్గంలోని కంటం, చిక్లి, గుంజిలి మరియు మచ్చేర్ల, లిఫ్ట్‌ల గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి విషయాన్ని చేరవేస్తాం.

శ్రీ నోముల భగత్ :- ధన్యవాదాలు అధ్యక్షా. ఇది నా నియోజక వర్గంలోని గుర్రంపోడు మండలానికి సంబంధించింది. నీటిపారుదల శాఖవారికి ఈ విన్నపము. 2014 సంవత్సరంలో తెలంగాణ సాధించుకున్నప్పటికీ 2018 సంవత్సరం వరకు నాగార్జునసాగర్ అభివృద్ధికి నోచుకోలేదు. గౌరవనీయులు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు గుర్రంపోడు మండలానికి సంబంధించి 10 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ఆయన హామీ ఇచ్చారు. ఖచ్చితంగా ఆ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను త్వరగా పూర్తి చేయవలసిందిగా సంబంధిత శాఖకు విన్నవిస్తున్నాను.

అలాగే నెల్లికల్ లిఫ్ట్ D-8, D-9 కాలువకు సంబంధించి అన్ని కూడా టెండర్స్ అయిపోయాయి. అది కూడా త్వరగా పూర్తి చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ వారికి విన్నవిస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు నోముల భగత్ గారు వారి నియోజకవర్గంలోని గుర్రంపోడు లిఫ్ట్ అలాగే ఇతర ఇరిగేషన్ పనుల గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి విషయాన్ని చేరవేస్తాం.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ ప్రశ్న గౌరవ MA&UD మినిస్టర్ కేటీఆర్ గారికి సంబంధించింది. గతంలో వారు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా చేశారు కాబట్టి ఒకే మూలాలు గల, ఒకే పని విధానంతో పనిచేసే IKP లో పనిచేసే VOAలు, అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మెప్మాలో పనిచేసే RPలకు

సంబంధించిన ప్రశ్న. RPలకు సంబంధించి ఇటీవల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించిన పిఆర్‌సి వర్తించడం లేదని వారు రెప్రజంట్ చేయడం జరిగింది. అలాగే వారికి రూ.4,000/-లు నెలసరి శాలరీ ఇవ్వడం, అలాగే VOAలకు సంబంధించి రూ.3,000/-ల సాలరీతోపాటు రూ.900/-లు పిఆర్‌సి వారికి ఇటీవల వర్తించింది. మొత్తంగా పని ఒత్తిడిలో ఉంటారు, నిత్యం ప్రజల్లో ఉంటారు. 50 శాతం జనాభా కలిగిన మహిళలను గ్రూపులుగా పాదుపులో సమన్వయం చేయడంలో అనేక సర్వే పని ఒత్తిడిలో ఉంటారు. తమకు తెలియనిది కాదు. కాబట్టి వారికి ఉద్యోగ భద్రతకు సంబంధించి హామీ ఇవ్వాలని తద్వారా వారికి సంబంధించిన సాలరీ అనౌన్స్‌మెంట్ పైన కూడా పరిశీలన చేయాలని పెద్ద మనసుతో కేటీఆర్ గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మా మెప్మాలోని Resource Persons యొక్క ఉద్యోగ భద్రత, వారి జీతభత్యాల పెంపు గురించి ప్రస్తావించారు. తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ జోగు రామన్న :- అధ్యక్షా, స్పోర్ట్స్ మినిస్టర్‌కి సంబంధించిన ప్రశ్న, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 3వ స్పోర్ట్స్ స్కూల్‌ని ఆదిలాబాద్ జిల్లాలో మంజూరు చేయడం జరిగింది. 5వ తరగతి నుంచి 10వ తరగతి అయిపోయిన తర్వాత ఇంటర్మీడియెట్ వరకు పర్మిషన్ ఇచ్చారు. ఇంటర్మీడియెట్ తర్వాత డిగ్రీకి కూడా ఇస్తే బాగుంటుంది. వాళ్లు మొత్తం స్పోర్ట్స్ చదువుకున్న తర్వాత వేరే స్కూల్‌కి వెళ్లాలంటే ఇబ్బంది అవుతుంది. కాబట్టి దయచేసి ఇంటర్మీడియెట్ నుండి డిగ్రీ వరకు కూడా కంటిన్యూ చేస్తే బాగుంటుందని మీద్వారా సంబంధిత మంత్రి గారికి నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :- అధ్యక్షా, పెద్దలు జోగు రామన్న గారు అడిగిన స్పోర్ట్స్ స్కూల్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు స్పోర్ట్స్ పాలసీని కూడా తీసుకురావాలని ఒక సబ్ కమిటీ కూడా వేయడం జరిగింది. దానిలో వారు అడిగిన అంశం కూడా పరిశీలనలో ఉంది. వీలైనంత త్వరగా అవి కావడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ గువ్వల బాలరాజు :- ధన్యవాదాలు అధ్యక్షా. రెండు రాష్ట్రాలను విభజిస్తున్న కృష్ణా నది పైన వంతెనను నిర్మించాలని నేను ఎప్పటి నుండో విజ్ఞప్తి చేస్తున్నాను. అది ఇంటర్ స్టేట్ కనెక్టివిటి బ్రిడ్జ్. ఆ బ్రిడ్జ్ మద్దిమడుగు దగ్గర కృష్ణా నది పైన నిర్మించినట్లయితే రెండు రాష్ట్రాల రాకపోకలు పెరిగే ఆస్కారముంటుంది. అదేవిధంగా శ్రీశైలానికి అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు రావడానికి అవకాశముంటుంది. వారికి దూరం కూడా తగ్గుతుంది. ఆ వంతెనను నిర్మించడం వల్ల కచ్చితంగా ఆ ప్రాంతంలో ఉన్న పేద దళిత, ఆదివాసి మరియు గిరిజనులకు సంబంధించిన ఆర్థిక స్థితి మెరుగవ్వడానికి, కొద్దిగా ఉపాధి దొరకడానికి ఆస్కారముంటుంది. కాబట్టి ఈ ఇంటర్ స్టేట్ కనెక్టివిటి బ్రిడ్జ్‌కి రెండు రాష్ట్రాల కాంట్రిబ్యూషన్‌తో పాటు కేంద్రం నుంచి కూడా నిధులు తీసుకురావడానికి అవకాశముంటుంది. కాబట్టి ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిమీద ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లయితే చరిత్రలో ఈ ప్రభుత్వం, మంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు నిలిచిపోవడానికి ఆస్కారముంటుంది. తద్వారా నా నియోజకవర్గ ఆమ్రాబాద్, బదర అప్పర్‌ప్లాట్యూగా పిలవబడుతున్న ఏజెన్సీలోని ఫారెస్ట్‌లో ఉన్న ప్రజానీకానికి కొద్దోగొప్పో ఉపాధి దొరకడానికి అవకాశముంటుంది. కాబట్టి ఆ వంతెన నిర్మాణం విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు ఇంటర్ స్టేట్ బ్రిడ్జ్ విషయం గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను. తప్పకుండా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి పరిశీలిస్తాం.

శ్రీ బాల్క సుమన్ :- ధన్యవాదాలు అధ్యక్షా. మా నియోజకవర్గంలోని మందమర్రిలో 1/70 యాక్టు క్రింద షెడ్యూల్ ఏరియాగా నోటిఫై చేయబడి ఉండటం వల్ల ఇక్కడ పాలకవర్గం లేదు. ఎన్నికలు జరగడం లేదు. పాలకవర్గం లేకపోవడం వల్ల ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో గాని,

అభివృద్ధి పనులు వేగవంతం చేయడంలో గాని, పబ్లిక్ పార్టిసిపేషన్ విషయంలో గాని పబ్లిక్ రిప్రజంటేటివ్స్ లేకపోవడం వల్ల కొంత ఇబ్బందవుతోంది. ఇటువంటి సమస్య కేవలం మందమర్రి మున్సిపాలిటే కాదు మన రాష్ట్రంలో మణుగూరు, పాల్వంచ, అదే విధంగా కొత్తగా చేయబోతున్న భద్రాచలం, సారపాక, ఆసిఫాబాద్ లాంటి అర్బన్ లోకల్ బాడీస్ ఉన్నాయి. దీనికి సంబంధించి ఒక్కసారి కేంద్రప్రభుత్వం యొక్కఖైరి గతంలో నుండి చూసినట్లయితే 1992 సంవత్సరంలో 74th Constitution Amendment అదేవిధంగా 73rd Constitution Amendment వల్ల ఆనాడు షెడ్యూల్ ఏరియాకు సంబంధించి ఆర్టికల్ 243-ZC ప్రకారం ఏమి చేయవచ్చో వాళ్లు స్పష్టంగా చెప్పారు. దానికి కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం దిలీప్‌సింగ్ బూరియా కమిటీ 1995 సంవత్సరంలో ఫార్మ్ చేసింది. ప్రొవిజన్స్ అన్నిటినీ ఈ అర్బన్ లోకల్ బాడీస్‌కి, రూరల్ లోకల్ బాడీస్‌కి ఎట్లా ఎక్స్‌టెండ్ చేయవచ్చో, అది చాలా స్పష్టం చేసింది. ఈ దిలీప్‌సింగ్ బూరియా కమిటీని అనుసరించి 1996 సంవత్సరంలో అప్పటి కేంద్రప్రభుత్వం PESA చట్టాన్ని తీసుకువచ్చి, రూరల్ లోకల్ బాడీస్‌కి సంబంధించి కొంత వెసులుబాటు కల్పించింది. కాని MESA చట్టం తెచ్చి అర్బన్ లోకల్ బాడీస్‌కి కూడా వెసులుబాటు కల్పించవలసిన కేంద్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో రాజ్యసభలో ఈ బిల్లును తీసుకువస్తే, రాజ్యసభ దీనిని స్టాండింగ్ కమిటీకి రిఫర్ చేసింది. తదనంతరం 2010 సంవత్సరంలో మళ్లీ రాజ్యసభకు వచ్చింది. కాని ఇప్పటిదాకా అది లిస్ట్ అవ్వడం లేదు, అప్రూవ్ అవ్వడం లేదు. దానివలన మన దగ్గర ఈ మున్సిపాలిటీల్లో పాలకవర్గం లేకపోవడం వలన ఎలక్షన్స్ లేకుండా ఇబ్బందికర పరిస్థితి ఉంది. నేను తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నదేమిటంటే, కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి చట్టం చేయడానికి గాని, మన పాలకవర్గాలు ఉండటానికి, ఎన్నికలు పెట్టడానికి ఏ రకమైన కార్యక్రమాలు చేస్తున్నారో కొద్దిగా చెప్పాలి. వెంటనే దానికి సంబంధించి తగిన చర్యలు తీసుకొని మా మున్సిపాలిటిలలో కూడా పాలకవర్గం ఉండి, అభివృద్ధి పనులు వేగవంతమయ్యేటట్లు, ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేటట్లు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బాల్కసుమన్ గారు మందమర్రి, మణుగూరు, పాల్వంచ, సారపాక, ఆసిఫాబాద్ ప్రాంతాలు ఏవైతే షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నాయో, వాటికి సంబంధించి ఎన్నికలు జరగకపోవడం వల్ల అక్కడ ప్రజా సమస్యలు పరిష్కారం కావడంలో కొంత జాప్యం జరుగుతుందన్నారు. వారు చెప్పినట్లు PESA చట్టం వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీ వ్యవస్థలో కొంత వెసులుబాటు కలిగింది. దానివల్ల ఎన్నికలు అక్కడ జరుగుతున్నాయి. కాని MESA చట్టం ఏదైతే రావలసి ఉందో, అది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పెండింగ్‌లో ఉంది. గౌరవనీయులు ప్రభుత్వ విప్ గారు చెప్పినట్లు తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం నుంచి మనం కూడా ఒత్తిడి పెంచుతాం. తప్పకుండా వారికి ఉత్తరం రాస్తాం. ఈరోజు నుంచి మళ్లీ పార్లమెంట్ సమావేశాలు పునఃప్రారంభమైనాయి. అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ సభ్యులు కూడా ఈ విషయాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే దిశగా గౌరవ శాసనసభ్యులు వారికి కూడా సూచించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరపున తప్పకుండా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాస్తాం. చివరగా మన దగ్గర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్స్ కూడా ఉన్నాయి. ఈ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్స్ వారు కూడా వారి అంగీకారాన్ని తెలుపాలి. కాని దురదృష్టం సారపాక, మణుగూరు, ఆసిఫాబాద్ వంటి కొన్ని ప్రాంతాలు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్స్ కూడా మన ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించాయి. ఆ విషయంలో మన శాసనసభ్యులు కొంత చొరవ తీసుకుని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్స్ విషయంలో కూడా వారు ప్రివేల్ కావాలని నేను కోరుతున్నాను.

11.00 ఉ. **శ్రీ కె. మహేష్ రెడ్డి :-** అధ్యక్షా, పరిగి మండలంలో గత సంవత్సరం 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించుకున్నాము. దానిని మొన్ననే వైద్యవిధాన పరిషత్‌కు మార్చడం జరిగింది. ఆ ఆసుపత్రికి కొత్త స్టాఫ్ ఇంకా నియామకాలు చేయలేదు. జోనల్ విధానంలో కొంత

آج ریاست تلنگانہ میں نئے میڈیکل کالجس اور نئے دواخانے قائم کئے جارہے ہیں۔اس کے لئے ہمارے پاس ایک human resource اور technical staff بھی تیار ہو جائے گا۔ایم آر آئی ٹکنیشنس اور ٹی اسکیان ٹکنیشنس ہیں۔اگر ہم پہلے سے تیاری کریں تو ہمیں کافی فائدہ ہوگا۔میں امید کرتا ہوں کہ حکومت اس تعلق سے بھی غور کرے گی۔میں وقف بورڈ کے تعلق سے یہ بات بار بار کہتا رہا ہوں اور آج پھر دہراتا ہوں۔وقف بورڈ کے تعلق سے اتنی بحث ہوئی اور اتنی دردمندانہ اپیلیں ہوئیں اور تڑپ کے ساتھ ہم نے اوقافی جائیدادوں کی تباہی و بربادی کے بارے میں بیان کیا۔میں حکومت کا شکریہ ادا کرتا ہوں کہ اس نے سی بی سی آئی ڈی انکوائری کا اعلان کیا۔لیکن آج بھی 177,000 ایکڑ میں سے 155,000 ایکڑ اوقافی جائیدادیں قابضین کے قبضہ میں ہیں۔صرف بیس ہزار ایکڑ موجود ہے اور اس بیس ہزار ایکڑ سے بھی وقف بورڈ کو کوئی آمدنی نہیں آتی۔کئی بڑی بڑی جائیدادیں ہیں جن کا کرایہ صرف ایک سو، دو سو یا چار سو روپئے ہے یا پھر این او سیز دے دئے جاتے ہیں اور اوقافی جائیدادوں سے محروم ہو جاتے ہیں۔آپ جانتے ہیں کہ حسین شاہ ولیؒ کی اتنی قیمتی اوقافی اراضی کے لئے آپ نے بھی جدوجہد کی تھی اور ہم نے بھی جدوجہد کی تھی۔آج سپریم کورٹ میں ہم وہ مقدمہ ہار گئے اور جیت نہیں سکے۔میں سی ایم صاحب سے کہوں گا کہ آپ مسلم دوست ہیں، آپ مسلمانوں کے ہمدرد ہیں، ہم کورٹس کا احترام کرتے ہیں اور سپریم کورٹ کے فیصلہ کو مانتے ہیں، لیکن یہ بھی ایک حقیقت ہے کہ ہماری کمزور نمائندگی کی وجہ سے ہمیں اس مقدمہ میں ناکامی ہوئی۔حسین شاہ ولیؒ کی زمین میں سے کچھ زمین وقف بورڈ کو دے دیجئے جیسا کہ آپ ہی نے وقف بورڈ کو انیس الغرباء کے لئے زمین دی۔میں اس کے لئے سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انیس الغرباء کے بازو PWD کی زمین تھی، تو ہمارے مطالبہ پر نہ صرف وہ زمین دی گئی بلکہ بیس کروڑ روپئے بھی دئے گئے تاکہ اس یتیم خانہ کی تعمیر ہو۔آج وہ تعمیر جاری ہے، ان شاءاللہ وہ تعمیر چار، چھ مہینوں میں اختتام کو پہنچے گی اور مسلمانوں کا یتیم خانہ انیس الغرباء وہاں پر آئے گا۔میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے اسلامک کلچرل سنٹر کے لئے دس ایکڑ قیمتی زمین الاٹ کی۔اس زمین پر بھی تعمیر کا آغاز ہوتا ہے۔میں امید کرتا ہوں کہ وہاں پر بھی جلد سے جلد تعمیر شروع ہو جائے گی۔اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ تلنگانہ وقف بورڈ کی تشکیل ضروری ہے۔چیرمین، حکومت کے نمائندے اور nominated Members کو طے کرنا ہے۔میں امید کرتا ہوں کہ حکومت اس مرتبہ وقف بورڈ میں اچھے نمائندوں کو بھیجے گی اور سنجیدہ، دیانت دار اور ایماندار لوگوں کو آگے بڑھائے گی اور ایک اچھے شخص کو وقف بورڈ کا چیرمین بنائے گی تاکہ اوقافی جائیدادوں کا تحفظ ہو سکے۔آج مائناریٹیز کمیشن بھی خالی ہے۔اس میں بھی تقررات کئے جانے کی ضرورت ہے۔ایسے ہی حج کمیٹی کا بھی حال ہے، وہاں پر بھی تقرر کرنا ہے۔اسی طرح اردو اکاڈیمی کا بھی یہی حال ہے۔اس کو بھی دوبارہ تشکیل دینے کی ضرورت ہے۔آپ کو اقلیتی مالیاتی کارپوریشن میں بھی چیرمین اور ممبرس کا تقرر کرنا ہے۔تو میں امید کرتا ہوں کہ حکومت ایک حرکیاتی شخص کو اقلیتی مالیاتی کارپوریشن کا چیرمین بنائے گی اور متحرک اشخاص کو اس کے اراکین بناتے ہوئے آگے بڑھائے گی۔میں آپ سے ایک اور بات کہنا چاہتا ہوں۔

12.20 మ.

A full-time Director should be appointed for TS Minorities Study Circle. I am thankful that the Government has given sanction for Dargah Barhana Shah saheb qiblah also for the construction of one more centre in old city along with Anees-ul-Ghurba under the Institutional Development Scheme. Other works include the construction of Christian Bhavan at Kokapet and Sikh Bhavan.

یہ کام جو زیر التواء ہیں، میں امید کرتا ہوں کہ یہ بھی جلد سے جلد مکمل ہو جائیں گے۔

Similarly, I have pointed out during the discussion on Demands for Minorities Welfare that the State Government is withholding the release of crores of rupees under the Multi-Sectoral Development Programme (MSDP) which is known as Pradhan Mantri Jan Vikas Karyakram (PMJVK). The State is yet to release Rs.308 crore under the Central and State share for the Central Scheme.

اس کے لئے زمین نہیں تھی تو وقف بورڈ سے ہم نے اقلیتی اقامتی اسکولس کی تعمیر کے لئے زمین دی اور آج وہاں پر تعمیر ہو رہی ہے۔تو ریاست کا 308 کروڑ روپئے کا جو حصہ ہے، اگر محکمہ فینانس یہ 308 کروڑ روپئے جاری کر دیتا ہے تو حکومت ہند بھی اس کا حصہ دے دے گی۔ایسا کرنے سے اقلیتی اقامتی اسکولس کی تعمیر تیزی سے آگے بڑھے گی۔

In next year's Budget, Rs.25 crore under State share and Rs.42 crore under Central share are allotted for this Central Scheme. I would once again request the Finance Minister saheb to release Rs.308 crore under the MSDP for the Minorities Welfare Department since the work of the ten Minority residential school buildings, 2 hostel buildings, 11 common centres and 41 different projects are stalled due to non-release of the outstanding dues. For the Constituency Development Programme, the Government has enhanced the allotment from Rs.3 crore to Rs.5 crore in the current financial year and also retained the allocation of Rs.5 crore per Legislator in next Budget too.

However, I would like to say that

آپ اسکول ایجوکیشن پر بجٹ اور پیسہ لے رہے ہیں۔ٹھیک ہے، لیجئے۔لیکن حلقوں کی ترقی کے لئے ایم ایل ایز کو 2.70 کروڑ روپئے ہی فنڈ ملے گا، میں سی ایم صاحب سے درخواست کروں گا کہ دو، ڈھائی کروڑ روپئے میں حلقہ کی ترقی نہیں ہو سکتی ہے۔جو پانچ کروڑ روپئے تھے، آپ سارے کے سارے پانچ کروڑ روپئے اگر ایم ایل ایز کے لئے بحال کر دیں گے تو ہم سارے ایم ایل ایز اس کے لئے آپ کا شکریہ ادا کریں گے اور عوام کے مسائل بھی ہم زیادہ حل کریں گے۔

An allocation of Rs.33 crore has been made for CBF in the current year and a similar allocation is made in next year's Budget but the expenditure in this financial year up to 31st

January is only Rs.40 lakh i.e.1.2%. The Government staff salaries and pensions are enhanced with two pay revisions after the formation of Telangana State. Now, the Government have also enhanced the DA of its employees by 10%. After new recruitment, the estimated outgo will be above from Rs.47,000 crore to Rs.50,000 crore. We have been telling the Telangana Government that it cannot rely on Central Government for higher inflow of funds because the BJP Government in Delhi is adopting a discriminatory attitude to the Southern States in general and Telangana State in particular. Our apprehensions are confirmed by the data from the CAG accounts. The Central Government Budget Estimates and actual releases under grant-in-aid have been reducing and if we have to see right from the year 2014-15, 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21 and 2021-22, we have not got what the budget estimate was and the actual releases. I have the data with me. I do not want to go into the details but I would say that the actual releases are far lesser. The Budget Estimate till 2021-22 was Rs.1,60,119 crore but the actual releases are only Rs.76,816 crore i.e. less than 50%. I would say that it is less than 50%.

Going further ahead, I know that the Hon'ble Chief Minister saheb is very passionate about the irrigation projects for the State of Telangana and after formation of Telangana,

یہ بھی ایک حقیقت ہے کہ آبپاشی کے میدان میں ریاست تلنگانہ نے ایسی کامیابیاں حاصل کی ہیں جو میں نہیں سمجھتا کہ ہندوستان کی کسی اور ریاست نے آبپاشی کے میدان میں اتنا کام کیا ہے، چاہے وہ کالیشورم ہو یا دوسرے پراجیکٹس ہوں، لیکن بعض حقائق ہیں جن کو ہمیں عوام تک پہنچانا لازم وضروری ہوتا ہے، اور وہ یہ ہیں کہ کس طریقہ سے مرکزی حکومت ریاستی حکومت کی اس کامیابی کو دبانے کے لئے آج ہم کو ستا رہی ہے۔

We are concerned over the Notification of S.O. 2842(E) and 2843(E) issued by the Ministry of Jal Shakti, Government of India under the provisions of Sections 84 to 89 of the A.P. Reorganisation Act, 2014 on 15th July, 2021. We understand that the Notification adversely affects the interest of Telangana State in several ways. Firstly, under the provisions of the Notification of Krishna River Management Board (KRMB) and Godavari River Management Board take over the jurisdiction, administration, operation, maintenance and regulation of all major and medium irrigation projects including dams, power houses, canals and pipelines in the two rivers in the State. Secondly, under the Notification, the completed and ongoing unapproved projects of the two rivers system would be subject to appraisal and approval of the authorities concerned.

12.30 మ. Sir, the Notification has put a stop on all the ongoing and unapproved project as on the date of publication of the notification until these are appraised and approved. The Notification also sets a deadline of six months from the date of publication of the Notification for the State Government to obtain appraisal and approval of all the unapproved projects whether completed or ongoing. If the approvals are not obtained within the stipulated six months, such completed and unapproved projects would seize to operate. Sir, at the same time....

وہ لوگ جو ریاست تلنگانہ میں نفرت کی بنیاد پر اقتدار حاصل کرنے کی ایک ناکام کوشش کر رہے ہیں، آج میں ان سے سوال کرنا چاہتا ہوں کہ مرکزی حکومت کی جانب سے ریاستی حکومت کے آبپاشی پراجیکٹس کو روکنے اور ان کو دبانے کے لئے مرکزی حکومت جو اقدامات کر رہی ہے، اس پر ان کی آواز کیوں نہیں اٹھتی؟ ریاست کے مفادات کے لئے آج وہ ریاست کا ساتھ کیوں نہیں دیتے؟ آج وہ باتیں تو بڑی بڑی کرتے ہیں لیکن آبپاشی پراجیکٹس کے لئے مرکزی حکومت کا Notification آج ہمیں ہمارے آبپاشی پراجیکٹس کو مکمل کرنے سے روک رہا ہے اور سب سے بڑی رکاوٹ بن رہا ہے۔ آج میں یہ کہنا چاہتا ہوں کہ ایم آئی ایم کی جانب سے ہم ان سارے آبپاشی پراجیکٹس کی تکمیل کے لئے ریاستی حکومت کا مکمل ساتھ دیں گے اور جو بھی ضروری اقدامات ہیں، اگر اس کے لئے ہم کو احتجاج کرنا پڑے اور روڈ پر بھی آنا پڑے تو ہم آپ کے ساتھ مل کر کریں گے اور ہم ہمارے آبپاشی پراجیکٹس کو کامیاب کریں گے۔

We understand that the Telangana Government has made its plea before the Krishna Water Dispute Tribunal-II (KWDT-II) known as Brijesh Kumar Tribunal for the allocation of 771 TMC of Krishna water for the basin drought prone area. The KRMB has allocated the waters for the year 2021-2022 in the ratio of 34:66 for the States of Telangana and Andhra Pradesh. However, with regard to the water for the year 2021-22, the Telangana Government has asked the KRMB to allot the waters at 50:50 ratio to the States. So I, on

behalf of my Party, support the demand made by the State Government for the allocation of waters in the ratio of 50:50. I do not know about the response on this by the Central Notification on KRMB and GRMB. The 23 districts in Telangana State are covered by Godavari waters. With the execution of Kaleshwaram Project, Mallanna Sagar, Kondapochamma Sagar and Sri Ranganayaka Sagar projects are completed and the remaining reservoirs under the Kaleshwaram project will be completed by November 2022. Every day 3 tmc water can be lifted from the Godavari basin through Kaleshwaram Project. Works on other projects on Godavari basin are also going on smoothly without any issue, but in the Krishna basin, we are facing problems. On Krishna river Palamuru Raga Reddy Project will take few more years for completion of works. But the basic problem is that dependable flow in Krishna water has come down drastically. Kalwarkurthy, Bheema, Nettempadu Lift Irrigation Projects are operational. Presently in the Krishna basin and Srisailam and Nagarjuna Sagar dam water levels are low even as peak summer months are ahead. Sunkishala Project has been proposed for lifting of water for Krishna water supply project for Hyderabad. But the authorities are facing problems to draw waters at Ekkampally due to dead storage level at Nagarjunasagar.

Sir, the Irrigation Department has prepared a project report with an outlay of Rs 750 crores for modernization of Srisailam Dam project and sent the proposal for approval to the Government. These works need to be taken up for rehabilitation and modernization of the Srisailam Project. Our Party strongly opposes any move by the Central Government to privatize the Singareni Collieries Company Limited. I may recall that Singareni Collieries has a long history dating back to Nizam's era. The Hyderabad Deccan Company Limited incorporated in England acquired mining rights in 1886 to exploit coal found in Yellandu area in erstwhile Nizam's State. The present Company was incorporated on 23rd December, 1920 under the Hyderabad Companies Act as a Public Limited Company with the name Singareni Collieries Company Limited by the Nizam's Government. It acquired all the assets and liabilities of Hyderabad Company Limited and the State of Hyderabad purchased majority shares of the Company in the year 1945. The controlling interest of the company devolved on the Government of Andhra Pradesh in 1956 pursuant to the reorganization of the State. Thus, the SCCL became a Government Company under the Companies Act in 1956. The Government of India in 1960 started its participation in the equity of the Company and also started extending loan assistance. Thus, since March 1960, it has been jointly owned by the Government of United Andhra Pradesh and Government of India. After the bifurcation of Andhra Pradesh, the SCCL is owned by the Telangana Government and the Government of India in the 51:49% ratio.

When the A.P. Reorganization Act was taken up we had demanded that the Telangana should be the absolute owner of SCCL. But the then UPA Government did not listen to us and the present Central Government is creating a situation to take over SCCL with the objective of privatising it in the coming years.

I may recall that Singareni Collieries is the biggest Public Sector Company of Telangana State with over 50,000 employees. We demand the Telangana Government to acquire the shares from the Central Government. We should acquire all the shares. We can allot Singareni coal to our thermal stations, the TS Genco and NTPC at the lowest cost and reduce the power generation costs. Power tariff has been proposed by Discom for 2022-23 for administrative purposes. Public Prosecutor posts are vacant for many years. Sir, the posts of Judges and Magistrates in the Lower Courts are also vacant ever since reorganisation of A.P. and formation of Telangana State. These are the very important points which I am bringing to the notice of the Government. Due to the large number of vacancies, the Judges and the Magistrates are holding additional charges of other Courts.

Sir, in Telangana 29 GPs are working on behalf of 50 Government Departments. As many as 174 PPs, Additional PPs and Assistant PP posts are vacant out of 593 vacancies. For this reason, in the Telangana State the conviction rate is just 10% and 90% of the

accused are acquitted. For instance in the current year, 934 persons were convicted and 9,104 accused were acquitted. This is causing hardship to the people and their faith over the Judiciary is waning, as the saying goes "Justice delayed is justice denied". Hence, I request the Government to fill up the vacancies of Judges and Magistrates in lower courts, appoint the Prosecutors, Additional and Assistant PPs and Government Pleaders.

Going further ahead on Municipal Administration & Urban Development, the State Budget for the year 2022-23 makes an allocation of Rs.10,591 crore for Municipal Administration & Urban Development. This represents a sharp decrease of Rs.4,439 crore over the Budget Estimate of Rs. 15,030 crore for Municipal Administration & Urban Development in the current year's budget. At the time of formation of Telangana State in June 2014, there were only 52 Municipalities and 6 Municipal Corporations in the State and today there are 13 Municipal Corporations and 125 Municipalities spread across the State. To ensure plan development of urban areas, the Telangana Government has taken up Pattana Pragati programme. As the premier State Body of Telangana State Capital, GHMC is spread over 625 sq. kilometre area with a population of over one crore.

I would like to say that in the last sitting, it was announced that Rs. 10,000 crores are being given for the periphery area to develop for water, STPs and all that but when we see the budget and the releases, there has not been much releases by the State Finance to the GHMC I would say.

میں ساری تفصیلات دیکھ رہا تھا کہ جی ایچ ایم سی کو کتنا پیسہ جاری کیا گیا۔ اس کو 10,000 کروڑ روپئے دینے کا اعلان کیا گیا تھا، لیکن صرف 5 کروڑ روپئے دئے گئے۔ ایسے ہی جب ہم خرچ دیکھتے ہیں---

Hon'ble Panel Speaker Sir, you would be surprised that the expenditure was only Rs.2.30 crore. We are getting loans and bonds. That is Ok, but there should be an allocation made by the State Government also to the Municipal Corporation. This is very important.

یہ میں اس لئے کہہ رہا ہوں کیونکہ---

now what we see that, I apply for a permission.

12.40 మ. The money which is collected for submission of the application, goes to the Government Treasury. All the taxes collected including the Motor Vehicle Tax also goes to the Government Treasury and not to the G.H.M.C. So, I request the Hon'ble Chief Minister saheb to kindly release some funds to the G.H.M.C.

یہ ایک حقیقت ہے، میں غلط نہیں کہہ رہا ہوں بلکہ حق کہہ رہا ہوں کہ Hyderabad Metropolitan Water Supply and Sewerage Board میں جب ہم چھوٹے کاموں کے لئے بھی جاتے ہیں تو وہاں کے عہدیدار کہتے ہیں کہ ہمارے پاس پیسہ نہیں ہے، اس لئے ہم کام نہیں کر سکتے۔ میں آپ سے درخواست کروں گا کہ آپ کچھ پیسہ جی ایچ ایم سی کو دیں۔ اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ ہی ایم صاحب نے اعلان کیا تھا کہ چارمینار پیدل راہرو پراجیکٹ کو مکمل کیا جائے گا۔ یہ پراجیکٹ ابھی تک مکمل نہیں ہوا ہے۔ اسی طرح چارمینار کے پاس جتنے چھوٹے کاروبار کرنے والے ہیں، ان کی بازآبادکاری کے لئے میں نے ایم آئی ایم کی جانب سے ایک تجویز پیش کی تھی کہ سالار جنگ میوزیم کے سامنے موسی ندی پر برجس ڈالے جائیں اور وہاں پر ان چھوٹے کاروبار کرنے والوں کی بازآبادکاری کی جائے۔ اس تعلق سے ایک جی او بھی جاری کیا گیا تھا لیکن ابھی تک وہ کام شروع نہیں کیا گیا۔ میں آپ سے درخواست کرتا ہوں کہ آپ ان چھوٹے کاروبار کرنے والوں کے لئے موسی ندی پر برجس ڈالئے اور وہاں پر ان کو جلد سے جلد rehabilitate کر کے چارمینار پیدل راہرو پراجیکٹ کو مکمل کیجئے۔ لاڈ بازار کا علاقہ چوڑیوں کے لئے مشہور ہے۔ وہاں کے کام کو بھی مکمل کیجئے۔ قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کو جو فنڈس دئے گئے ہیں، وہ بہت کم دئے گئے ہیں۔ میں امید کرتا ہوں کہ آپ ان فنڈس میں اضافہ کریں گے۔ میں یہ بھی کہنا چاہتا ہوں کہ میرے ساتھی رکن اسمبلی جناب معظم خاں صاحب نے بھی کہا کہ بہادر پورہ، چندرائن گٹہ، چارمینار، کاروان، ناامپلی، ملک پیٹ اور یاقوت پورہ، ہم نے ان تمام حلقوں کے سڑکوں کی توسیع کے proposals دئے ہیں جو بہت دن سے زیر التواء ہیں۔ میں آپ کے ذریعہ ہی ایم صاحب سے درخواست اور التجا کرتا ہوں کہ آپ کہیں سے بھی 200 کروڑ روپئے ان سڑکوں کی توسیع کے لئے اگر دے دیتے ہیں تو ان سارے سڑکوں کی توسیع مکمل ہو جائے گی۔ اسی طرح اگر پرانے شہر میں parallel roads آئیں گے تو وہاں پر خوبصورتی آئے گی اور اچھا دکھائی دے گا۔

Sir, now coming to the two Appropriation Bills, I would like to highlight few important issues. We are with the Telangana Government in demanding a fair deal to the State in devolution of Central taxes and Grants-in-aid and for recognizing Kaleshwaram Project as a National Project for massive assistance. We also demand that the Central Government

should provide special assistance for Mission Kakatiya and Mission Bhagiratha as recommended by NITI Aayog. At the same time, I may point out that the State Government is not providing required assistance to the Panchayat Raj institutions and Urban Local Bodies, mainly G.H.M.C., other Municipal Corporations and Municipalities. The Finance Commission has been looking into the issues of devolution of State taxes and grants for Panchayat Raj and Municipal bodies. However, the Commission's Report is yet to come. The State Government is making monthly releases towards 14th and 15th Finance Commissions' grants and State matching grants. The bulk of State revenue including G.S.T., V.A.T., Motor Vehicle Tax, Stamp Registration fee, State Excise Duties and non-tax income are collected in G.H.M.C. area. I request the Telangana Government to make a special grant of Rs.10,000 crore per year for G.H.M.C. over the next few years so that the maintenance of capital work and State capital are expeditiously executed. A glance of "Telangana Budget – A Brief Document" reveals that as against the Budget Estimates of Rs.2,30,726 crore, the Revised Estimates for the current financial year is Rs.2,09,982 crore. This being so, the Finance Minister saheb has come up with the Supplementary Estimates of expenditure of Rs.23,735 crore for the financial year.

Sir, some of the Supplementary Estimates may be re-appropriations, but most of the departments where shortfall in Revised Estimates of expenditure is indicated, in such cases, huge amounts were allocated under Supplementary Estimates. Sir, I would conclude my speech with two requests. One request Sir, please,

ی ایم صاحب! آپ ہمارے دوست اور ہمارے ہمدرد ہیں، آپ مشاورہ دوا خانہ کو بنایئے۔ ہم کو آپ سے امید ہے کہ آپ یہ کام کریں گے اور اس کے لئے بھی بجٹ میں فنڈس دیں گے۔ سی ایم صاحب سے میری ایک اور درخواست ہے۔ میں نے اسمبلی کی پچھلے سشنگ میں بھی کہا تھا کہ ہیشورم اور انٹرنیشنل ایرپورٹ کے پاس وقف بورڈ کی زمین موجود ہے۔ آپ فروٹ کے تاجروں کو عارضی طور پر وہاں کاروبار کرنے کی اجازت دیجئے۔ میں لکھ کر دیتا ہوں کہ نئی مارکٹ بننے کے بعد ان تاجروں کو ہم عارضی فروٹ مارکٹ سے نئی فروٹ مارکٹ منتقل کریں گے۔ فی الحال آم کا موسم ہے اور سیب آرہا ہے۔ میوہ خراب ہو رہا ہے۔ آپ ان غریب تاجروں پر رحم کیجئے۔ امید ہے کہ آپ ضرور ان کے مسئلہ کو حل کریں گے۔ میں آخر میں سی ایم صاحب سے یہ درخواست کروں گا کہ ہماری ریاست کے جتنے بھی طلبہ یوکرین میں یا کہیں اور تعلیم حاصل کر رہے تھے، وہ جنگ کی وجہ سے اپنے وطن واپس آچکے ہیں اور دوبارہ اس مقام پر نہیں جاسکتے۔ آپ اپنی جانب سے مرکزی حکومت کو ایک لیٹر لکھ کر بھیجئے کہ ہماری ریاست کے جتنے بھی طلبہ بیرون ممالک میں پڑھ رہے تھے، ہم چاہتے ہیں کہ ان طلبہ کو یہاں پر سرکاری یا خانگی کالجس میں absorb کیا جائے اور ان کی تعلیم کو رکنے نہ دیا جائے۔ یوکرین یا دیگر ممالک سے جو طلبہ وطن واپس آئے ہیں، ہم ان کے مستقبل کو سنبھالیں گے کیونکہ میں جانتا ہوں کہ مرکزی حکومت تو کچھ نہیں کرے گی، جو کچھ بھی کرنا ہے، وہ ہم کو اور آپ کو کرنا ہے۔

I would like the Finance Minister saheb to reply to the points which I have raised. Finally, I conclude by saying that I support both the Appropriation Bills on behalf of my Party and thank the Hon'ble Speaker, Hon'ble Dy.Speaker, Hon'ble Panel Speakers, Hon'ble Leader of the House and the Finance Minister for having conducted the Budget Session successfully. I thank you very much for giving me this opportunity.

శ్రీ ఆరూరి రమేష్ (వర్ధన్నపేట) :- అధ్యక్షా, ఈరోజు అప్రోప్రియేషన్ బిల్లు పైన మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, అలాగే ఈ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్న మన మార్గదర్శకులు గౌరవ ముఖ్యమంత్రిగారికి, బడ్జెట్‌ను సభలో ప్రవేశ పెట్టిన గౌరవ మంత్రివర్యులు హరీష్ గారికి నాయొక్క ధన్యవాదాలు.

అధ్యక్షా, గతంలో బడ్జెట్ అంటే అంకెల గారడీలా ఉండేది. పేపర్ల పైన రంగులు వేసి, రంగులు దిద్ది, డబ్బాలు పెట్టి అటు రాకట, ఇటు పోకట అని పేపర్లు అందించేది. కానీ ఏడు సంవత్సరాల తెలంగాణా రాష్ట్రప్రభుత్వం పాలనలో బడ్జెట్ అంటే – గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు రెండు గంటలు నిండు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపడుతున్న సమయంలో ఈ రాష్ట్రంలో ఉన్న అనేక పేద వర్గాలు, రైతులు, ఎస్.సిలు, బి.సిలు మా సంక్షేమం కోసం ఈ బడ్జెట్‌లో ఏమి ప్రవేశపెట్టబోతున్నారో అని టివిల ముందు కూర్చున్న పరిస్థితి చూశాము. కానీ సభలో ఉన్న బిజెపి వాళ్ళు మాత్రం ఈ బడ్జెట్‌ను ఇంత గొప్పగా ప్రవేశ పెడుతున్నారు. ఈ బడ్జెట్ పేదల సంక్షేమం కోసం ప్రవేశ పెడుతున్నారని తెలుసుకొని ఏ విధంగా బయటకి పోవాలి అనే ప్రయత్నం చేసి, బయటకు పోయిన పరిస్థితిని మొన్న మనం చూశాము. అదేవిధంగా కాంగ్రెస్ వాళ్ళుకూడా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టినపుడు చాలా సేపు

కాళ్ళు లాగేదాకా నిలబడ్డ పరిస్థితి కూడా మనం చూశాము అధ్యక్షా.

ఈరోజు తమరి ద్వారా ఈ సభకు, తెలంగాణ ప్రజలకు కూడా ఈ బడ్జెట్‌పై చర్చించడానికి నాకు అవకాశం కల్పించినందుకు నేనుప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నా అధ్యక్షా. 2013-14 సం.లో రాష్ట్ర జి.ఎస్.డి.పి రూ.4,51,580 కోట్లు. ఈ రాష్ట్రానికి ఉద్యమనేత ముఖ్యమంత్రి అయిన తరువాత కడుపుకట్టుకుని, నోరుకట్టుకుని, దూరదృష్టితో ఈ రాష్ట్రంలో ఉన్న వనరులను సమీకరించుకుని, సంపద పెంచాలని ఆలోచన చేసిన తరువాత 2021-22 సం.లో రాష్ట్ర జి.ఎస్.డి.పి రూ. 11,54,860 కోట్లు. ఇది ఇతరులకు సాధ్యమయ్యే పనేనా? ఉద్యమనేతే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాడు కాబట్టి అన్నివిధాలుగా పాలనలో మార్పులు తీసుకువచ్చాడు. కాబట్టే ఇది సాధ్యం అయింది. 2015-16 సం.లో రాష్ట్ర జి.ఎస్.డి.పి జాతీయ సగటు కన్నా ఎక్కువ. కరోనా విపత్తులో 2020-21 ఆర్థిక సంవత్సరంలో జాతీయ వృద్ధి రేటు -1.4% అధ్యక్షా. చాలా రాష్ట్రాలు కూడా మైనస్ గ్రోత్ రేటులో నమోదు అయిన పరిస్థితి మనందరికీ తెలుసు. అలాంటి పరిస్థితిలో, అలాంటి సమయంలో తెలంగాణా రాష్ట్రం మాత్రం 2.2% పాజిటివ్ వృద్ధిరేటు సాధించిన ఘనత మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారిది.

12.50 మ. దీనికి కారణం ఈరోజు రూ. 2 లక్షల, 56 వేల, 958.51 కోట్లతో బడ్జెట్ పెట్టడం అంటే ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానం, సంపద పెంచాలి, ప్రజలకు పంచాలి, పేదలకు పంచాలి అనే ఒక నినాదంతో ఈరోజు ఈ భారీ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. అందుకనే ఈ రాష్ట్రంలో ధర్నాలతోనో, ఇతరత్రా బెదిరింపులతోనో పనులు కావు అధ్యక్షా. దరఖాస్తులు చేసుకుని, సూచనలు చేస్తే బ్రహ్మాండంగా పనులు జరుగుతున్న పరిస్థితి నేడు మన రాష్ట్రంలో కనబడుతున్నది. ఉదాహరణకు 2014-15లో రాష్ట్ర తలసరి ఆదాయం 1లక్షా, 24 వేల, 104 రూపాయలుంటే, 2021-22లో 2 లక్షల, 78 వేల, 833 రూపాయలకు పెరిగింది. ఒక్కసారి ఈ మార్పుని గమనించాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అదే విధంగా జాతీయ తలసరి ఆదాయం కన్నా 85 శాతం మన దగ్గర అధికంగా ఉందని తెలియజేసుకుంటున్నాను. దేశ జీడిపి వృద్ధిలో కూడా తెలంగాణ కీలకంగా మారి 2014-15లో 4.6 శాతం, 2021-22లో 4.97 శాతానికి పెరిగి, ఏడేండ్ల దేశ జీడిపికి 1 శాతం అదనంగా వాటా అందించిన ఒకే ఒక్క రాష్ట్రం మన తెలంగాణ. మరి ఈ విధంగా మన రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతూ, పేదలకు పంచుతూ కేసీఆర్‌గారు ఈ రాష్ట్రంలో ఉన్న పేద వర్గాల కోసం ఏ కార్యక్రమాలు తీసుకున్నారో మనందరికీ తెలుసు.

సంక్షేమ కార్యక్రమంలో మొదటిగా ఆసరా పింఛన్లు. ఏ ఆసరా లేని వృద్ధులకు, వితంతువులకు, నేతన్నలకు, గీతన్నలకు, ఒంటరి స్త్రీలకు, బోదకాలు బాధితులకు, హెచ్ఐవి పేషెంట్లకు ఆసరా పింఛన్లు అందించిన ఘనత మన ముఖ్యమంత్రిగారిది. గతంలో తెలుగు దేశం హయాంలో, తమరు కూడా అప్పుడు తెలుగుదేశం శాసన సభ్యులుగా ఉన్నారు, ఆనాడు వాళ్లు డెబ్భై రూపాయల పింఛను ఇచ్చి, గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వాలు అధ్యక్షా. ఒక గ్రామంలో ఇరవై మందికి డెబ్భై రూపాయల పింఛన్ ఇస్తే ఎంపిడీవోగారో, ఎమ్మెల్యేగారో ఆ గ్రామానికి వెళ్లినప్పుడు ఎవరైనా వృద్ధులు అయ్యా! మాకు పింఛన్ ఇప్పించమని అడిగితే, వేదిక పైన ఎమ్మెల్యేగారు అడిగేవారు ఎంపిడివోగారిని- ఏమిటి పరిస్థితి, ఏం చెయ్యాలంటే, సార్, ప్రస్తుతం ఇస్తున్న ఈ ఇరవై మందిలో ఎవరన్నా చచ్చిపోతే, అప్పుడు మరొకరికి అవకాశం వస్తుందని చెప్పిన ప్రభుత్వాలు అధ్యక్షా.

మరి కాంగ్రెస్ గొప్ప పాలన అని చెప్పారు. మా వృద్ధులకు, వితంతువులకు, నేతన్నలకు, గీతన్నలకు, ఒంటరి స్త్రీలకు ఆరోజు పింఛను లేదు. కేవలం రెండు వందల రూపాయల పింఛను ఇచ్చి, గొప్పలు చెప్పుకున్నారు. ఆరోజు వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు పంచ కట్టుకుని, సమైక్య రాష్ట్రంలో తిరిగినప్పుడు రెండు వందల రూపాయల పింఛను ఇచ్చినప్పుడు గొప్ప అనుకున్నారు. మరి రెండు వందలు ఇచ్చి, వెయ్యి గుంజిన పరిస్థితి గురించి ఆ రోజు ప్రజలు ఆలోచన

చెయ్యలేదు. కాని ఈరోజు కేసీఆర్‌గారి నాయకత్వంలో సంపద పెంచి, ఏ ఆసరా లేని వృద్ధులకు రెండువేల పదహారు రూపాయలు ఇచ్చే కార్యక్రమంతో పాటు, వికలాంగులకు మూడు వేల పదహారు రూపాయలిచ్చి వాళ్ల ఆత్మగౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచి, భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారు.

అదే విధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉందా అధ్యక్షా? ఒక పేదింటి బిడ్డకు పెళ్లి చేస్తే ఈ ప్రభుత్వం అండగా ఉండాలని మన ముఖ్యమంత్రిగారు లక్షా నూట పదహారు రూపాయలు సహాయం అందిస్తుంటే, మా శాసన సభ్యులం వారి గడపలకు వెళ్లి అందిస్తుంటే, ఆ కుటుంబాలు ఆనందభాష్పాలతో, బిడ్డా మా పెద్దకొడుకు పంపించాడా, చిన్న కొడుకు మీరొచ్చారా అని ఆశీర్వదించి పంపిస్తున్న పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తున్నది. ఎందుకంటే ఆ నాడు ఉద్యమ సమయంలో వారు సిద్దిపేట శాసన సభ్యునిగా ఉన్నప్పుడు పేద వర్గాల గురించి, పేదల కష్టాల గురించి, పెళ్లిచేయడానికి ఎదురయ్యే కష్టాల గురించి తెలుసు కాబట్టి, ఈరోజు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక లక్షా, నూట పదహారు రూపాయలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిగారిది. ఒక్కసారి మనం ఆలోచన చెయ్యాలి అధ్యక్షా.

కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం. రూపాయి రాకడలు, పోకడలు తెలవదు. ఆదాయం తెలవదు, ఖర్చు ఎంతో తెలవదు. అయినా పేదలకు మొదటగా యాభై వేలతో ఆనాడు కళ్యాణ లక్ష్మిని ప్రారంభం చేసారు, ఎస్సీ, ఎస్టీల కోసం అని. ఆరోజు ప్రతిపక్షాలు కొన్ని విమర్శలు చేశాయి. 51 వేలే కాదు, ఎస్సీ, ఎస్టీలకే కాదు, అన్ని వర్గాలకు కావాలని. మరి ఈరోజు సంపద పెరిగిన తరువాత లక్షా నూట పదహారు రూపాయలు అందిస్తున్న విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలు గమనిస్తున్నాయి, యావత్ ప్రపంచం అంతా కూడా గమనిస్తున్నదని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

ఒక కళ్యాణలక్ష్మి, షాదీ ముబారకే కాదు, మనిషికి ఆరు కిలోల బియ్యం. గతంలో ఒక వ్యక్తికి నాలుగు కిలోల బియ్యం మాత్రమే ఇచ్చేవారు. ఆ కుటుంబంలో పదిమంది ఉన్నా ఇరవై కిలోల పరిమితి ఉండేది. ఈరోజు కేసీఆర్‌గారు వచ్చిన తరువాత మా పేద బిడ్డ కడుపునిండా భోజనం చెయ్యాలని ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యం ఇస్తూ, ఒక కుటుంబంలో పది మంది ఉంటే పది ఆర్లు అరవై కిలోల బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్యక్షా.

అదే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్న క్రమంలో, వ్యవసాయ రంగానికి కూడా పెద్ద పీట వేశారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద మొత్తంలో కేటాయింపులు చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఒక్కసారి ఆలోచన చెయ్యాలి. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు స్వయానా వ్యవసాయదారుడు. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన బిడ్డ, తెలంగాణ మట్టిలో పుట్టిన బిడ్డ, తెలంగాణ రాష్ట్ర రైతాంగం కష్టాలు తెలిసిన బిడ్డ కాబట్టే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే మొదటి సంతకం లక్షరూపాయల లోపు రుణ మాఫీ ఫైలు పైన సంతకం చేసిన ఘనత మన ముఖ్యమంత్రిగారిది. ఒక రుణ మాఫీ చేయడంతో సరిపోదు. మా రైతన్నకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం అండగా ఉండాలని చెప్పి, సాగునీటి కోసం ఆలోచన చేసి, మిషన్ కాకతీయ పథకం ద్వారా రెడ్డిరాజులు, కాకతీయ రాజులు నిర్మించిన గొలుసుకట్టు చెరువుని మరమ్మతు చేసి, దాదాపు 250 టిఎంసిల నీటిని నిల్వ చేసే సామర్థ్యాన్ని పెంచిన ఘనత మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారిది.

మిషన్ కాకతీయతో పాటు, గతంలో రైతన్నలు ఎదుర్కొన్న కరెంటు కష్టాలు మన ముఖ్యమంత్రిగారికి తెలుసు. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు. కరెంటు ఎప్పుడొస్తదో, ఎప్పుడు పోతదో తెలియని పరిస్థితి. స్టార్టర్లు కాలిపోయి, మోటర్లు కాలిపోయి రైతున్నలు పడుతున్న ఇబ్బందులు మన ముఖ్యమంత్రిగారికి తెలుసు. అలాగే మోటర్లు పెట్టడానికి పోయిన రైతన్నలు పాముకాటుతో, తేలు

కాటుతో చనిపోయి, కుటుంబం రోడ్డున పడ్డ పరిస్థితి తెలుసు. అలాంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉండకూడదని సంకల్పించి, అనతి కాలంలోనే తొమ్మిది గంటల నుండి ఇరవై నాలుగు గంటల ఉచిత కరెంటు ఇచ్చిన ఏకైక నాయకుడు, ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్యక్షా.

మరి ఈరోజు మోటర్లకాడ మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారు ఒకటే చెప్పారు. నా గొంతులో ప్రాణం ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్ర రైతాంగం మీద ఈగవాలనివ్వనని. ఈరోజు కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా, మీటర్లు పెట్టకుండా నిలబడిన ఏకైక నాయకుడు మన కేసీఆర్‌గారు.

అలాగే రైతుబంధు. సాగునీటి కోసం మిషన్ కాకతీయ ద్వారా చెరువులు లోతు చేసుకున్నాం. వర్షం నీటిని నిల్వ చేసుకునే కార్యక్రమం చేసుకున్నాం. మత్తలు, తూములు రిపేర్లు చేసుకున్నాం. అలాగే రైతన్నకు 24 గంటల ఫ్రీ కరెంటు ఇచ్చినాం. మా రైతన్నకు పెట్టుబడిగా ఎకరాకు ఐదు వేల రూపాయలు ఇవ్వాలి. పెట్టుబడి కొరకు బ్యాంకుల చుట్టూ, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగి మా రైతన్న ఇబ్బంది పడుతున్నాడని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చే ఒక గొప్ప కార్యక్రమం రైతుబంధు పథకం ద్వారా ఇప్పటికే 50వేల, 448 కోట్ల రూపాయలు విడుదల చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. దాని వలన 63 లక్షల మంది రైతులు ఆ పథకాన్ని అందుకొని, వాళ్లు ఆర్థికంగా ఎదిగి, అప్పులపాలు కాకుండా చేసే ప్రయత్నం జరిగిందంటే అందుకు కారణం కేసీఆర్‌గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

గతంలో ఒక రైతు చనిపోతే, ఆనాడు మీరు కూడా శాసన సభ్యులుగా ఉన్నారు. మేము కూడా రెండవసారి శాసన సభ్యులుగా ఎన్నిక కాబడ్డాము. మేము గ్రామాలకు వెళితే, ఎవరైనా చనిపోతే కాళ్లవేళ్లా పడి ఏడుస్తుంటే బాధ అనిపించేది. ఆ కుటుంబం గోల్లున ఏడుస్తుంటే మనం ఏం చెయ్యాలి, ఏం చేస్తే ఆ కుటుంబం బాగుపడుతుంది, జేబులో ఉన్న రెండువేలో, మూడు వేలో ఇస్తే ఆ కుటుంబానికి సరిపోతాయా అధ్యక్షా? అలాంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి ఉండకూడదని రైతుబీమా పేరున, చనిపోయిన రైతు కుటుంబానికి వారం తిరగక ముందు ఐదు లక్షల రూపాయలు ఇంటికి పంపించే ఒక గొప్ప కార్యక్రమం ఈ రైతుబీమా. ఇప్పటివరకు 75 వేల మంది రైతులకు 3,775 కోట్ల రూపాయలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారిది అధ్యక్షా.

1.00 మ. అనేక సంవత్సరాల భారత స్వాతంత్ర్యంలో అణగారిన వర్గం వారు ఎవరైనా ఉన్నారంటే వాళ్లు దళితులు. ఆ దళితుల జీవితాలలో వెలుగు నింపాలని, ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకొనిరావాలని కేసీఆర్‌గారు గొప్పమనస్సుతో ఆలోచన చేస్తే ప్రతిపక్షాలు ఏమి మాట్లాడారో మీరు చూశారు. అది అయ్యేదా, పొయ్యేదా ఎన్నికల కోసమని ఇంకా రకరకాలుగా మాట్లాడారు. నేడు ఒక పైలట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్‌లో పూర్తి చేసుకొని ఈ బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు వెచ్చించి ప్రతి నియోజకవర్గానికి రెండు వేల మంది దళితులకు పది లక్షల చొప్పున బ్యాంకు లేదు,దర ఖాస్తు లేదు, ష్యూరిటీలు లేవు, మార్జిన్ మనీలు లేకుండా ఇష్టపూరితంగా స్కీమ్‌ను ముఖ్యమంత్రిగారు ఎంపిక చేయడం జరిగింది. నలుగురు, ఐదుగురు కలిసి ఒక పెద్ద ప్రాజెక్టు చేసుకోవచ్చు. ఒక వ్యక్తికి పది లక్షల రూపాయలు వస్తే మూడు, నాలుగు వ్యాపారాలు చేసుకోవచ్చు. ఈ విధంగా నిబంధనలన్నీ సడలించి ఆర్థిక సహాయం అందిస్తుంటే ప్రతిపక్షాల కండ్లకు కనపడుతుందా లేదా ఒకసారి ఆలోచన చేయాలి. దళితులు అణగారిన వర్గానికి చెందినవారు. ఎస్.సి, ఎస్.టిల కోసం ముఖ్యమంత్రిగారు మొదట కళ్యాణలక్ష్మి రూ.51,000లతో ప్రారంభం చేసిన తర్వాత రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన పిమ్మట బి.సిలు, ఓ.సిలలో వెనుబడిన కులాలలకు వర్తింపచేసినందుకు గానూ నేడు వారికి రూ.1,00,116 లు అందుతున్నాయి. దళితబంధు పథకం తర్వాత భవిష్యత్తులో ఎస్.సి బంధు రావచ్చు ఆర్థిక పరిస్థితులు మెరుగైతే బి.సి బంధు, ఓ.సిలలో వెనుకబడిన వర్గాలకు కూడా అనేక కార్యక్రమాలు తీసుకునే ప్రభుత్వం ఇక్కడ ఉన్నది,

నాయకుడు ఇక్కడ ఉన్నాడు కాబట్టి సంపద పెరిగితే పేద వర్గాలకు అనేక కార్యక్రమాలు తీసుకొనిరావచ్చు. మన ముఖ్యమంత్రిగారు దళితుల కోసం దళితబంధు పథకాన్ని ఎంచుకున్నందుకు నేను ప్రత్యేకంగా ఒక దళిత బిడ్డగా చేతులెత్తి నమస్కరిస్తున్నాను.

పేదింటి బిడ్డలకు ప్రభుత్వ స్థలంలో ఉన్న దగ్గర దాదాపు రెండు లక్షల తొంభై వేల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఉన్నారు. ప్రభుత్వ స్థలం లేని చోట ఇళ్లడుగు జాగలో ఇండ్లు కట్టుకుంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలనే ఒక చక్కటి కార్యక్రమాన్ని నిర్మాణం చేసి ఈ రాష్ట్రంలో ఉన్న పేద వర్గాల కోసం బడ్జెట్‌లో రూ.1200 కోట్లు వెచ్చించినందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక వర్గానికే కాకుండా బీసీలలో ఉన్న గొల్ల కురుమలు, ముదిరాజ్, బెస్తలు, నేతన్నలు, గౌడ్లు, నాయిబ్రాహ్మణుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నది ఈ విషయాన్ని గ్రామాలలో మనం చూస్తున్నాము. మా గ్రామంలో నాయిబ్రాహ్మణులకు రెండు వందల యూనిట్ల వరకు కరెంటు ఫ్రీగా లబ్ధి పొందడం వల్ల కటింగ్ చేసినందుకు డబ్బును కూడా తక్కువగా తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు తీసుకున్న పథకం ద్వారా మాకు ఫ్రీగా కరెంటు వస్తున్నది , లోను కూడా మంజూరయింది, యూనిట్ పెట్టుకున్నామని చెప్పి పదిరూపాయలు తీసుకునే కటింగ్‌కు ఎనిమిది రూపాయలు తీసుకుంటున్నారు. ఇది ఇన్‌డైరెక్టుగా ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నదో మరొక్కసారి ఆలోచనచేయాలి. నాయిబ్రాహ్మణులు, రజకులే కాదు అన్ని కులాలను గౌరవించి రాష్ట్ర రాజధానిలో అన్ని కులాలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలు నిర్మాణం చేపట్టిన ఏకైక ప్రభుత్వం, ఏకైక ముఖ్యమంత్రి మన కల్వకుంట్ల చంద్రశేఖరరావుగారు. రాష్ట్రంలోని దేవాలయాల విషయంలో, అర్చకుల విషయంలో ముఖ్యమంత్రిగారు రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి ఏ విధంగా చేస్తున్నారో మనకు కనిపిస్తున్నది.

విద్యాపరంగా ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కోసం గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో మైనారిటీలకు 12గురుకులాలు ఉండేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 192 గురుకులాలలో, 121జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీలకు విద్యకు పెద్దపీట వేసి పేదవర్గాలు ఉన్నత చదువులు చదవాలని, ఇంగ్లీషు మీడియంలో విద్యను అందించడం వల్ల మా పేద దళిత, బి.సి, మైనారిటీ పిల్లలు ఈ రోజు ఎంబిబిఎస్, ఇంజనీరింగు కోర్సులను విదేశాలలో చదువుతున్నారు. మన ఊరు-మన బడి పేరున ముఖ్యమంత్రిగారు సరస్వతి తల్లి గర్భపడే విధంగా ఒక చక్కటి కార్యక్రమం ఎంపికచేసి అందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నది.

ఐ.టి.రంగంలో ఐ.టిశాఖమంత్రి కెటిఆర్‌గారి నాయకత్వంలో ఎన్ని కంపెనీలు, ఎన్ని పెట్టుబడులు వచ్చాయో, ఎంత మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వచ్చాయో మన కండ్ల ముందు చూస్తున్నాము. వైద్యపరంగా గౌరవ వైద్యశాఖమంత్రి హరీష్‌రావుగారి నాయకత్వంలో, నేతృత్వంలో బస్తీ దవాఖానాలతోపాటు 33 జిల్లాలలో వైద్యకళాశాలలు అందించే ఒక గొప్ప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు తీసుకోవడంతోపాటు వరంగల్ నగరంలో దాదాపు రూ.1100 కోట్లతో 24 అంతస్తులతో బ్రహ్మాండమైన సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతున్నది.

ఎస్.టి సంక్షేమం గురించి చెప్పాలంటే, మా తండాలలో మా పాలన కోసం సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపిటిసీలుగా తండాలలో వారినే నియమించి తండాలను గ్రామపంచాయతీలుగా చేసి ఈ బడ్జెట్‌లో ప్రతి గ్రామపంచాయతీకి రూ.20 లక్షలు వెచ్చించి నూతన భవనం నిర్మించి ఎస్‌డిఎఫ్ ద్వారా ప్రతి తండాకు బి.టి, సి.సిరోడ్లు వేసే ఒక చక్కటి కార్యక్రమం చేయడం జరిగింది.

రాష్ట్రంలో ఏ పండుగ వచ్చినా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఘనంగా జరుపుకుంటుంది. రంజాన్ పండుగ సందర్భంగా మా మైనారిటీ బిడ్డలను గౌరవించుకుని ఒక పూట విందు, దుస్తులు పంపిణీ చేస్తున్నారు. క్రిష్టమస్ సందర్భంగా క్రైస్తవ బిడ్డలను గౌరవించుకుని దుస్తులు ఇచ్చి ఒక పూట విందు ఇచ్చే కార్యక్రమం కూడా ఉన్నది. బతుకమ్మ పండుగ

సందర్భంగా రాష్ట్ర ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు ఇచ్చే కార్యక్రమం ఉన్నది. ఏ రాష్ట్రంలో ఈ విధంగా లేదు. సేవాలాల్ జయంతిని ప్రభుత్వపరంగా ఘనంగా జరుపుకుంటున్నాము. ఇందాక గౌరవ సభ్యులు సేవాలాల్ భవనాల గురించి అడిగారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి నా మనవేమంటే, సేవాలాల్ జయంతి సందర్భంగా లంబాడా బిడ్డలకు వాళ్ల సాంప్రదాయ దుస్తులను పంపిణీ చేస్తే తమరికి మంచిపేరు, ఘనత ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

కార్మిక సంక్షేమం కోసం పెద్దపీట వేసి ఇటీవల గౌరవ కార్మికశాఖమంత్రి మల్లారెడ్డిగారు చెప్పినట్లు లక్ష వాహనాలు కార్మికుల కోసం రాష్ట్రప్రభుత్వం అందిచబోతున్నది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఇంటింటికి స్వచ్ఛమైన, శుద్ధిచేసిన గోదావరి జలాలు తీసుకువచ్చి రాష్ట్ర ఆడపడుచులు రోడ్లపైన బిందెలు, కుండలు పట్టుకోకుండా వంటింట్లో నీళ్లను పోయించిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారిదని తెలియజేస్తున్నాను. 500 అంశాల గురించి మాట్లాడాల్సి ఉన్నది. ఒక్కొక్క అంశానికి నిమిషం సమయం ఇచ్చినా 500 నిమిషాల సమయం మాట్లాడటానికి ఇవ్వాలి. పల్లె ప్రగతి ద్వారా దాదాపు ప్రతి నెల రూ.227కోట్లు ఇచ్చే కార్యక్రమం రాష్ట్రం చేపడుతున్నది. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి ఒక్క రూపాయి సహాయం జరగకపోగా రాష్ట్రంలోని ఏడు మండలాలను ఆంధ్రకు అంటగట్టి లోయర్ సీలేరును ఇచ్చి తెలంగాణ రాష్ట్రంపైన ఏ విధంగా విషం కక్కుతున్నారో చెప్పాల్సిన అవసరం ఉన్నది.

1.10 మ. సాలీన రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత లక్ష 50 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చి, అందులో ఒక లక్ష 30 వేల ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, ఈరోజు అదనంగా మరొక 80 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిది. 11 వేల కాంట్రాక్టు లెక్చరర్ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతో పాటు, 80 వేల పైచిలుకు ఉద్యోగాలు ఈరోజు ఈ రాష్ట్రంలో ఇవ్వడం జరుగుతోంది. ఇది ఏదైనా రాష్ట్రంలో ఉందా అధ్యక్షా? నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న ఉద్యమ నేత ఈ రాష్ట్రానికి సారధిగా ఉన్నారు కాబట్టే ఇవి సాధ్యమైనాయి. ఇది సకల జనుల సంక్షేమ బడ్జెట్. ఇది బంగారు తెలంగాణకు బాటలు చూపే బడ్జెట్. రేపటి పౌరులకు వెలుగులు నింపే బడ్జెట్. అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్. దీన్ని అందరూ కూడా ఆమోదించాలని కోరుకుంటూ, ఈ అవకాశమిచ్చిన మీకు, మా ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క (మధిర):- అధ్యక్షా, 2022-23 బడ్జెట్‌కు సంబంధించి అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు నా ధన్యవాదాలు. ముఖ్యమంత్రి గారు కొంత అనారోగ్యానికి గురైనారని పత్రికల ద్వారా తెలుసుకున్నాము. మా కాంగ్రెస్ శాసనసభ పక్షం వారు కొంత ఆందోళన కూడా చెందారు. వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, వారికి దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, సిఎల్‌పి పక్షాన మరియు కాంగ్రెస్ పార్టీ పక్షాన మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4 కోట్ల మంది ప్రజానీకానికి, రైతాంగ సోదరులకు, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు, నిరుద్యోగ యువతకు వారి అవసరాలు తీర్చే విధంగా ఉండాలని ఈ రాష్ట్ర బడ్జెట్‌ను మనం ఎన్నో ఆశలు, కోరికలతో తెచ్చుకోవడం జరిగింది. ఆర్థిక శాఖామాత్యులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత జనరల్ డిస్కషన్‌లో కొన్ని అంశాలు మీద్వారా మేము రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. మరికొన్ని అంశాలు కూడా మీద్వారా ఈ సభకి, రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియాలని కోరుకుంటున్నాను. ఈ రాష్ట్రప్రజలు కోరుకుంటున్న పనులను మనం ఏ మాత్రం చేయగలుగుతున్నాం, చేయడానికి నిధులు సరిపోతున్నాయా, లేకపోతే దానికి కావలసిన విధంగా వచ్చే సంవత్సరం చేసుకోవచ్చా, లేదా ఆ తరువాత చేసుకోవచ్చా అనే వాస్తవ అంచనాలతో మనం ముందుకు పోతూ ఉంటే బాగుండేదని నేను కోరుకుంటున్నాను. కాని ఈ బడ్జెట్ వాస్తవ అంచనాలకు దగ్గరగా లేదు, చాలా దూరంగా ఉన్నది అని చెప్పడానికి నాకు ఎటువంటి సంశయం లేదు.

ప్రతి సంవత్సరం సంపద బాగా సృష్టిస్తున్న రాష్ట్రం, సంపద బాగా పెరుగుతున్న రాష్ట్రం కూడా మనది. కరోన ఈ దేశాన్ని అతలాకుతలం చేసినప్పటికీ కూడా రాష్ట్ర ఉత్పత్తిలో ఎక్కడా తగ్గుబాటుకి కారణం కాకుండా ఈ రాష్ట్ర ప్రజానీకం, రైతాంగం, శ్రామికులు ఆ మహమ్మారి దాడిని కూడా తట్టుకొని పెద్ద ఎత్తున ఈ రాష్ట్ర ఉత్పత్తులను పెంచడం జరిగింది. అటువంటి రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున అప్పులు చేయడం నాకు కొంత ఆందోళన కలిగిస్తోంది. మీద్వారా ఈ ప్రభుత్వానికి నేను చెప్పదలచుకున్నది, అప్పులను ఎంత తక్కువ చేసుకుంటే అంత మంచిదని నేను భావిస్తున్నాను. చాలా సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, అప్పులు తీసుకోవడం, అప్పులు చేయడం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కూడా ఉన్నది, అది చాలా అవసరమని కూడా మాట్లాడారు. అప్పులు చేయడం అవసరమే అధ్యక్షా, నేను కాదనడం లేదు. కాని శక్తికి మించిన అప్పులు చేస్తే, చేసిన అప్పులు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ చేసుకోకపోతే అవి ప్రమాదకరంగా మారి భవిష్యత్తులో ఈ అప్పులే మనకు భారంగా మారతాయి.

ఉదాహరణకు మొన్న సభలో ఆర్థిక శాఖ మంత్రి గారు ఈ అప్పుల గురించి మాట్లాడేటప్పుడు చెప్పారు. అప్పులు విపరీతంగా పెరుగుతూ ఉన్నాయి, వీటిని క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం ఖర్చు పెట్టమని మేమంటే, 90 శాతం క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసమే ఖర్చు పెడుతున్నామని వారు చెప్పారు. కాని ఈ పుస్తకంలో పొందుపరచిన అంకెలను చూస్తుంటే, అప్పులను పూడ్చుకోవడం కోసం చేసే ప్రయత్నంలో భాగంగా రూ.52,000 కోట్లు చూపించారు. అదే క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్. క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కి వచ్చేసరికి రూ.29,000 కోట్లు మాత్రమే చూపించారు. ఇది 90 శాతం ఎలా అవుతుందో నాకు అర్థం కావడం లేదు. ఈ సంవత్సరమే కాదు ప్రతీ సంవత్సరం అలాగే జరుగుతోంది. గత బడ్జెట్ లెక్కలు చూస్తే కూడా అట్లాగే ఉంది. గత 2021-22 ఆర్థికసంవత్సరంలో దాదాపు రూ.45,000 కోట్ల అప్పు తీసుకుంటే, క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కోసం చూపించింది రూ.29,000 కోట్లు మాత్రమే. అలాగే 2020-21 సంవత్సరంలో కూడా దాదాపు రూ.49,000 కోట్లు అప్పు క్రింద చూపిస్తే, మనం అక్కడ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ చేసింది కేవలం రూ.15,000 కోట్లు మాత్రమే. ఇది 90 శాతంగా లేదు. కొంత ఆందోళన కలిగించే అంశం. దయచేసి ప్రభుత్వం దీనిపైన దృష్టి సారించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే బడ్జెట్ అంచనాలు వేసుకునేటప్పుడు కూడా గత సంవత్సరం అనుభవాలను మనం లెక్కల్లో పరిగణనలోకి తీసుకుంటే ఇంత భారీగా బడ్జెట్ పెట్టుకునే వాళ్లం కాదేమో అనే భావం నాకు కలుగుతోంది. ఎందుకంటే, మనం ప్రతి సంవత్సరం నాన్-ట్యాక్స్ రెవెన్యూని పెద్దమొత్తంలో ఆశిస్తున్నాం. అంతివంగా ఆ సంవత్సరం బడ్జెట్ పూర్తయ్యేసరికి నాన్-ట్యాక్స్ నుంచి వచ్చే ఆదాయం చాలా తక్కువగా వస్తోంది. ఉదాహరణకు 2021-22 సంవత్సరానికి నాన్-ట్యాక్స్ రెవెన్యూస్ మనం రూ.30,000 కోట్లు చూపిస్తే, 2020-21 సంవత్సరంలో కేవలం రూ.6,000 కోట్లు మాత్రమే మనం సాధించగలిగాం. ఆ రూ.6,000 కోట్లే నాన్-ట్యాక్స్ రెవెన్యూలో చూపించిన వాళ్లం, 2021-22 సంవత్సరం వచ్చేసరికి రూ.30,000 కోట్లకి మనం నాన్-ట్యాక్స్ రెవెన్యూ వస్తుందని ప్రపోజల్స్ బడ్జెట్ ఎస్టిమేషన్‌లో చూపించాం. మళ్లీ రివైజ్డ్ ఎస్టిమేషన్‌కి వచ్చేసరికి రూ.20,557 కోట్లకి చూపించాం. నాకు తెలిసి ఆ రూ.20,557 కోట్లు కూడా బహుశా రూ.10,000 కోట్ల లోపునే వచ్చి ఉంటుందని నేను అనుకుంటున్నాను. ఆ రకంగా ఉన్న నాన్-ట్యాక్స్ రెవెన్యూని ఈ సంవత్సరం మళ్లీ రూ.25,421 కోట్ల దాకా చూపించి, రానటువంటి, రావడానికి అవకాశం లేనటువంటి భూముల అమ్మకాల ద్వారానో ఇతరత్రా మనం సాధిద్దామనకున్న ట్యాక్స్‌కి, రాదనుకున్న దానిని ఇంత పెద్ద మొత్తంలో చూపించి బడ్జెట్‌ను భారీగా పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది తప్ప పెద్దగా ఆ పెంచుకున్న బడ్జెట్‌తో లక్ష్యాన్ని సాధించలేమనే భావం స్పష్టంగా కనబడుతుందని మీద్వారా ప్రభుత్వానికి వ్యక్తపరుస్తున్నాను.

అట్లాగే ట్యాక్స్ రెవెన్యూస్‌లో కూడా ఆ డిఫరెన్స్ చాలా భారీగా కనిపిస్తుంది. ప్రభుత్వం నుంచి వచ్చే Grant in aid

మరీ అన్యాయంగా ఉంది. Grant in aid రూ.41,000 కోట్లు చూపించడం జరిగింది. Grant in aid లో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత వస్తుంది అధ్యక్షా? నాకు తెలిసి రూ.10,000 కోట్ల నుంచి రూ.12,000 కోట్లు గాని లేదా రూ.15,000 కోట్ల వరకు రావచ్చు. అంత దాటడం లేదు. 8 సంవత్సరాల నుంచి మనం ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. బడ్జెట్‌లో మీరు చూపిస్తున్నప్పటికీ ఈ మొత్తం రూ.15,000 కోట్లకి దాటడం లేదు. 2020-21లో మన అకౌంట్స్ చూస్తే మాగ్జిమం రూ.15,471 కోట్ల Grant in aid మనకు వచ్చింది. అటువంటిది మనం ఇవ్వాళ రూ.41,000 కోట్లు పెట్టాము. ఇది సాధ్యమా? లేదు అధ్యక్షా. అంటే Grant in aid పెద్దగా పెట్టుకున్నా, ఆ స్థాయిలో అనుకున్న మేరకు రాలేదు. నాన్-ట్యాక్స్ రెవెన్యూని పెద్దగానే పెట్టుకున్నాం. ట్యాక్స్ రెవెన్యూలో కూడా చాలా వ్యత్యాసం కనిపిస్తోంది. మన ట్యాక్స్ రెవెన్యూ రిసీట్స్ చూసుకుంటే, మన అంచనాలకు ఏ మాత్రం దగ్గరలో లేము. 2021-22 సంవత్సరంలో ఒక లక్ష 76 వేల కోట్లకి మనం ట్యాక్స్ రెవెన్యూని చూపిస్తే, రివైజ్డ్‌కి వచ్చేసరికి ఒక లక్ష 56 వేల కోట్లకి వచ్చింది. నాకు తెలిసి ఆ రివైజ్డ్ ఎస్టిమేషన్స్‌లో కూడా అసలు చూపించలేదు. నాకు తెలిసి అది ఒక లక్ష 25 వేల కోట్ల మొత్తాన్ని కూడా దాటదేమోనని నేను అనుకుంటున్నాను.

1.20 మ. అటువంటి దానిని మనం ఒక్కసారే లక్షా తొంభై మూడు వేల కోట్లుగా చూపించాము. అంటే చాలా భారీ మొత్తంలో పెంచి చూపిస్తోన్నాము. స్టేట్ ట్యాక్స్ రెవెన్యూ పెద్ద యెత్తున చూపిస్తున్నాము. గ్రాంట్ ఇన్ ఎయిడ్ పెద్ద యెత్తున చూపిస్తోన్నాం. నాన్ ట్యాక్స్ రెవెన్యూ పెద్ద ఎత్తున చూపిస్తున్నాము. దాదాపు 60 వేల కోట్ల రూపాయాలు మొత్తం బడ్జెట్‌లో వ్యత్యాసం కనబడుతోంది. దీనిని ఎలా పూడ్చుకుంటాము. ఫిస్కల్ డెఫిసిట్ యాభైవేల కోట్లు కాకుండా. ఇంత వ్యత్యాసంతో పెట్టిన బడ్జెట్ ద్వారా మీరు సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రతిపాదించిన పనుల్లో ఇంత మొత్తంలో సాధించలేకపోతే అంతిమంగా నష్టపోయేది పేద వారు. ఇండ్ల విషయంలో కావచ్చు, ఇతరత్రా వేరే సంక్షేమ కార్యక్రమాలు కావచ్చు. మిగతా వాటిని ఎక్కడా కోత పెట్టడానికి అవకాశమే లేదు. అంతిమంగా ఈ భారీ బడ్జెట్‌తో మన అంచనాలకు అనుగుణంగా రెవెన్యూ రాబడి రాకపోతే మనం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఆశించిన ఫలితాలు రాక, అంతిమంగా రాష్ట్రంలో ఉన్న పేదవారే బాగా నష్టపోతారు దయచేసి ప్రభుత్వం దీనిని గుర్తించాల్సిందిగా నేను తమరి ద్వారా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

రైతుల కోసం ప్రభుత్వం రైతు బంధు పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. గతంలో ఉన్న వాటిని కూడా మీరు కొనసాగిస్తూ, రైతు బంధును కొనసాగిస్తే మేలు జరుగుతుంది. మరొక్కసారి తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే రైతు బంధుతోపాటు గతంలో సబ్సిడి తో ఇచ్చే అనేక విషయాలు గతంలో పరిగణనలో ఉన్నవాటిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. వడ్డీలేని రుణాలు ఇచ్చేవారు. పావలా వడ్డీకి రుణాలు ఇచ్చేవారు. అవన్నీ ప్రస్తుతం బంద్ అయ్యాయి. వాటన్నింటిని తిరిగి మీరు పునరుద్ధరణ చేయాలని కోరుతున్నాను. ఎందుకు పునరుద్ధరణ చేయమని చెబుతున్నానంటే వీటి ద్వారా మీరు పెట్టిన ఎస్టిమేషన్ ప్రకారం రాకపోతే అంతిమంగా వాళ్లు కూడా నష్టపోతారు. బైఫర్‌కేషన్ చట్టంలో ఆరోజు మనం పొందుపరచుకుని పార్లమెంటు చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం మనకు కేటాయించాలి, ఇవ్వాల్సిన వాటా గురించి మనం ఎనిమిది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కూడా రావడం లేదు. అది ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కావచ్చు, స్టీల్ ఫ్యాక్టరీ కావచ్చు, లేకపోతే ఇరిగేషన్ ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం మనం అడుగుతుంటే ఇవ్వనటువంటి విధానం కావచ్చు రకరకాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఏ వాటా కూడా రాష్ట్రప్రభుత్వానికి ఎనిమిది సంవత్సరాల నుంచి రావడం లేదు. ఇది వాస్తవం. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం మీద కేంద్ర ప్రభుత్వ వివక్ష కూడా చాలా ఆందోళనకరంగా కనబడుతోంది. ఈ వివక్షను మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడి సాధ్యమైనంత వరకు ఎందుకు కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపెడుతోంది. రావల్సిన మన హక్కుల్ని రాకుండా మోకాలు అడ్డు పెడుతోంది. మనం ఆలోచన చేయాలని

చాలా సీరియస్‌గా తమరి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఉదాహరణకు ఈ దేశంలో 157 మెడికల్ కాలేజీలు ,ఒక్కొక్కటి 171 కోట్ల రూపాయలు నిధులతో మంజూరు చేస్తే తెలంగాణ రాష్ట్రానికి ఒక్క కాలేజీ కూడా ఇవ్వలేదు. మనం ఏం పాపం చేసుకున్నాము. We lost it.

నవోదయ విద్యాలయాలు నాకు తెలిసిన లెక్క ప్రకారం 84 మంజూరైనట్లు చెబుతున్నారు. జిల్లాకు ఒక నవోదయ విద్యాలయానికి ఇవ్వాల్సింది తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరు, తెలంగాణ పిల్లలు చదువుకోవద్దా, ఎన్ని జిల్లాలున్నాయి. నవోదయ విద్యాలయాలు మన హక్కు, దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాలు ఈ దేశ సంపదకి, ఈ దేశ సార్వభౌమాధికారానికి ఎలా దోహదపడుతున్నారో, దానిలో మనం కూడా భాగస్తులమే. మనం ఎక్కడా అన్యాయం చేయడం లేదు. We are also contributing for the GDP of this Country. కాబట్టి దయచేసి నవోదయ విద్యాలయాలు కూడా ఎందుకు రావడం లేదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని అడగవలసిందే.

అలాగే ఐఐఐటీ, ఐఐటీ, ఎయిమ్స్ ఎందుకు ఇవ్వరు? దేశం అంతా ఇస్తారు, తెలంగాణ రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరు? ఎయిమ్స్ మంజూరు చేస్తే నిధులు ఇవ్వరు, ఇవ్వాల్సిన అవసరం లేదా? అలాగే ఐటీఐఆర్, నిమ్స్ మొదలైనవన్నీ మేము ఆనాడు రీ-ఆర్గనైజేషన్ బిల్లులో తెలంగాణ రాష్ట్రానికి బెనిఫిట్ జరగాలని శ్రీమతి సోనియాగాంధీ గారు వీటన్నింటిని పొందుపరిస్తే, ఎనిమిది సంవత్సరాలుగా రూపాయి ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రం మీద వివక్ష చూపెడుతుంటే ..

MR. PANEL SPEAKER:- Please Conclude.

శ్రీ భట్టి విక్రమార్కమల్లు :- అధ్యక్షా, మాట్లాడాలి, ఈవిషయాలన్ని సమాజానికి తెలియాలి. వాటికోసం మనం పోరాటం చేయాలి. మనం రాష్ట్రం తెచ్చుకున్నది, ఆస్థులను సృష్టించుకుని, సంపదను ప్రజలకు పంచడానికి ఏదో కొద్ది మంది చేతుల్లో పోవడానికి కాదు. అధ్యక్షా ఒక విషయాన్ని తమరి ద్వారా సభ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. జాతీయ ప్రాజెక్టు గురించి పరిశీలన చేస్తామని చెప్పారు. రీ-ఆర్గనైజేషన్ బిల్లు పెట్టినప్పుడు సభలో చర్చ జరిగితే తెలంగాణ రాష్ట్రానికి కూడా ఒక జాతీయ ప్రాజెక్టు కావాలంటే తప్పనిసరిగా పరిశీలన చేస్తాం, కన్సిడర్ చేస్తామని గౌరవ మన్మోహన్‌సింగ్‌గారు రాజ్యసభలో చెప్పారు. మనం ఎనిమిది సంవత్సరాల నుంచి అడుగుతుంటే ఎందుకు ఇవ్వరు? ఇవ్వాలి కదా!

అధ్యక్షా, మనం అడిగేది ఈ దేశంలో సృష్టించబడుతున్న సంపదలో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటాను అడుగుతున్నాము. మనకు రావాల్సిన వాటా మన ప్రజలకు చెందాలి. దేశం స్వాతంత్ర్యం తెచ్చుకున్నది దేనికి అధ్యక్షా, స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, సంపద అందరికీ పంచబడాలని తెచ్చుకున్నాము. తెచ్చుకున్న భారతదేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలను సృష్టించాము. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు మిశ్రమ ఆర్థిక విధానాలతో ఈదేశ సంపద కోసం, ఈ దేశ సంపద ప్రజలకు చెందాలనే ఆలోచనతో కొద్ది మంది గుత్తాధిపత్యం ఉన్న కార్పొరేట్ శక్తుల చేతుల్లో పోనివ్వకూడదనే ఆలోచనతో ఆరోజు ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేశ పెట్టి, ఆ సంపద అంతా దేశానికే ఉండేటట్లు చేసి, ఆ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈ దేశంలో అట్టడుగున ఉన్న గిరిజనుల కోసం, దళితుల కోసం, బలహీనవర్గాల కోసం ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా సంపదను సృష్టిస్తే, ఈరోజు సృష్టించిన సంపదను తెగనమ్మేస్తున్నారు. గుండె తరుక్కుపోతోంది. ఒకటి కాదు, రెండు కాదు రైల్వేను, ఎల్ఐసీని ఇలా ఏది పడితే అది అమ్మేస్తున్నారు. ఈ మధ్య సాక్షాత్తు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, మానిటైజేషన్ పైప్‌లైన్ అని, దాదాపు ఆరు లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వ రంగసంస్థలకు సంబంధించిన ఆస్తులు ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తారంటా. ఈ సంపద అంతా ప్రజలకు చెందవద్దంటా. ఎవరికోసం అధ్యక్షా ఇది. మా నాయకుడు రాహుల్‌గాంధీగారు మొన్న మాట్లడుతూ ఏమి జరుగుతోంది ఈ దేశంలో అని చెప్పారు, ఆనాడు ఈదేశంలో ఫిరంగులు, తుపాకులకు ఎదుర్కొని ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన కాంగ్రెసు నాయకత్వం ఈస్ట్ ఇండియా

కంపెనీలాంటి వాళ్లని పారదోలి బయటికి పంపిస్తే ఈరోజు వెస్ట్ ఇండియా కంపెనీలకు ధారాదత్తం చేస్తోంది. ఇదెక్కడి అన్యాయం అని అడిగారు. వెస్ట్ ఇండియా పార్ట్‌లో ఉన్నటువంటి ఇద్దరు వ్యక్తులకు ధారదత్తం చేస్తామంటే ఎలా? హమ్‌దో హమారేదో, దేశం అంతా వాళ్ల ఇద్దరి కోసమేనా, ఆనలుగురి కోసమేనా, పూజ్యబాపూజీ మహాత్మాగాంధీగారు మన పైన ఉన్నారు. సత్యమేవ జయతే. .. అని అక్కడ రాసి ఉంది. మనం ఒకసారి ఆలోచన చేయాలి. సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా నిలబడి అనేక సంవత్సరాలు పోరాటం చేశారు. సహాయ నిరాకరణ చేశారు. పన్నులు కట్టవద్దని అన్నారు. రకరకాలైన ఉద్యమాలు చేస్తే కూడా ఆనాడు సామ్రాజ్యవాద శక్తులు, బ్రిటిష్ ఇంపీరియలిస్టిక్ యాటిట్యూడ్ ఉన్న వాళ్లు కూడా ఒక్కసారి కూడా లాఠీ ఛార్జీ చేయలేదు. స్వాతంత్ర్యం రాగానే మత ఛాందసవాదులు అత్యంత ప్రమాదకరమైన వ్యక్తులు భారతీయ జనతాపార్టీ నాయకత్వంలో పనిచేసే ఆర్ఎస్ఎస్ వారు, ఆరు నెలలు తిరగకుండానే వనవంతా జాతిపితగా కొలిచే మహాత్మాగాంధీని పట్టపగలు తుపాకులతో కాల్చి చంపిన వాళ్లు ఈరోజు దేశాన్ని పాలిస్తుంటే మనం సిగ్గుపడాలి అధ్యక్షా. ఓ పక్కన జాతిపిత అని పూజించి, మరొపక్క జాతిపితని చంపిన గాడ్సేలాంటి వారందర్ని దేవుడిగా కొలిచే పార్టీ ఈరోజు దేశాన్ని పాలిస్తూ, ఉన్న సంపద అంతా కూడా ఏదో కొద్ది మంది శక్తులకు పంచిస్తుంటే ఇదేక్కడి అన్యాయం అధ్యక్షా, ఇదెక్కడి వివక్షా? దేశ ప్రజలకోసం తెచ్చుకున్నాము. దీన్ని ఎట్టి పరిస్థితులలో ఒప్పుకునేది లేదు. మనకు ఈ దేశం నుంచి, ఈ దేశ సంపదలో నుంచి రావాల్సిన వాటా ఎట్టి పరిస్థితుల్లో రావాల్సిన విధంగా మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

1.30 మ. కోల్ మైన్స్‌కు సంబంధించి సింగరేణి కాలరీస్ అత్యంత పెద్ద కంపెనీ, పబ్లిక్ సెక్టార్ కంపెనీ. నేను నా వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాట్లాడటం లేదు. ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం మాట్లాడుతున్నాను. కోల్‌మైన్స్‌ను సింగరేణి కాలరీస్ అడిగితే ఆ ఏరియా ఆపరేషన్‌లో ఉన్నటువంటి దానికి ఇవ్వకుండా ప్రైవేటు వాళ్లకి అప్పజెబుతాం అంటే ఎలా? అంటే గుజరాత్ రాష్ట్రంలో అయితే మీరు అడిగితే ఇచ్చేస్తారు, మహారాష్ట్రలో మాకు ఇవ్వరా? సింగరేణి సంస్థ మనది కాదా? సింగరేణి కార్మికులు మన వాళ్లు కాదా? సింగరేణి కార్మికులు బ్రతకాల్సిన అవసరం లేదా? సింగరేణి ఆస్తి ఈ రాష్ట్ర ఆత్మ. రాష్ట్ర ప్రజలందరూ దాని కోసం ఎదురు చూస్తున్నారు కాబట్టి ఎట్టి పరిస్థితులలో ఒక్క దానిని కూడా వదులుకునేది లేదు. మనం దీని కోసం పోరాటం చేయాల్సిందేనని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రజలందరూ బాగు పడాలి, తలెత్తుకొని బ్రతకాలి, ఆత్మ గౌరవంతో ఉండాలని ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. దాని కోసం సంపదలో వాటా రావాల్సిందే, మనం పోరాటం చేయాల్సిందే అని చెబుతూ నేను వారికి చెప్పదల్చుకున్నదేమిటంటే వీటితోబాటే కాకుండా మన రాష్ట్రంలో ఉన్న సంపదను కూడా ప్రజలకు పంచాలి. మనం ఇండ్లకు సంబంధించి చెప్పాం. .....

ఈ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇండ్ల నిర్మాణాలు చేయించి ఇస్తామని చెప్పింది. కానీ బడ్జెట్ కేటాయింపులు చూస్తే 119 నియోజకవర్గాలలో మూడు వేల ఇళ్లకు సరిపోను మాత్రమే కేటాయించడం జరిగింది. అంటే రాష్ట్రప్రభుత్వం భవిష్యత్తులో రాష్ట్రప్రభుత్వం ద్వారా కట్టే ఇండ్లు కట్టదా? కేవలం ఆ 3వేల ఇండ్ల లెక్క ప్రకారం హౌసింగ్ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ దానికి సరిపోయినట్లుగానే లెక్క చెప్పారు. బడ్జెట్ అంతవరకే కేటాయించారు. మీరు బడ్జెట్ అదనంగా కేటాయిస్తారా, చూపిస్తారా అనేది చెప్పాలని నేను కోరుతున్నాను.

ఉద్యోగాలకు సంబంధించి .....

MR.SPEAKER :- Bhatti Garu please conclude.

శ్రీ వుల్లు భట్టి విక్రమార్క :- నేను ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యల గురించి చెబుతున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి గతంలో జీవన్‌రెడ్డి గారు కూడా సభ దృష్టికి తీసుకొచ్చారు. మొన్న శాసన పరిషత్తులో కూడా వారు మాట్లాడారు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యుడికి కేటాయించిన సమయం ఇప్పటికే అయిపోయింది. వారిని

మాట్లాడొద్దని అనడం లేదు. ఇంకేమైనా చిన్న, చిన్న సమస్యలుంటే క్లారిఫికేషన్‌లో అడగమనండి. క్లారిఫికేషన్‌లో వారికి టైం ఇవ్వండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- నేను రెండు నిమిషాలు ప్రజలకు సంబంధించినవే చెబుతాను. 1999 నుంచి 2004 మధ్యలో ఈ రాష్ట్రంలో ఉండే నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రైవేటైజ్ చేశారు. ప్రైవేటు వ్యక్తులకు 51 శాతం, ప్రభుత్వానికి 49 శాతం కొప్పున ఇచ్చారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన ఆస్తులు కూడా మన ప్రజలకే చెందాలి.

MR.SPEAKER:- Bhatti Garu please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, నేను మాట్లాడేవన్నీ ఈ రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి నేను మీద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని అడిగేదేమిటంటే దయచేసి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న 51శాతం మనం తీసుకుంటామా? మన రాష్ట్రాన్ని మనం సాధించుకున్నాం కాబట్టి మన ఆస్తులను మన ప్రజలకు చెందే విధంగా చేయడం మన బాధ్యత. గతంలో ఇదే సభలో మా సభ్యుడు జీవన్‌రెడ్డి గారు నిజాం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి మాట్లాడితే సదరు షుగర్ ఫ్యాక్టరీని మీరే నడపండి, మీకు కావాలంటే డబ్బులు కూడా ఇస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారు మొన్న కౌన్సిల్‌లో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి గారు ఆ సభలో లేరు, ఒకవేళ ఉంటే సమాధానం దొరికేదేమో. ఈరోజు సభలో ముఖ్యమంత్రి గారు ఉన్నారు కాబట్టి బోధన్‌లో, మెట్‌పల్లిలో, మెదక్‌లలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ తెలంగాణ ప్రజలకు సంబంధించినదైనందున దీనిని సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను.

పోడు భూములకు సంబంధించి అప్లికేషన్‌లు తీసుకోవాలని ప్రభుత్వం చెప్పినందున ఇప్పటికే చాలా అప్లికేషన్‌లు వచ్చాయి. వచ్చినటువంటి అప్లికేషన్‌లకు సంబధించి వీలైనంత తొందరగా సమస్య పరిష్కరించి సదరు భూములను పంపిణీ చేసే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను

నిరుద్యోగ యువతకు సంబంధించి ప్రభుత్వం 90వేల ఉద్యోగాలను ఈ సభలో ప్రకటించినందుకు చాలా సంతోషం. నిరుద్యోగులు కేవలం ఈ 90వేల మందే కాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో దాదాపు 22 నుంచి 25 లక్షల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఉద్యోగం రానటువంటి వారికి ఈ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పినందున సాధ్యమైనంత వరకు ఆ నిరుద్యోగ భృతిని ఇచ్చే ప్రయత్నం చేస్తే కనీసం నిరుద్యోగులు బ్రతకగలిగే పరిస్థితి ఉంటుంది. కాబట్టి దయచేసి నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరుతున్నాను.

గొర్రెల పంపిణీకి సంబంధించి కూడా .....

MR.SPEAKER:- Bhatti Garu, You are going on speaking. There is some limit for everybody. Already 25 minutes over. Kindly co-operate. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- గొర్రెల పంపిణీ ఇంకా 3.51 లక్షల మందికి గొర్రెలు పంపిణీ చేయాల్సి ఉన్నది. వాళ్లకు సాధ్యమైనంత వరకు త్వరితగతిన ఇప్పించే ఏర్పాట్లు చేయాలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే కరెంటు చార్జీలకు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల పేరు మీద విపరీతంగా బిల్లులు వేస్తున్నందున, మిడిల్ క్లాస్ మరియు పూరర్ సెక్షన్స్ భరించలేని విధంగా తయారైంది. డెవలప్‌మెంట్ చార్జీల గురించి నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని, విద్యుత్తు శాఖ మంత్రి గారిని కోరేదేమిటంటే సదరు విషయం గురించి రెవ్యూ చేయండి, మిడిల్ క్లాస్, పూరర్ సెక్షన్స్ మీద వేల రూపాయల భారం పడుతుంటే వారు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి రెవ్యూ చేయాల్సిందిగా వారిని కోరుతున్నాను.

అట్లాగే పంట నష్టపోయిన మిర్చి రైతులు గాని, నకిలీ విత్తనాల ద్వారా నష్టపోయిన రైతుల గురించి రెవ్యూ చేసి వాళ్లకు నష్టపరిహారం చెల్లించాలి. ఈ రాష్ట్రంలో నకిలీ విత్తనాలను అమ్మకుండా చూడాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మినట్లు ప్రూవ్ అయితే వారి మీద పి.డి యాక్టు కింద కేసులు

పెడతామని గతంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. అయినప్పటికీ ఇంకా నకిలీ విత్తనాలను రాష్ట్రంలో అమ్ముతున్నారు. ఉదాహరణకు పొద్దు తిరుగుడు పువ్వుకు సంబంధించి నకిలీ విత్తనాలు విరివిగా రావడం వలన ఆల్టర్‌నేటివ్ క్రాప్ వేసుకున్న వాళ్లు పెద్దఎత్తున నష్టపోయారు. అలాగే మిర్చి, పత్తి పంట వేసుకునే రైతులు కూడా నష్టపోయారు.

MR.SPEAKER:- Discussion is over. Now, reply by Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, బడ్జెట్ సమావేశాల సందర్భంగా అప్రాప్రియేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంలో గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీగారు, ఆరూరి రమేష్‌గారు, మల్లు భట్టి విక్రమార్కగారు ఈ చర్చలో పాల్గొన్నందుకు వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు, మిత్రులు మల్లు భట్టి విక్రమార్కగారు నా ఆరోగ్యం గురించి కొన్ని మంచి మాటలు చెప్పినందుకు వారికి వ్యక్తిగతంగా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇక్కడ ఒక విషయం చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదనేది నా భావన. డెమోక్రసీ పరిణతి చెందే క్రమంలో చట్ట సభలలో, శాసనసభలలో, పార్లమెంటులో జరగాల్సిన చర్చల సరళి కూడా బాగా ఇంప్రూవ్ అయితే మంచిది. ఈ సభలో చాలా మంది కొత్త సభ్యులు, మంచి భవిష్యత్తు ఉన్నవారు ఉన్నారు. భవిష్యత్తులో ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని నడిపేటటువంటి యువ నాయకత్వం కూడా ఉన్నందున వారందరికీ ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను. కొన్ని రకాల స్పెసిమన్స్ అంటే కొన్ని ప్రతీకాత్మకమైన విషయాలు పరంపరలో భాగంగా తయారవుతుంటాయి. అనేక దేశాలలో డెమోక్రసీ మెచ్యూర్ అవుతున్న కొద్దీ, పరిణతి పెరుగుతున్న కొద్దీ చర్చల సరళి గాని, ఆలోచనా సరళి గాని సమకాలీన సామాజిక ధోరణుల మీద అద్భుతమైన సమీక్షలు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటుంటారు.

1.40 మ. తద్వారా ఉత్తమమైన ఫలితాలు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయి. అట్లా చాలా దేశాలు ముందుకు పురోగమిస్తున్నాయి. మన దేశంలో కొన్ని అలవాట్లు వచ్చేశాయి. ప్రత్యేకించి నేను మళ్లీ ఒకసారి మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్ అంటే అదేందో బ్రహ్మ పదార్థం అన్నట్లు, అదేదో అంకెలు మాత్రమే చెబుతారు అన్నట్లు. Incremental or decremental ఉంటుందనే ఒక అభిప్రాయం మన దేశంలో ప్రబలి ఉంది. అన్ని స్థాయిలలో అదే చర్చ. పార్లమెంట్‌లో గానీ, వివిధ రాష్ట్రాలలో ప్రవేశపెట్టే బడ్జెట్ సందర్భాల్లో గానీ రెండు విషయాలు మనం గమనిస్తాం. బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెడతారు. దానికి సంబంధించి అధికార పార్టీ సభ్యులు ఆహా బడ్జెట్, ఓహో బడ్జెట్ ఇది అద్భుతమైన బడ్జెట్ అని వీళ్లు చెబుతారు. ప్రతిపక్ష సభ్యులేమో ఇది పనికిమాలిన బడ్జెట్, వసలేని బడ్జెట్, బడ్జెట్ నప్పగా ఉంది అంటారు. నాకు జ్ఞానం వచ్చి యాభై ఏండ్లు అవుతుంది. రాజకీయ పరమైనటువంటి ఇదే మాటలు వింటాం అధ్యక్షా, స్టీరియోఫోనిక్. ఏమి కారణం, దీంట్లో మార్పు లేదు అధ్యక్షా, కంటిన్యూగా ఉంటుంది. సీట్లు మారినప్పుడు కూడా ఇదే ధోరణి. ఇటు ఉంటే ఈమాట, అటు ఉంటే ఆ మాట.

స్థూలంగా మనం ఆలోచిస్తే బడ్జెట్ అనేది నిధుల యొక్కకూర్పు. ఈ కూర్పు ఎట్ల ఉండాలా, ఏమి ఉండాలా. ఆ సమకూర్చబడ్డ నిధులను ఏవిధంగా వినియోగించి రాష్ట్రం లేదా దేశం యొక్క అభ్యుదయానికి తోడ్పడాలనేది ఇక్కడ విషయం. దీనిలో అప్పులు అనేది కూడా ఒక rhetoric మన దేశంలో. ఇదేదో 1940లో, 1950లో, 1960లో మాట్లాడే వరకు బాగానే ఉండే. ఆ తరువాత వచ్చినటువంటి కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతా ఉంది. మన దేశ ఆర్థిక వ్యవస్థ కూడా కొత్త పుంతలు తొక్కుతా ఉంది. నాకుండే పరిజ్ఞానం మేరకు I stand for correction దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బడ్జెట్ ప్రవేశపెడితే మన దేశ మొట్టమొదటి బడ్జెట్ కేవలం రూ.190 కోట్లు. అందులో దగ్గర, దగ్గర రూ.91 కోట్లు రక్షణ నిధికే. మిగిలింది మొత్తం దేశానిది బడ్జెట్. నేను M.A. Political Science లో ఉన్నప్పుడు, 1978లో అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే, డా.చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా బడ్జెట్ ప్రవేశపెడితే ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ రూ.680 కోట్లు. ఈరోజు మనం లక్షల కోట్లలో మాట్లాడుతున్నాం. అంటే, ఈ నిధుల కూర్పుకు

సంబంధించి, నేను గతంలో కూడా చెప్పాను, మళ్లీ ఒకసారి మనవి చేస్తున్నాను.

ప్రజాస్వామ్య దేశంలో వాస్తవానికి జరగాల్సింది, అన్నింటికంటే ముఖ్యమైన విభాగం ప్రణాళికా విభాగం, Planning department. ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభ దశలో అంతకుముందు నేను ఇటీవలి కాలంలో మన ఆర్థిక శాఖ కార్యదర్శి గారికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి, ఆర్థిక శాఖా మాత్యుల వారికి కూడా చెప్పాను. బడ్జెట్ రెండు రకాలుగా ఉంటుంది. ఒకటేమో గవర్నమెంట్ బడ్జెట్, రెండవది ప్రైవేట్ ఫ్యామిలీ బడ్జెట్. ఈ రెండింటి మధ్య చాలా స్పష్టమైన తేడా ఉంటుంది. ప్రైవేట్ బడ్జెటేమో వారి బ్యాంక్ బ్యాలెన్స్ మీదనో, వాళ్లకు సంవత్సరం మొత్తం మీద కలిపి వచ్చే ఆదాయం మీదనో ఆధారపడి ఉంటుంది. ఒక రైతుకు పంట పండి పది లక్షలు వస్తే ఏమి చేయాలి. ఈసారి అమ్మాయి పెళ్లి చేయడమా, ఇల్లు కట్టుకోవడమా, లేదూ పిల్లవాడిని మెడిసన్ చదివించడమా, లేదూ ఇంకేమైన ఆభరణాలు కొనుక్కోవడమా... ఇది ప్రైవేట్ బడ్జెట్. వాళ్లయొక్క పర్స్ ఏదైతే ఉంటదో, కిట్టీ, దానిమీద ఆధారపడి వాళ్ల బడ్జెట్ రూపకల్పన జరుగుతది. కానీ, గవర్నమెంట్‌కు వచ్చేసరికి అది తారుమారు అవుతది.

గవర్నమెంట్‌లో మొట్టమొదలు ప్లాన్ ప్రిపేర్ అవుతది. ఈ సంవత్సరం మనం విద్యా రంగం మీద ఎంత ఖర్చు పెట్టాలి, అవసరాలు ఏమి ఉన్నాయి, వైద్య రంగం పరిస్థితి ఏంది, లేదు ఫలాన రంగం ఏంది, ఫలాన రంగం ఏంది, నీటిపారుదల రంగం ఏంది, మంచి ఏంది, చెడ్డ ఏంది అని చెప్పి ఒక ప్లాన్ ప్రిపేర్ అవుతది. As against that plan, నిధుల కూర్పు జరుగతది. ప్రజాస్వామ్య ప్రభుత్వానికి వాస్తవంగా చెప్పాలంటే ఉండే vital powers రెండే రెండు. Government in a democracy can tax anybody. ఆ పన్ను ఎక్కువ వేశారా, తక్కువ వేశారా అది ప్రజా కోర్టులో తీర్పు చెబుతారు ప్రజలు నచ్చకపోతే. Vital powers రెండే రెండు. It can tax anybody or it can arrest anybody. ఈ రెండు అధికారాలు మాత్రమే ఉంటాయి. డెమోక్రసీలో ఉండే గొప్పతనమే అది. ఈ కూర్పులో భాగంగా రాష్ట్రానికి వచ్చేటువంటి పన్నులు, మన దేశంలో ఉన్నటువంటి, మన రాజ్యాంగ విహితమైనటువంటి అరేంజ్‌మెంట్ ప్రకారంగా కొన్ని పన్నులేమో రాష్ట్రాలు వసూలు చేస్తాయి, కొన్ని పన్నులేమో కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది. States share in Central Taxes. అంటే, కేంద్రం కలెక్ట్ చేసిన దాంట్లో తరువాత, Finance Commission Grants. అవి పోనూ పన్నేతర రెవెన్యూ, non tax revenue ఇందాక భట్టి గారు చెప్పారు. అవి పోనూ, ఇంకో వెసులుబాటు ఏమిటంటే, మార్కెట్ బారోయింగ్స్. ఇవన్నీ కలిపి వీటి సమాహారం బడ్జెట్.

భట్టి గారికి నా రిక్వెస్ట్ ఏమిటంటే, మొన్న ఏదో వారు మంచి మాట మాట్లాడినట్లు చూశాను పేపర్లల్లో. నేను హౌజ్‌లో లేను. మన ఊరు-మన బడి మంచి కార్యక్రమం అని వారు అన్నారు. నేను ప్రతిసారీ అంటా ఉంటా. భట్టి విక్రమార్క గారి ప్రేమకు మేము నోచుకోలేదు. ఒక్కటన్నా మంచిమాట మాగురించి చెప్పరని అంటా ఉంటా. ఈసారి వారికి ఎందుకో దయ కలిగింది ఒక మంచి మాట చెప్పినారు. వారు ఇందాక దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలు, స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో జరిగినటువంటి ప్రయత్నాలలో భాగంగా వచ్చిన అనేక గొప్ప, గొప్ప సంస్థలు ఎట్లా నాశనం చేయబడుతున్నాయో, చాలా గట్టిగా వారు చెబుతా ఉంటే, ఈ పక్కనుండి సభ్యులు అంటున్నారు. భట్టిగారు పార్లమెంట్‌లో అయితే బాగుంటుంది, ఈ అంశం పార్లమెంట్‌ది. అందరం కలిసి మన రాష్ట్రం పక్షాన వారిని పార్లమెంట్‌కు పంపాలని మాట్లాడుతున్నారు. ప్రమోషన్ అధ్యక్షా, డిమోషన్ ఏమి లేదు అక్కడ. గట్టిగా వారు మాట్లాడుతుంటే, ఆవేదన వ్యక్తం చేస్తా ఉంటే సభ్యులకు ఇమ్మీడియట్ అభిప్రాయం ఏమి వచ్చిందంటే ఈ సబ్జెక్ట్ అంతా, కేంద్ర ప్రభుత్వం మీద ఉన్న కోపం అంతా మామీద తీస్తే.. అత్తమీద కోపం దుత్తమీద తీసినట్లు, మేము కాదు కదా చేసేది! మన దగ్గర ఉన్నటువంటి ప్రైవేట్ సంస్థల్ని ఎంతో కొంత కాపాడుతూనే, ప్రభుత్వరంగ సంస్థలను కూడా చాలా అద్భుతంగా మనం కాపాడుతున్నాం. మన ఆర్టిసి పరిరక్షణ కావచ్చు. వారు అన్నట్లు సింగరేణి పరిరక్షణ కావచ్చు. మన పరిధిలో ఉండే మేరకి కాపాడుకొంటు వస్తా ఉన్నాం.

ఈ నిధుల కూర్పులో ఈరోజు నేను చెప్పే లెక్క కాదు ఇది. Hand book of Statistics, published by Reserve Bank of India. డజన్ల కొద్ది విషయాల్లో తెలంగాణ రాష్ట్రం కొత్త రాష్ట్రం అయినప్పటికీ అద్భుతాలు సాధిస్తుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చెబుతుంది, ఇది నేను చెప్పడం లేదు. ఏ ఒక్క అంశం, రెండు అంశాలు కాదు. ఆ వివరాలన్నీ ఆర్థిక శాఖ మంత్రి గారు చాలా వివరంగా వారి స్పీచ్‌లో, వారి ఆన్సర్‌లో చెప్పారు. సభలో చాలావరకు అందులో సమాధానాలు వచ్చాయి. నేను ఆ వివరాల్లోకి పోను. కానీ, అప్పులు అని ఏదైతే వారు అన్నారో ఈరోజు ఉన్నటువంటి wisdom of economy లో, ఈరోజు ఉన్నటువంటి economic dynamics లో అది అప్పు కింద పరిగణించరు, దానిని వనరుల సమీకరణ కింద పరిగణిస్తారు. ఇందాకనేను మనవి చేసినట్లుగా వనరులనేటివి రకరకాల పద్ధతుల్లో వస్తాయి. పన్నుల ద్వారా, పన్నేతర ద్వారా అట్లాగే మార్కెట్ బారోయింగ్స్ ద్వారా. ఆ వచ్చేదాంట్లో కూడా ఇంత బ్రహ్మాండమైన మన రాష్ట్రంలో ఒక కఠోరమైనటువంటి క్రమశిక్షణ పాటిస్తున్నాం. కరప్షన్‌ని అణచివేశాం, yes definite గా. గతంలో ఎన్నడూ లేనటువంటి పారదర్శకతను ప్రవేశపెట్టాం.

చిన్న మొత్తం కాదు కదా అధ్యక్షా, రైతుబంధు కింద రైతులకు రూ.50,000కోట్ల పైచిలుకు ఇచ్చాం ఇప్పటికే. తమరిని ఆరోజు నేను లక్ష్మీపుత్రుడు అని అనేవాడిని. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దానిని ప్రారంభించారు. 100% transparency. ఇక్కడ ఆర్థిక శాఖ మంత్రి గారు వేస్తే, ఆర్థిక మంత్రి గారు చెప్పినట్లుగా అక్కడ రైతుల సెల్‌ఫోన్లలో టంగ్, టంగ్, టంగ్ మని మెసేజ్ వస్తుంది. బ్యాంకుల్లో జమ అయిపోతుంది. దఫ్తర్‌కు పోయేది లేదు. దరఖాస్తు పెట్టేది లేదు, ఎవరికి సెల్యూట్ కొట్టేది లేదు, పైరవీ లేదు. మధ్య దళారీలు మాయమైపోయారు. అట్ల అనేక విషయాలల్లో direct benefit transfer ఏదైతే ఉందో, అందులో పారదర్శకత కూడా పెంచగలిగాం. మధ్యలో pilferage తగ్గిపోయింది, leakage కూడా తగ్గిపోయింది. అట్లాంటి అనేక సంస్కారవంతమైనటువంటి ఆర్థిక క్రమశిక్షణను కఠినంగా పాటించడం మూలాన ప్రగతి సాధ్యమైంది.

1.50 మ. మన రాష్ట్రంతో కలిపి మొన్నటివరకు 29 రాష్ట్రాలుండె. కాశ్మీరు యు.టి అయిన తరువాత 28 రాష్ట్రాలు. 28 రాష్ట్రాలలో అప్పులు చేసే క్రమంలో మన రాష్ట్రం ర్యాంకు 25వ స్థానం. పైన ఉన్న 24 రాష్ట్రాలు మనకన్నా చాలా ఎక్కువ అప్పులు చేశాయి. Our debt percentage to our GDP is only 23%. 40 శాతం పైన అప్పులు ఉన్న వాళ్ళు ఉన్నారు, 30 శాతం పైన, 35 శాతం పైన ఉన్నవాళ్ళు ఉన్నారు. కాంగ్రెసుపార్టీ పరిపాలించే రాజస్థాన్ కూడా మనకన్నా ఎక్కువనే ఉంది. పంజాబ్ చాలా ఎక్కువలో ఉంది. ఇతర రాష్ట్రాలు సరేసరి. 25వ స్థానంలో ఉన్నామంటేనే మనం చాలా తక్కువ అప్పులు చేస్తున్నట్టు అర్థం. అప్పుల వల్ల మనకు వచ్చే ప్రమాదం ఏమీ లేదు. దాని గురించి బట్టి విక్రమార్క గారు అస్సలు రంధి పెట్టుకునే అవసరం లేదని నేను మనవి చేస్తున్నాను.

ఇంకొకటి కూడా ఆశించేది ఏంటంటే – ఇది చాలా ఇంపార్టెంట్ ఎకడమిక్ పాయింట్ అధ్యక్షా. బడ్జెట్ మీద చర్చ చేసేటప్పుడు ఒక విషయం మీద తప్పకుండా చర్చ జరగాలి. ఆ స్థాయి మన సభకు రావాలి. మన భారతదేశంలో ఉన్నటువంటి విధానం ప్రకారంగా fiscal policy, ఆర్థికపరమైన అంశాల మీద కంట్రోలు, దేశం యొక్క విత్త విధానాన్ని నిర్ణయించేది కేంద్రప్రభుత్వమే. నిర్ణయించేది, నిర్వహించేది, నియంత్రించేది కూడా కేంద్ర ప్రభుత్వమే. కాబట్టి any State Government in India has to be alike Government of India. It cannot be unlike Government of India. We have to be in the footsteps of Government of India only. కొద్దిమేరకే మనకు స్వేచ్ఛ ఉంటది తప్ప fiscal policy lies with the Government of India. అక్కడ వ్యవహారం గొప్పగా ఉంటే దేశం అంతా గొప్పగా ఉంటుంది. ఆ పరిస్థితులను కూడా రాష్ట్రాల శాసన సభలు సమీక్ష చేయాలి. ఆ పరిణతిని రాష్ట్ర శాసన సభలు సంతరించుకోవాలి. It is very important academic point. మన సభ రికార్డులలో కూడా ఉంటుంది

ఇది. అందుకే నేను చెబుతున్నాను. ఒక సమగ్రమైనటువంటి విశ్లేషణ. అది ఆశిస్తాము అధ్యక్షా. అట్లా జరగట్లేదు. ఉదాహరణకి మార్కెట్ బారోయింగ్స్‌కు సంబంధించి ఒక చట్టం ఉంది FRBM (Fiscal Responsibility & Budget Management). దేశానికి పెద్దగా వ్యవహరించేటువంటి కేంద్రప్రభుత్వం, మరి ఇప్పుడున్న కేంద్రప్రభుత్వం – ఈ నిమిషంలో దేశాన్ని పరిపాలించే ప్రభుత్వం వాళ్ళ పాలసీలో కొన్ని విచిత్రమైన ధోరణులు కనిపిస్తున్నాయి. క్రమశిక్షణ అనేది అంతటా పాటించాలి కదా అధ్యక్షా. ఆంక్షలున్నా, పద్ధతులున్నా ఏదున్నా మొత్తం దేశం యొక్క పరిస్థితిని దృష్టిలో పెట్టుకోవాలి. అది కనపడట్లేదు. ఇప్పుడున్న వాళ్ళ పాలసీ ఏంటంటే – బలమైన కేంద్రం, బలహీనమైన రాష్ట్రాలు. ఇది ఫెడరల్ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించే, అనారోగ్యమైనటువంటి అప్రజాస్వామిక చర్య. భవిష్యత్తులో దేశంలో అనేక సమస్యలకు దారి తీస్తుంది. ఇట్లాగే ఈ పెడదోవ కొనసాగితే It is not desirable. Definitely not desirable. ఎందుకంటే రాజ్యాంగంలోనే మొట్టమొదటి పేజీలలోనే ఉంటుంది. భారతదేశం రాష్ట్రాల సమాఖ్య. ఇది రాజ్యాంగం చెప్పిన మాట. కాబట్టి రాష్ట్రాల ఉనికిని లేకుండా చేస్తాము, రాష్ట్రాలను అణిచిపెడతాము అనేటటువంటి అనేక దుర్మార్గ చర్యలు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం చేపడతావుంది, చేస్తావుంది. ఇంకోమాట కూడా ఇక్కడ చెప్పాలి. కేంద్రం యొక్క performance మనకన్నా బాగా లేదు. మనకన్నా చాలా దిగజారిపోయింది. అందులో అనుమానం కూడా అవసరం లేదు. గణాంకాలు చెపుతున్నాయి. ఇందులో దాచిపెట్టేది, దాచగలిగింది కూడా ఏమీ లేదు. కేంద్రమే వివిధ పద్ధతులలో పార్లమెంటులో economic statistics పెట్టినపుడు సభముందు పెట్టేటువంటి డాక్యుమెంట్లు ఇవి. దాచిపెట్టేవి కాదు. Definitely కేంద్రప్రభుత్వం యొక్క performance మనకన్నా చాలా బ్యాడ్‌గా, చాలా తక్కువ స్థాయిలో ఉంది. మనకు, వాళ్ళకూ చాలా తేడా ఉంది. Per capita income చూసినా, జి.డి.పి చూసినా ఇంకా ఏవిధంగా చూసినా కూడా కేంద్రం యొక్క performance disaster గా ఉంది. It is purely academic subject. గౌరవ సభ్యులకు తెలియాలి. యువ శాసన సభ్యులు చాలా మంది ఉన్నారు. ఆర్.బి.ఐ, కేంద్ర ప్రభుత్వం వెలువరించిన నివేదికల ద్వారా ఈరోజుకు ఉన్న లెక్క వాళ్ళ debt percentage in GDP is 58.5%. అంటే 58.5 శాతం వరకు కేంద్రప్రభుత్వం అప్పులు తీసుకుంటుంది. తీసుకున్నది కూడా. వెరసి ఈరోజు భారతదేశం యొక్క అప్పు రూ.152 లక్షల కోట్లు. రాష్ట్రాలకు ఇచ్చేది 25% మాత్రమే. 25 శాతానికి మించదు. మరి రాష్ట్రాలకు ఇచ్చిన నీతినే కేంద్ర ప్రభుత్వం కూడా పాటించాలి కదా అధ్యక్షా! వాళ్ళ పైన ఇంకెవరూ లేరు కాబట్టి, వాళ్ళని అడిగేవాళ్ళు ఎవరూ లేరు కాబట్టి వాళ్ళేమో ఇష్టం వచ్చినట్టు నిధుల సమీకరణ చేస్తారు, రాష్ట్రాలను మాత్రం తొక్కి పెడతారు. అంతవరకే ఆగి ఉంటే బాగుండేది. ఇప్పుడున్న కేంద్రప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తిని చాలా భయంకరంగా దెబ్బతీస్తా వుంది. ఉదాహరణకు మొన్న నేను మహబూబ్‌నగర్ జిల్లాలో నూతన కలెక్టరు భవనం ప్రారంభం చేయడానికి పోయాను. మన వ్యవసాయ మంత్రిగారు తీసుకువెళ్తే అక్కడకు పోయాను. ఆ సందర్భంలో అక్కడ ఒక రోడ్డు వేయాలని అక్కడ ప్రజలు కోరారు. చిన్న రోడ్డు, పెద్ద గొప్ప రోడ్డు కూడా కాదు. దానికి వందల ఎకరాలు తీసుకునే అవసరం కూడా లేదు. మధ్యలో ఉన్న కొద్దిపాటి అడవి భూమి తీసుకోవాలి. నిన్న మొన్నటివరకు ప్రజల అవసరాల కొరకు ఒక రోడ్డు కానీ, ఒక ఇరిగేషన్ కాలువ కానీ ఏదో ఒక కాలనీ నిర్మాణం కానీ ఏదైనా ప్రజల అవసరాల కొరకు ఐదు హెక్టార్ల వరకు వాడుకునే అవకాశం మనకు ఉంది. ఇప్పుడు ఉన్న కేంద్ర ప్రభుత్వం దాన్ని తగ్గించి, కోత పెట్టి కేవలం ఒక్క హెక్టారు వరకే వాడుకునే అధికారం ఇచ్చింది. ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తదా లేక సమాఖ్య స్ఫూర్తిని పెంపొందిస్తుందా? భారతదేశం రాష్ట్రాల సమాహారం అనే రాజ్యాంగస్ఫూర్తికి ఇది విఘాతం కలిగిస్తదా? లేదా దీనిని సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ప్రతిపక్షం, అధికార పక్షం అనే భేదం లేకుండా, రాష్ట్రాల శాసన సభలు ఇటువంటి విషయాలను ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా జరిగేటువంటి విధానాలను ముక్తకంఠంతో మనందరం కూడా ఖండించాల్సిన అవసరం ఉందని నా అభిప్రాయం అధ్యక్షా. All States in India, all Legislatures in India must

debate on this point because the very spirit of federalism is in danger. చాలా ఘోరమైన పనులు జరుగుతున్నాయి.

అధ్యక్షా, రాష్ట్రాలలో ఆలిండియా అధికారులు పనిచేస్తారు. రాష్ట్రాల పరిధిలో మూడు రకాల ఆలిండియా సర్వీసెస్ అధికారులు ఉంటారు. ఇండియన్ ఫారెన్ సర్వీసులు ఉంటాయి, అది వేరే. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఎఫ్.ఎస్ అధికారులు మన దగ్గర పనిచేస్తారు. వీరు రాష్ట్ర ప్రభుత్వం పాలసీ మేకింగ్‌లో, పొలిటికల్ బ్యూరోక్రసీకి ఇచ్చే గైడెన్సులో చాలా ప్రధాన భూమిక పోషిస్తారు. రాజకీయ ప్రభుత్వాలు మారినా, వారు కంటిన్యూగా సర్వీసులో ఉంటారు కాబట్టి రాష్ట్రం యొక్కస్థితిగతులు చక్కటి పద్ధతిలో పోవడానికి మార్గదర్శకం చేస్తారు. అందుకే దేశం వారికి అంత ఉన్నత స్థాయి డిగ్రీ ఇచ్చి, గౌరవం ఇచ్చింది. వారు ఏ రాష్ట్రంలో ఏ పాలసీ ఉంటుందో, రాష్ట్రం యొక్క అవసరాలు ఏమి ఉంటాయో దానికి అనుగుణంగా వారు పనిచేస్తారు. అందులో మమేకమై పనిచేస్తారు. Once allotted to the cadre, they are part of the State Government. రిటైర్ అయ్యేవరకు ఇక్కడే పనిచేస్తారు. అంటే రాష్ట్రంతోనే వారి జీవితం పూర్తిగా ముడిపడి ఉంటుంది. చాలా మంది అధికారులు చాలా ఎమోషనల్‌గా పనిచేస్తారు. High commitment తో ఉండే వాళ్ళు ఉంటారు. వాళ్ళ విషయంలో కూడా ఈరోజు కేంద్రం రూలు మారుస్తాము. ఏ అధికారి, ఏ రాష్ట్రంలో ఉన్నా సరే ఎప్పుడుపడితే అప్పుడు తిరిగి తీసేసుకుంటాము, పిలిపించుకునే అధికారం మేము పెట్టుకుంటాము, మీ గొంతు కోస్తాము అని రాష్ట్రాలనే అడిగారు, ఇట్లా చేద్దాము అనుకుంటున్నాము మీ అభిప్రాయం ఏంటి అని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలనే అడిగింది అధ్యక్షా. మేమైతే ఇది చాలా దుర్మార్గమైన చర్య మంచిది కాదు అని మేము చాలా బలంగా చెప్పాము. Please drop this idea. It is not correct అని చెప్పాము. ఆలిండియా సర్వీసు అధికారులను కూడా ఒక అభద్రతకు లోను చేసేటువంటి, వారి చెప్పుచేతల్లో పెట్టుకునేటువంటి, ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించేటువంటి తీవ్రమైనటువంటి కథ అధ్యక్షా.

2.00 మ. Budget is a public fund. Definitely it is public fund and politics is much beyond votes and seats. ఎంతసేపు ఓట్లు లెక్కపెట్టుకోవడం, సీట్లు లెక్కపెట్టుకోవడం అది మాత్రమే రాజకీయం కాదు. అంతకే పరిమితం అయితే అది అరాచకం అవుతుంది, రాజకీయం కాదు. It is much beyond seats and votes. కాని దురదృష్టం. ఈ మధ్య చాలా మంది పిగ్మీలు ఇందులో దూరిపోయి, అవగాహనా లేమితో, అసాధారణమైన పెడధోరణులతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి చాలా పెద్ద, భయంకరమైన విఘాతం తెచ్చే పనులు చేస్తున్నారు. వాళ్ల నోళ్లకు మొక్కాలి. అనేకమైన జాడ్యాలు ప్రబలగొట్టి, మంచిగా ఉన్న ఈ దేశంలో విషబీజాలు నాటుతున్నారు. It is not correct at all, not in the country at all. తాత్కాలికంగా కొంతమందికి రాక్షసానందం కలిగించవచ్చు కాని, లాంగ్ రన్‌లో, ప్రపంచానికి మార్గదర్శకంగా ఉంటూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నటువంటి భారత సమాజం యొక్క ఔన్నత్యాన్ని దారుణంగా దెబ్బతీసే చర్య అధ్యక్షా.

నేనొక సందర్భంలో మొన్న మనవి చేయడం జరిగింది. డెఫినెట్లీ ఎవరు ఔనన్నా, కాదన్నా, మన రాష్ట్రం కాకపోయినప్పటికీ, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడాలి. Today in India Bangalore is the silicon valley of Inda. ఐ.టి. రంగంలో. ఎంతమంది అధ్యక్షా? అక్కడ అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మంది ముఖ్యమంత్రులు, అనేక మంది ప్రధాన కార్యదర్శులు, అనేక మంది ఆలిండియా సర్వీసు అధికారులు అనేక దశాబ్దాల పాటు కొనసాగించిన కృషివల్ల అక్కడ సుమారు 30 లక్షల మంది పొట్టపోసుకుంటున్నారు, ఐ.టి.లో. వాళ్ల తరువాత రెండవ స్థానంలో మనం ఉన్నాం ఈ రోజు. ఇండియాలో. మూడు లక్షల కోట్ల పై చిలుకు సాఫ్ట్‌వేర్ ఎగుమతులు బెంగుళూరు నుండి జరిగితే, సుమారు 1.48 లక్షల కోట్ల ఐ.టి. ఎగుమతులు మన హైదరాబాద్ నుండి జరుగుతున్నాయి. చిన్నతనంలో మా స్కూల్ నుండి ఎక్స్‌కర్షన్‌కి బేగంపేట ఎయిర్‌పోర్టుకి వెళితే అధ్యక్షా, మూడు గంటలు నిల్చుంటే ఒక విమానం వచ్చింది.

మూడు గంటలు. Today our Shamshabad Airport handles about 589 aircrafts a day. ఎక్కడ్నుంచి ఎక్కడికి పోయింది? మనం కలకత్తాను, మద్రాసును దాటి 4వ స్థానంలో ఉన్నాం, ఎయిర్ ట్రాఫిక్ విషయంలో. మన హైదరాబాద్ ఎయిర్‌పోర్టు. ఇదంత ఎట్ల సాధ్యమయితది సార్? బెంగుళూరు సిలికాన్ వ్యాలీ అయినా, హైదరాబాద్ సెకండ్ ప్లేస్‌లో ఉన్నా, మన తరువాత పూనె మూడవ స్థానంలో పురోగమిస్తున్నా ఎట్ల సాధ్యమయితది? Hyderabad is also very famous for Pharma industry. దాని కోసం మన ఫార్మా సిటీ పెట్టుకున్నాం.

ప్రపంచ వ్యాప్తంగా ఎంత పెద్ద ఫార్మా కంపెనీ అయినా హైదరాబాద్‌కి వచ్చి, స్టార్ట్ చెయ్యొచ్చు. ఇది ఎట్ల సాధ్యమయితది? ఎట్ల పడితే అట్ల, అంత ఈజీ కాదు. దానికి ఒక ఎకో బిల్డ్ కావాలి. ఒక వాతావరణ కల్పన జరగాలి. అందుకు అవసరమైన టూల్స్, అంటే అందులో పని చేయగలిగే శక్తి, సామర్థ్యం, ఆ స్కిల్స్ ఉన్న వర్క్‌ఫోర్స్ కావాలి. హైదరాబాద్‌లో ఫార్మా ఇండస్ట్రీకి పదివేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాలంటే ఇక్కడ అలాంటి ఎకో ఉంది. అందులో అందరూ పనిచేస్తారు. ఫలానా వాళ్లు పనిచేస్తారు, ఫలానా వాళ్లు చెయ్యరు అని లేదు. బెంగుళూరులో ఐటి ఇండస్ట్రి ఉందన్నా, మన హైదరాబాద్‌లో ఐ.టి. పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నా, ఇక్కడ మన దేశం వాళ్లేకాదు, అనేక దేశాల వాళ్లు పనిచేస్తుంటారు. నేను చెప్పిన 589 ఎయిర్ క్రాఫ్ట్‌లలో అనేక దేశాల వాళ్లు ప్రతి రోజూ వచ్చిపోతుంటారు. వ్యాపార కార్యకలాపాలు జరగాలి కాబట్టి. చిన్నచిన్న మత కలహాలు పెట్టి, ఇంకొక కలహాలు పెట్టి, ప్రజలను విడదీసి, ప్రజలను ఒకళ్లమీద ఒకళ్లను వదిసి తన్నేస్తే, బెంగుళూరులో విమానంలో దిగితే అక్కడ కర్ఫ్యూ ఉంటదట, హిజాబ్ పంచాయతీ అట. బట్టలంటే ప్రజలు తొడుక్కునే ఆహార్యం. ఒకాయన కోటు వేసుకుంటాడు, ఒకాయన పంచె కట్టుకుంటాడు. ఒకాయన షేర్వాణి వేసుకుంటాడు. దానితో గవర్నమెంటుకి ఏం సంబంధం అధ్యక్షా నాకు అర్థం కాదు? అదొక అంశం లాగా చిత్రీకరించి, ఇంత సంకుచితమైన విధానంలో వ్యవహారం చేస్తే, ఈ దేశం ఎక్కడికి పోతుంది? ఏం జరుగుతుంది? what will happen? హైదరాబాద్‌లో బాగుంటుందట వాతావరణం. అక్కడ ఫార్మా పరిశ్రమ పెట్టుకోవచ్చు, పౌల్ట్రీ ఇండస్ట్రీ పెట్టుకోవచ్చు, అక్కడ ఐటి పరిశ్రమ పెట్టుకోవచ్చు అంటే ఎవడన్నా వస్తాడు కాని, ఎయిర్‌పోర్టులో దిగంగానే వాళ్లు ధామ్మని కత్తులు పెట్టి పొడుచుకుంటారట, 144 సెక్షన్ ఉంటదట అంటే ఎవరొస్తారు? ఈ బిల్డ్ అయినటువంటి ఈ ఎకో ఏదయితే ఉందో ఇది ధ్వంసమయితే, లక్షలాది యువకుల భవిష్యత్తు అగమ్యగోచరమవుతుంది అధ్యక్షా ఈ దేశంలో. కాబోతా ఉన్నది ఈ దేశంలో. I am very sorry to say. With all the pain I am telling this. ఇది పూర్తి స్థాయిలో పెడధోరణి. ఏ రకంగా కూడా ఈ దేశానికి ఇది మంచిది కాదు. ఎవరికీ కూడా మంచిది కాదు. ఎక్కడెక్కడోళ్లో వస్తారు అధ్యక్షా, హైదరాబాద్ వస్తే ఏదో ఒక పని దొరుకుతుంది, పొట్టపోసుకుని ఉండొచ్చు అనే నమ్మకం. ఆశతో ఇక్కడికి వస్తారు.

ఇవ్వాళ 11 రాష్ట్రాల వాళ్లు మన దగ్గర పొట్ట పోసుకుంటున్నారు. అనేక రకాల పనులు. రియల్ ఎస్టేట్, హౌస్ బిల్డింగ్ ఇండస్ట్రీలో కావచ్చు, మన ఫార్మా సిటీలో కావచ్చు, ఫార్మా కంపెనీల్లో కావచ్చు, ఐటి కంపెనీల్లో కావచ్చు, దేశం నలుమూలల్నుంచి వస్తారు. విదేశాల నుండి వస్తారు. ఈ ఎకో బిల్డ్ అయ్యేటటువంటి వాతావరణం ఎంతవరకు మంచిది? దయచేసి ఈ దేశ యువత, ఈ రాష్ట్ర యువత ఈ విషయంలో, ఈ ఉన్మాదుల చర్యలు ఎక్కడికి తీసుకుపోతాయి ఈ దేశాన్ని? ఎంతవరకు ఇది సమంజసం? ఎన్నో దశాబ్దాల తరబడి, అనేక మంది శ్రమ మీద, అనేక వ్యయ ప్రయాసల కోర్చి, నిర్మితమైన ఈ వాతావరణం కలుషితం చేస్తే ఏం జరగబోతుంది ఈ దేశానికి? దీని మీద కూడా తీవ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. Yes, I say I would like to be on record. మన కంటే ఆర్థిక నిర్వహణలో దేశం పరిస్థితి చాలా దారుణంగా ఉంది.

సింపుల్ మాట అధ్యక్షా. 2014లో అప్పుడు యుపిఎ గవర్నమెంటు ఉండేది. ఆ ప్రభుత్వం మీద నానారకాల నిందలు మోపి, రకరకాల వ్యాఖ్యానాలు ప్రచారం చేసి, ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దేశ ప్రజల

పరిస్థితి ఏమైపోయిందంటే అన్నవస్త్రానికి పోతే, ఉన్న వస్త్రం పోయిందట. వాళ్ల పర్మార్మెన్సే బాగాలేదని వీళ్లకు ఓట్లేశారు అధ్యక్షా. మొత్తం దేశం క్రాష్ అయిపోయింది. Yes. యుపిఏ పీరియడ్‌లో ఉన్న పరిస్థితి కంటే దిగజారిపోయింది. ఇది నా కవిత్వం కాదు, కేంద్రం ఇచ్చే గణాంకాలు. ఆరోజు గ్రోత్ 8 పర్సెంట్ ఉంటే, ఈ రోజు 6 పర్సెంటుకి పడిపోయింది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో నిన్న కాకమొన్న చెప్పిన లెక్క ఇది. ఇప్పుడు పార్లమెంట్ సెషన్ జరుగుతా ఉంది.

ఆర్థిక పరిస్థితి దిగజారడానికి సాకు కరోనా కాదు అధ్యక్షా. Much before Carona Pandemic the decline in the financial progress of the country has taken place. It's a fact. అంటే ఎట్లుంటదంటే అధ్యక్షా, ఇవ్వాళ మన జీఎస్‌డిపి పెరుగుదల నమోదు చేసింది. Today our GSDP has grown. From where to where? నాలుగున్నర, ఐదు లక్షల కోట్ల నుండి పదకొండున్నర లక్షల కోట్లకు మనం పెరిగినాము అధ్యక్షా. It is a very good rise.

2.10 మ. At the same time అర్థం చేసుకుంటే అర్థమవుతుంది. తేడా ఏవిధంగా ఉంటుందంటే, తెలంగాణ పెర్‌ఫార్మ్ చేసిన స్థాయిలో కేంద్రం పెర్‌ఫార్మ్ చేసి ఉంటే బాగుండేది. సింపుల్ అర్థమెటిక్స్, ఇందులో పెద్ద అంకెల గారడి కూడా లేదు. ఇది చాలా సింపుల్ అర్థమెటిక్స్. మన జిడిపి, జిఎస్‌డిపి తెలంగాణ స్థాయిలో కేంద్రం పని చేసి ఉంటే పదకొండున్నర లక్షల కోట్ల రూపాయలు కాదు, 14.3 లక్షల కోట్ల రూపాయలు ఉండాలి. కానీ పదకొండున్నర లక్షల కోట్ల రూపాయల వద్ద ఆగిపోయాము. కారణమేమిటంటే మన రాష్ట్రం చేసిన స్థాయిలో కేంద్రం పెర్ఫార్మెన్స్ లేదు కాబట్టి మనకు కూడా సంపద సమకూరాలంటే రాష్ట్రంతోపాటు సైమల్టేనియస్‌గా కేంద్రం కూడా బాగా పెర్ఫార్మ్ చేయాలి. కానీ అక్కడ ఆ విధంగా చేయడం లేదు. రాష్ట్రం ఐదు లక్షల కోట్ల రూపాయల నుంచి 11.55లక్షల కోట్ల రూపాయలకు పెరగడం జరిగింది. ప్రతి సంవత్సరం లక్ష కోట్ల సంపదనలు మనం పెంచుకుంటుపోతున్నాము. ఇదే సమయంలో, ఏడు సంవత్సరాల కాలంలో దేశం యొక్క జిడిపి 124లక్షల కోట్ల రూపాయల నుంచి 236లక్షల కోట్లకు పెరిగింది. అంటే భారతదేశం వృద్ధి రేటు కంటే తెలంగాణ రాష్ట్ర వృద్ధి రేటు 38.7శాతం ఎక్కువ. 38.7శాతం కేంద్ర ప్రభుత్వ పర్ఫార్మెన్స్ కంటే మన పర్ఫెన్‌టేజ్ ఎక్కువగా ఉన్నదనే విషయం నేను చెప్పడం లేదు ఇది కేంద్రం చెప్పిన లెక్క, అంటే కేంద్రం ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాల వల్ల మరో మూడు లక్షల కోట్ల రూపాయల సంపద మనకు సమకూరాల్సింది కూరకుండా పోయింది. It' is a fact on record. మరో పక్క five trillion dollar economy అని భ్రమలు చూపెడుతున్నారు. when it becomes possible, God only knows. Five trillion dollar economyలో ఇటీవల పార్లమెంటులో కేంద్రం వెలువరించిన లెక్కల ప్రకారం 3.1 trillion dollar వరకే ఉన్నాము. భవిష్యత్తులో వాళ్లు చెప్పిన five trillion dollars by 2025 కి పోవాలంటే ప్రతి సంవత్సరం నిరంతరంగా 16శాతం మినిమమ్ గ్రోత్ ఉండాలి. As I just mentioned sir, the growth rate is at 6% only. With mere 6% growth of our GDP, can the country reach the five trillion dollar economy? It is a dream, this will definitely remain Eastman colour dream. It will never become a reality. What does it mean and how it reflects on our State? పబ్లిక్ ఫండ్ గురించి నేను ఇందాక చెప్పాను. నేను ఊరికే బాధ్యతరహితంగా చెప్పలేదు. కేంద్రానికి ట్యాక్స్ వస్తే మనకు డెవల్యూషన్ వస్తుంది. మన వాటా పెరుగుతుంది. మన రాష్ట్రమే కాదు అన్ని రాష్ట్రాలకు పెరుగుతుంది. కేంద్రం ఎంత గొప్పగా ఉంటే మనం కూడా అంతగొప్పగా ఉంటాము.

యజమాని బాధ్యత వహించి ఆర్థిక వ్యవస్థనంతా నిర్వహించి నియంత్రించే కేంద్రప్రభుత్వం చక్కదనంగా లేకపోతే మనం కూడా అందవికారమైపోతాము. It is reflecting very clearly. ఇప్పుడు చెప్పిన లెక్కలన్నీ కేంద్రప్రభుత్వం చెప్పినవే ఏఒక్క లెక్క కూడా మేము చెప్పినవి కాదు. ఇవన్నీ కూడా ఆర్‌బిఐ యొక్క హ్యాండ్‌బుక్‌లో ఉంటాయి. RBI Statistical అనే ఒక హ్యాండ్ బుక్‌ను ఈ మధ్యనే వాళ్లు వెలువరించారు. సభ్యులు సైట్‌లోకి వెళ్లి ఆర్‌బిఐ

అని ఎవరు కొట్టినా ఈ అంకెలన్నింటిని చూసుకోవచ్చు. ఈ రకమైన పరిణామం అక్కడ జరుగుతున్నది. దాని రిఫ్లెక్షన్ మన రాష్ట్రం మీద కూడా పడుతున్నది. Definitely we are putting to loss. అలాగే రాజకీయాలు కూడా పెడదోరణపడుతున్నాయి. ఇంకొక తమాషా ఏమంటే, ఎఫ్ఆర్బిఎమ్ ఇస్తారు సంతోషం. గతంలో కాంగ్రెస్, జనతాపార్టీలు అధికారంలోకి వచ్చాయి, మధ్యలో ప్రాంతీయ పార్టీల కూటములు వంటి అనేక ప్రభుత్వాలు వచ్చాయి. ఇప్పుడున్న భారతీయ జనతాపార్టీ కూడా వాజ్‌పేయిగారి ఆధ్వర్యంలో వచ్చింది. అప్పుడు కూడా పెట్టనివిధంగా ఇప్పుడు దుర్మార్గమైన ఆంక్షలు పెడుతున్నారు. వాళ్లు ఎఫ్ఆర్బిఎమ్‌ను 6.9శాతం పెట్టుకుని రాష్ట్రాలకు 4 శాతం ఇస్తామని అంటారు. అందులో కూడా పాయింట్ 5 శాతానికి ఆంక్షలు పెట్టారు. Sugar coated tablet లాగా మేము అనుకున్నది మీరు అమలు చేస్తే మీకు ఆ పాయింట్ 5శాతం ఇస్తాము లేకపోతే ఇవ్వమని రీఫార్మ్స్ తెస్తారు. అది కూడా పవర్ రీఫార్మ్స్ లింకే. వారు ఇచ్చే నాలుగుశాతమైనా కరెక్టుగా ఇస్తారంటే ఇవ్వరు. Only 3.5% మాత్రమే రాష్ట్రాలకు ఇప్పుడున్నది. ఎవరైతే వాళ్లు చెప్పిన ఎలక్ట్రికల్ రీఫార్మ్స్ ఇంప్లిమెంట్ చేస్తారో మిగిలిన పాయింట్ 5శాతం ఇస్తాము లేకపోతే ఇవ్వమని అంటున్నారు. పాయింట్ 5 శాతం అంటే సుమారు 5 వేల కోట్ల రూపాయలకు సమానం. ఎలక్ట్రికల్ రీఫార్మ్స్‌ను మనం ఇంప్లిమెంట్ చేయకపోతే పాయింట్ 5శాతం ఇవ్వరు. ఆ రీఫార్మ్స్ చాలా దారుణంగా ఉంటాయి. ఎంత ఘోరమంటే ఆ రీఫార్మ్ పేరున చెప్పబడే ఒక విచిత్రమైన విన్యాసం.. renewable energy తప్పకుండా వాడాలి. సంతోషం, మంచిదే. గ్లోబల్ వార్మింగ్ జరుగుతున్నది. రేడియేషన్ తగ్గాలి ఈ విషయం అందరికి తెలుసు. ఆ వంకతో ఎవరో మా తాబేదారులు పెడతారు, మీదగ్గర renewable energy ఉన్నా అంటే మన నాగార్జునసాగర్‌లో, శ్రీశైలంలో మన పవర్ హౌజ్‌ల ద్వారా హైడల్ పవర్ ఉన్నా దానిని బంద్ చేసి వాళ్లు పెట్టింది కొనకపోతే ఫైన్ విధిస్తారు. ఈ విధంగా రీఫార్మ్స్ తీసుకొచ్చారు. మీది గ్రీన్ పవర్‌కాదు. మేము పెట్టేదే గ్రీన్ పవర్, మా తాబేదారులు పెట్టిందే తీసుకోవాలని చెబుతారు. ఈ విషయాలను బాధపడి చెప్పాల్సి వస్తున్నది. ఎవర్ని విమర్శ చేయడానికికాదు. పరిస్థితి సమీక్ష. It is a review on the current affairs.

తెలంగాణలో గతంలో వ్యవసాయరంగం దెబ్బతిన్నది, కుదేలైపోయింది. మన రాష్ట్ర రైతాంగం అంతా దురదృష్ట వశాత్తు కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అప్పులపాలయ్యారు. ఏదైనా చేసి మొండిపట్టుపట్టి వెంబడపడి దాన్ని స్థిరీకరించాలని, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయిపోయింది కాబట్టి వ్యవసాయదారులు వాళ్లను ఆశ్రయించుకొని ఉండే వృత్తి పనులు దెబ్బతిన్నాయి కాబట్టి అవి రివైవ్ కావాలని కఠినమైన, స్థిరమైన పాలసీని తమరు వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించారు. మెకనైజేషన్ పెంచడం కానీ, రైతులకు నేరుగా పెట్టబడి ఇవ్వడం వంటివి కానీ ఈ ప్రపంచానికే తెలంగాణ బాట చూపించింది. ఇది నేను చెప్పడం లేదు UNDP నే చెప్పింది. ఇంత బ్యూటిఫుల్ స్కీమ్ ఎక్కడ కూడా లేదని UNO లో ప్రసంశించారు. Famous Agro-economist of India Professor Ashok Gulati, he went on record saying that the system adopted by the Government of Telangana is very good. It is on record. ఆ విధంగా రెండు పంటలకు కలిపి ఎకరానికి పదివేల రూపాయలు పెట్టుబడి ఇస్తున్నాము. ఫ్రీగా నీటిని ఇస్తున్నాము. ఇండియాలో ఏ ఒక్క రాష్ట్రం ఇవ్వడం లేదు వాటర్ సెస్ కలెక్ట్ చేస్తున్నారు. సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డిగారు వారి నియోజకవర్గానికి తీసుకెళ్లారు. అప్పుడు ధర్మారెడ్డి అనే కలెక్టర్ అక్కడ ఉండేవారు. సార్, వాటర్ సెస్ బకాయిలు ఉన్నాయి వాళ్లు కట్టరు మనం తీసుకోము. మీరేమో సెస్‌ను ఎత్తివేద్దామనే ఆలోచనలో ఉన్నారని తెలిసిందని ,ఆ బకాయిలు కూడా దయచేసి మాఫీ చేయండని కలెక్టర్ చెబితే వెంటనే పరిశీలన చేసి ఆర్థికశాఖ సెక్రటరీగారిని రెక్వెస్ట్ చేసి మాట్లాడి కొన్ని వందల కోట్ల

రూపాయలు ఉన్న పాతబకాయిలను రద్దు చేసి there is a no water cess in the State of Telangana.

2.20 ప.మ. There is no power charge. 24 hours free supply is being given to the farmers. మాకు ఏమి పట్టుకోరాకనా, వసూలు చేయరాకనా? చిన్నాభిన్నమైపోయి చితికిపోయిన తెలంగాణ రైతుల బతుకులు స్థిరపడాలి, మళ్లీ మొఖం తెలివి రావాలి, ఒక దరికి రావాలి అని ఒక స్థిరమైన పాలసీ తీసుకొని ప్రయత్నం చేస్తున్నాం. కొంత దరికి వచ్చింది. హైదారాబాద్ నుండి ఐటి ఉద్యోగులు కూడా వెళ్లి ఇవ్వాళ ఊర్లల్లో ఇళ్లు కట్టుకొని మళ్లీ వ్యవసాయం మొదలు పెట్టారు. ఆ దెబ్బతో తెలంగాణలో బ్రహ్మాండంగా భూముల రేట్లు పెరిగిపోయాయి. ఎక్కడికి పోయినా ఎకరం రూ.20 లక్షలు, రూ.25 లక్షల లోపున భూమి దొరికే ప్రశ్నే లేదు. జర రోడ్డు పక్కకి ఉంటే రూ.50లక్షలు. స్టేట్ హైవే పక్కకు ఉంటే కోటిన్నర, రూ.2 కోట్లు. ఇక వాళ్లకు మొక్కాలి. పెరిగిపోయినవి. Distress sales లేవు. ఈరోజు భూమి కావాలని అడిగితే రూ.30 లక్షలు ఉంటే కూడా నేను రూ.40 లక్షలకు ఇస్తాను అని అంటున్నాడు.

ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి మనం దాదాపు లక్ష కోట్లు ఖర్చు పెట్టి తెచ్చినా ఫ్రీ వాటర్ సప్లై ఇస్తున్నాం. కొడవెల్లి వాగులో నీళ్లు వదలాలని, హల్దీ వాగులో నీళ్లు వదలాలని అంటున్నారని మొన్న హరీష్ రావు గారు చెప్పారు. చెక్‌డ్యాములు కట్టినాం కాబట్టి ఆశపడి ప్రజలు అడుగుతారు. పంటలు ఎండిపోవద్దని అడుగుతారు. ఈ విధంగా ప్రయత్నాలు చేస్తున్నాం. మిత్రులు మా శ్రీధర్‌బాబు గారు చెబుతారు. చిన్న కాళేశ్వరం పని, గతంలో దానికి ఏమి అలకేషన్ లేదు, దానిమీద ఆంధ్రా వాళ్లు అబ్జెక్షన్ పెట్టారని అన్నారు. I congratulate Mr. Sridharbabu. ఈ మధ్యనే దానికి సిడబ్ల్యుసి క్లియరెన్స్ కూడా వచ్చింది. అది అప్రూవ్ అయిపోయింది. ఎందుకోసం ఇదంతా ప్రయత్నం చేస్తున్నాం. తెలంగాణకు నీళ్లు రావాలి. నీళ్లు క్రింద ఉన్నాయి, మన భూభాగం పైన ఉన్నది. కచ్చితంగా లిఫ్ట్ చేయవలసిందే. చిన్న కాళేశ్వరమైనా, పెద్ద కాళేశ్వరమైనా, పాలమూరు అయినా, సీతారామ అయినా ఇంకోటైనా మల్టీ స్టేజ్ లిఫ్ట్ చేసుకొని, ఒక్కొక్క స్టేజ్‌లో కొన్ని లక్షల ఎకరాలు పారించుకుంటూ వస్తాం. ఇప్పుడిప్పుడు కొద్దిగా తెలంగాణ రైతుల్లో నవ్వు మొఖాలు వస్తున్నాయి.

ఇండియాలో ఏ రాష్ట్రం కూడా కల్తీ విత్తనాల మీద పి.డి. యాక్టు పెట్టలేదు. కల్తీ విత్తనాల మీద పి.డి. యాక్టు తెచ్చిన one and only State తెలంగాణ స్టేట్. నేను వ్యవసాయ శాఖ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. భట్టిగారు అన్నట్లు ఇంకా ఎక్కడో ఒకటో అరో ఉంటే ఖచ్చితంగా ఆ దుర్మార్గులను ఉక్కుపాదంతో వ్యవహరించండి. కఠినమైన చర్యలు తీసుకోమని కోరుతున్నాను. తప్పకుండా మంచి సూచన. అది నివారించాల్సిందే. సమూలంగా నిర్మూలించాల్సిందే. ఆ అవసరముంది. అందులో భాగంగానే ఈ వ్యవసాయ స్థిరీకరణ జరగాలి అనే దాంట్లో భాగంగా ఉచిత కరెంటు ఇస్తున్నాం. రైతులు రాత్రివేళ పొలాలకు వెళ్లి నీళ్లు పెట్టలేము అంటే, సరే అని 24 గంటల కరెంటు ఇస్తున్నాం. ఆనందంగా ఈరోజు పొద్దున పూటనే పంటలు పండిస్తున్నారు. చాలా సంతోషం. ఈ ఎఫ్ఆర్‌బిఎంలో పాయింట్ 5 పర్సెంట్ పెంపును మీరు మీటర్లు పెడితేనే ఇస్తామని అంటే, నేను చచ్చినా సరే పెట్టను అని చెప్పాను. అంటే ఏమయితది అధ్యక్షా ఇప్పుడు, ఐదేళ్లకు పెట్టిన ఆంక్ష అది. కేంద్రం అవలంబించే దుర్మార్గమైన పాలసీ వల్ల తెలంగాణ రూ.25,000 (5 years x 5000) కోట్లు నష్టపోతుంది. This is the reality. This is a fact. This is what is happening. బయట చాలా మాట్లాడుతారు. ఇది మంచి పద్ధతి అయితే జరుగుతలేదు.

GDP 8 శాతం నుండి 6 శాతానికి పడిపోయింది. 5 లక్షల పైచిలుకు సంస్థలు, పరిశ్రమలు మూతబడ్డాయి. నిరుద్యోగిత రేటు యుపిఏ ప్రభుత్వం కంటే చాలా దారుణంగా పడిపోయింది. యుపిఏ ఉన్నప్పుడు కేవలం 4.7 శాతం ఉండేది, ఇప్పుడు అది 7.11 శాతానికి పోయింది. Hunger Indexలో దేశం ఆగమైపోయింది. ఇవన్నీ నేను చెప్పడం లేదు అధ్యక్షా, UNDP (United Nations Development Programme), వరల్డ్ బ్యాంకు, రిజర్వ్ బ్యాంకు ఇచ్చినఫిగర్స్. Hunger Indexలో మనస్థానం 101.

పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్ కన్నా కింద ఉన్నాం. ఆకలి రాజ్యమయితా ఉంది. ఇండివిడ్యువల్ రైట్స్, ప్రజల యొక్క హక్కుల పరిరక్షణలో ఇండియా ర్యాంకు 85 నుండి 119కి పోయింది. Human Development Index లో 80 నుండి 131వ స్థానానికి పోయింది. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో 56 నుంచి 93కి పోయింది. ఇవన్నీ UNDP, వరల్డ్ బ్యాంకు ప్రపంచ స్థాయి సంస్థలు వెలువరించిన అంకెలు. నా ఫిగర్స్ కావు. ఈ సక్కదనం ఉంటే, భట్టి విక్రమార్క గారు నా మీద పడితే నేను ఏమి చేయాలి అధ్యక్షా? నేను వారిని ఏమి అంటలేను. వంద శాతం తమరు చెప్పింది కరెక్టు. దీంట్లో చాలా బ్రహ్మాండంగా పెరిగింది. దాంట్లో బాజాప్తా చెబుతున్నారు. కనీసం కొంత పద్ధతిగానైనా మునుపు చెప్పేది ఇప్పుడు అట్లా కాదు. దేశంలో భయంకరంగా పెంచబడుతుంది ఏంది అధ్యక్షా? ఇవన్నేమో కిందికి పోయాయి. కోటానుకోట్ల మంది పేదరికంలోకి పోయారు. అన్‌ఎంప్లాయిమెంట్ రేటు పెరిగింది, జిడిపి తగ్గిపోయింది, పరిశ్రమలు మూతపడ్డాయి. ఆత్మనిర్భర్ అని చెబితే, ఆత్మ లేదు నిర్భర్ లేదు. దేశం ఆత్మనిబ్బరాన్ని కోల్పోతుంది. These are all facts. పెరిగింది ఏమైనా ఉందంటే, మత పిచ్చి పెంచుతున్నారు. ఆ మత పిచ్చి, ఆ కారుచిచ్చు ఈ దేశాన్ని దహించి వేస్తుంది. నేను ఈ దేశ యువతకు, ఈ దేశంలో ఉన్న బుద్ధి జీవులకు, మేధావులకు అప్పీళ్లు చేస్తున్నాను, ఇది మంచిది కాదు. ఏ రకంగా చూసినా, ఏ కోణంలో చూసినా మంచిది కాదు. దేశంలో నెలకొల్పబడ్డ వాతావరణం దశాబ్దాల తరబడి కొనసాగిన కృషి, కుప్ప కూలుతుంది, యువతకు ఉద్యోగ అవకాశాలు పోతాయి. చాలా దారుణమైన పరిస్థితి వస్తుంది.

ఇప్పుడు ఏమి జరుగుతుంది అధ్యక్షా? Right now, 20 వేల పైచిలుకు భారతీయ పిల్లలు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయారు. కళ్ల ముందర కనబడుతున్నారు, సత్యం అధ్యక్షా. అందులో మన తెలంగాణ పిల్లలు 740 పైచిలుకు ఉన్నారు. వీళ్లంతా ఎందుకు పోయారయ్యా అంటే, ఎంబిబిఎస్ చదువుకోవడానికి పోయారు సార్. అక్కడ రూ.20 లక్షలు, రూ.25 లక్షల్లో అయిపోతుంది, ఇక్కడ కోటి రూపాయలు అడుగుతున్నారు, costly ఉన్నది. పేద పిల్లలు ఇక్కడ భరించలేని వాళ్లు పాపం చదువుకుంటామని అక్కడికి పోయారు. ఎందుకు పోయారంటే, ఇక్కడ దిక్కు లేదు కాబట్టి పోయారు. అవకాశం లేదు కాబట్టి పోయారు. ఏమి చేయాలి? అక్కడ యుద్ధం ఇంకా సమసి పోలేదు, అది ఏమయితదో తెలియదు. ఎవరి పిల్లల్ని వాళ్లు తెచ్చుకోవాలి. ఎవరి బాధ వాళ్లకి ఉంటుంది కదా అధ్యక్షా. మన రాష్ట్రం నుంచి నేను చీఫ్ సెక్రటరీ గారికి, ఫైనాన్స్ సెక్రటరీ గారికి చెబితే మన ఢిల్లీ రెసిడెంట్ కమీషనర్ వాళ్లను యాక్టివేట్ చేసి ఒక 740 పైచిలుకు మన తెలంగాణ పిల్లల్లో, కింద, మీద పడి ఇప్పటి వరకు ఒక 710 మంది పిల్లలను మనం టికెట్లు భరించి తెచ్చినాం. ఇప్పుడు వాళ్ల భవిష్యత్తు ఏంది? వాళ్ల చదువు డిస్ కంటిన్యూ కావాలా? ఆగిపోవాలా? తిరిగి ఉక్రెయిన్ పోయే పరిస్థితులున్నాయా? ఏమి జరగాలి? తెలంగాణ ప్రభుత్వంగా నేను ప్రకటిస్తున్నాను. మేము భారత ప్రభుత్వానికి వెంటనే రాస్తాము. వాళ్ల చదువులకు ఎంత ఖర్చయినా మేము భరించి ఇక్కడ చదివిస్తాము. వాళ్లు డిస్‌కంటిన్యూ కాకుండా, భవిష్యత్తు దెబ్బ తినకుండా... చీఫ్ సెక్రటరీ గారు ఇక్కడే ఉన్నారు, ఆరోగ్య శాఖ మంత్రి గారు ఉన్నారు, నేను మనవి చేస్తున్నాను, వెంటనే రాయండి. Please write to the Government of India immediately. We are ready. ఈ రకంగా పరిస్థితులున్నాయి. పాపం, బెంగళూరుకి చెందిన నవీన్ అనే ఒక పిల్లవాడు చనిపోయాడు. వాళ్ల తల్లిదండ్రులు ఏడుస్తూ ఉంటే, తిన్నది అరగక పోయారు అని మాట్లాడుతారు కేంద్ర మంత్రులు. తిన్నది అరగక ఉక్రెయిన్‌కి పోతారా అధ్యక్షా. అరె, గరీబోల్లు, ఇక్కడ దిక్కు లేక చదువుకుంటానికి పోయారు. వాళ్ల మీద మాట్లాడవలసిన పద్ధతి ఇదేనా? దీనిమీద మాట్లాడితే మీరు దేశ ద్రోహులు అని అంటున్నారు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా. ఇటువంటి పెడధోరణులు ఇవి ఎక్కడికి దారితీస్తాయి, దయచేసి ఆలోచించండి. నేను తమరికి, తమరి ద్వారా గౌరవ సభ్యులకు, సభ ద్వారా ప్రజానీకానికి కూడా మనవి చేస్తున్నాను. This is not at all desirable scenario, not at all. ఏ రకంగా కూడా వాంఛనీయం కాదు. ఇది ఇట్లే కొనసాగితే దేశానికి చాలా ప్రమాదం వస్తుంది.

ఉన్న ఉపాధి పోతుంది, ఉద్యోగాలు పోతాయి, అవకాశాలు పోతాయి. పెట్టుబడులు రావు. ఒక భయానకమైన పరిస్థితి వస్తుంది. Definitely. ఒక పక్క వస్తూనే ఉన్నాయి. దేశంలో ఏమి పెరుగుతుంది అధ్యక్షా, మతోన్మాదం, మూకదాడులు. మేము నలుగురం ఎక్కువగా ఉన్నామని ఇద్దరు ఉన్నవాళ్లను మీదపడి కొట్టడమేనా? అది ధర్మమయితదా? పద్ధతా? దేశాన్ని నడిపే విధానమా? ఈ విధంగా జరుగుతా ఉంది.

2.30 మ. అధ్యక్షా, ఎందుకు ఇదంతా మనవి చేయాల్సి వస్తోందంటే, ఇంతకు ముందే గౌరవ సభ్యులు ఆరూరి రమేష్‌గారు చెప్పారు. తెలంగాణ వచ్చుడు వచ్చుడే దెబ్బకొట్టి మా ఏడు మండలాలను గుంజుకున్నారు, మా సీలేరు పవర్ ప్లాంట్ గుంజుకున్నారు, మాకు అన్యాయం చేశారనే మాట వచ్చింది. ఉన్న సింగరేణిని కూడా ఇప్పుడు ఖతం పట్టే ప్రయత్నం చేస్తున్నారు. సభ్యులు శ్రీ భట్టిగారు కూడా ఆవేదన వెలిబుచ్చారు. మొత్తం ప్రతికూలమే. సెంట్రల్ గ్రాంట్ మనకు బడ్జెట్ ఎస్టిమేట్స్ లక్షా అరవై వేల కోట్లు ఉంటే వచ్చింది డెబ్భై వేల కోట్ల రూపాయలు మాత్రమే వచ్చిందని గౌరవ సభ్యులు అక్బరుద్దీన్‌గారు చెప్పారు. సెంట్రల్ గ్రాంట్స్ రావడం లేదు. కట్ చేస్తున్నారు. పూర్తి వ్యతిరేకమైనటువంటి, వివక్షపూరితమైన ప్రతికూలమైన పరిస్థితులు.

అధ్యక్షా, మేక్ ఇన్ ఇండియా అంటే అదెక్కడికి పోయిందో, చాలా దారుణమైన పరిస్థితి. ఇటువంటి ప్రతికూల పరిస్థితులలో కూడా, కరోనా ప్యాండమిక్ ఎఫెక్ట్ అయినా కూడా తెలంగాణ బెటర్‌గా పెర్‌ఫార్మ్ చేసింది. నేను గర్వంగా మనవి చేస్తున్నాను. మన సంపద పెంచుకుంటున్నాము, కన్సిస్టెంట్ గ్రోత్ ఉంది. మైనస్‌లో పోకుండా కాపాడుకుంటున్నాము. మన ఉద్యోగులకు కడుపు నిండా జీతాలు ఇచ్చుకుంటున్నాము. చిన్న ఉద్యోగుల గురించి గత ప్రభుత్వాలు పట్టించుకునేవాళ్లు కాదు. మొన్న 30 శాతం పిఆర్‌సి ఇస్తే వీళ్లు వాళ్లు అనకుండా కింద ఉన్న చిన్న చిన్న ఉద్యోగులకు కూడా 30శాతం పిఆర్‌సి ఇచ్చాము. సెర్ప్‌లో పని చేసే నాలుగువేల మంది ఉన్నారని మంత్రిగారు చెబుతున్నారు. సెర్ప్ అనేది సొసైటి అందులో పనిచేసే వారు ప్రభుత్వ ఉద్యోగులు కాదు. అయినప్పటికీ కూడా మహిళా సంఘాలలో అవేర్‌నెస్ పెంచడానికి, ఆర్గనైజింగ్ కెపాసిటి పెంచడానికి వారు విశేషమైన కృషి చేస్తున్నారు, మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. నాలుగువేల మంది పై చిలుకు ఉన్న సెర్ప్ ఉద్యోగులకు కూడా ప్రభుత్వ ఉద్యోగస్తులతో సమానమైన వేతనం ఇస్తాము. కచ్చితంగా ఇస్తాము. గతంలో మాట ఇచ్చి ఉన్నాము. వారికి కూడా ఇస్తాము. ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉపాధి హామి పథకంలో పని చేస్తారు. వారు ఉద్యోగస్తులు కారు. కానీ ఒక భ్రమలో సమ్మెకు పోయారు. వద్దని పంచాయతీరాజ్ మంత్రిగారు, సంబంధిత శాఖాధికారులు ఎంత చెప్పినా వినకుండా సమ్మెకు పోయారు. ఇప్పుడు మాది తప్పయ్యింది సార్ అని అక్కడ ఇక్కడ తిరుగుతున్నారు. వారి మీద మాకు కోపం ఎందుకు ఉండాలి. ఇంత గొప్ప వ్యవహారం చేసే మా ప్రభుత్వానికి ఆ చిన్న పిల్లలపై మాకు కోపం ఉండాల్సిన అవసరం ఏముంది. అవసరం కూడా లేదు. వారికి ఒక పెదన్నలాగా హెచ్చరిక చేస్తున్నాను. మళ్లీ అటువంటి పొరపాటు పునరావృత్తం చేయవద్దని కోరుతున్నాను. ఆ ఫీల్డ్ అసిస్టెంట్స్ అందరినీ వాపసు తీసుకుంటాము. వారిని మానవతా దృక్పథంతో పనిలో తీసుకుంటాము. సార్, వారేదో పొరపాటు చేశారు, దయచేసి పెద్ద మనసుతో వారిని తిరిగి తీసుకోవాలని మా శాసన సభ్యులందరూ కోరుతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఫీల్డ్ అసిస్టెంట్‌ల గురించి చాలా సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారికి రిక్వెస్ట్ చేశాము. కన్సిడర్ చేస్తామని చెప్పారు. చేసినందుకు ధన్యవాదములు. వారంత పేదవారు, బలహీన వర్గాలకి చెందిన వారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క కూడా చెప్పారు. గత శాసన సభా సమావేశంలో కూడా వారు మాట్లాడారు. భట్టి విక్రమార్కగారి కంటే డబుల్ స్పీడ్‌తో గౌరవ మంత్రి దయాకర్‌రావు గారు చెప్పారు. అందరు మంత్రులు, శాసన సభ్యులు చెప్పారు. వారు.. మేము అలాంటి తప్పులు మరలా చేయమన్నారని చెప్పారు. అందరి మాటే నా మాట. నాకు వేరే భిన్నమైన మాట

ఎందుకుంటుంది. వారిని తిరిగి విధుల్లోకి తీసుకుంటాము.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

ఒక పాజిటివ్ దృక్పథంతో చక్కటి పద్ధతులలో ముందుకు పోతున్నాము. గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసి గారు కొన్ని విషయాలు చెప్పారు. మైనార్టీకి సంబంధించిన సంస్థలలో ఎమ్‌టీయఫ్, ఆర్‌టీయఫ్ పెండింగ్ ఉన్నాయని చెప్పారు. అది నాకు కూడా మంచిగా అనిపించడం లేదు. I am also really very serious about that,

ایم ٹی ایف اور آر ٹی ایف کیسا پینڈنگ رہتا، یہ مجھے سمجھ میں ہی نہیں آتا۔ یہ بالکل غلط بات ہے۔ اگر ایسا ہو رہا ہے تو وہ غلط ہے۔ میں آپ کی بات سے بالکل متفق ہوں۔ ایسا نہیں ہونا چاہئے۔ اسی لئے جب آپ اپنی بات کہہ رہے تھے تو میں نے وزیر فینانس، سکریٹری فینانس اور چیف سکریٹری صاحب سے کہہ دیا کہ اس کا فوری طور پر جائزہ لیا جائے۔ یہ چیز پینڈنگ نہیں رہنی چاہئے کیونکہ یہ طلبہ کے مستقبل کا مسئلہ ہے۔ تو اسی لئے ہم اس پر ضرور غور کریں گے۔

آپ نے جو دوسری بات کہی، وہ بھی صحیح ہے۔ چونکہ 80,000 جائیدادوں پر تقرر کا اعلان ہوا ہے تو جب ہمارے بچے امتحان لکھنے جائیں گے تو وہ امتحان لکھیں گے۔ جن کی قسمت میں ملازمت ہوگی، ان کو ملے گی۔ یہ ٹھیک بات ہے۔ ان کو ہر جگہ اردو میں بھی امتحان لکھنے کا موقع ملنا چاہئے۔

I will personally ensure the same. I request the Hon'ble Minister for Finance and also the Hon'ble Education Minister to see that at every level people who want to write the exam in Urdu are allowed to do so.

ان امیدواروں کو بالکل اردو میں امتحان لکھنے کا موقع ملنا چاہئے۔ ہم جو پہلے فاؤل کر رہے تھے، اس کے بارے میں بھی آپ نے ذکر کیا جیسا کہ پبلک سروس کمیشن میں اقلیتوں کا ایک ممبر ہونا چاہئے۔ یہ بالکل ہونا چاہئے۔ ہر شعبہ حیات میں ہونا چاہئے۔ صرف یہاں وہاں کیوں؟ جہاں جہاں خامیاں ہیں جن کی آپ نے نشاندہی کی ہے، میں نے ان کو نوٹ کر لیا۔ ہم اس پر بالکل غور کریں گے اور جلد سے جلد جتنی نشستیں خالی ہیں، وہاں پر اقلیتوں کو اچھا موقع دیا جائے گا۔ میں آپ سے بھی تجویز طلب کرتا ہوں اور جو چیزیں کرنی ہیں، ان پر عمل کر لیتا ہوں۔

అధ్యక్షా, నేను మొన్న కూడా చెప్పాను. మరలా ఒకసారి రిపీట్ చేస్తున్నా, మా కమిట్‌మెంట్ చెప్పాల్సిన అవసరం ఉంది. (గౌరవ మంత్రివర్యులు పంపిన అభ్యర్థనను పరిశీలిస్తూ) శ్రీనివాస్‌గౌడ్‌గారు గతంలో ఎంప్లాయిస్ లీడర్‌గా ఉండేది. ఇప్పుడు మంత్రిగా పనిచేస్తున్నారు. ఐకేపి వారిని చేస్తామన్నారు కదా, మున్సిపాలిటీలో మెప్మా వారున్నారు. వారికి కూడా ఇవ్వాలని కోరుతున్నారు. వారికి కూడా ఇస్తాము on par with IKP.

(ట్రెజరీ బెంచెస్ నుంచి హర్షధ్వానాలు)

ఎందుకంటే వారు పని చేసే సంస్థ కూడా ఐకేపీ లాంటిదే, వారు మెప్మాలో చేస్తున్నారు. వారిని కూడా కన్సిడర్ చేసి వారిని కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాము. ఇది పంచాయతీరాజ్ మంత్రిగారిది. మున్సిపల్ మంత్రిగారి బాధ్యత ఫైనాన్స్ మినిస్టర్ గారితో కూర్చోని ఆ లెక్కలు తేల్చండి. దానిని కూడా మనం ఇన్‌కార్పొరేట్ చేసి ఆ పిల్లలకు కూడా న్యాయం చేస్తాము.

I have to thank the Police Department of Telangana. మన డిజీపీగారు, వారి నాయకత్వంలో పోలీసులు శాంతి భద్రతలను అద్భుతంగా పరిరక్షిస్తున్నారు. నేను మనవి చేసినట్లుగా ఎకో బిల్డ్ కావాలంటే ఊరికే కాదు. లా అండ్ ఆర్డర్ కూడా చాలా చాలా ప్రాధాన్యత మహించేటటువంటి అంశం. ఉదాహరణకు ప్రశాంత్‌రెడ్డిగారు ప్రసాదం పెడుతున్నారంటే ఇంటికి వెళ్లి తీసుకుంటాము కానీ, అక్కడికి వెళ్లితే కొడతారంటే ఎవరైనా పోతారా అధ్యక్షా! అలాగే శాంతియుతంగా వాతావరణం వుంచిగా ఉండి, ఎన్విరాన్‌మెంట్ ఉండి పనిచేయగలిగే పరిస్థితి ఉండి, పది రూపాయలు పెట్టుబడి పెడితే ఇంకో రెండు రూపాయలు లాభం వస్తుందంటే వస్తారు కానీ, పొద్దున లేస్తే జగడం పెట్టి పెద్ద గందరగోళం చేసే పరిస్థితి ఉంటే ఎవరు రారు. కాబట్టి వెల్ పెర్‌ఫార్మ్‌డ్ పోలీసులు ఉన్న దగ్గర శాంతి భద్రతలు బాగుంటాయి. ఈ ఎకోను నిర్మాణం చేయడంలో తెలంగాణ ప్రగతి సాధించడానికి అవసరమైన ఎకో బిల్డ్ అయ్యిందో గత ఏడు సంవత్సరాలుగా, over a period of last seven years, Police also has played a greater role. I appreciate and request them to continue with the same spirit.

2.40 మ. అధ్యక్షా, వీటన్నింటి సమాహారంగా ఇక్కడ బిల్ట్ అయిన ఎకో ఎక్కడి నుంచి ఎక్కడి పోయామంటే 24 గంటల కరెంటు ఇస్తావనడం నిజం. వేమేం డంబాచారం చెప్పుకునే పనిలేదు. మిషన్ భగీరథ ద్వారా

ఇంటింటికి నల్లా పెట్టి నీళ్లిచ్చే రాష్ట్రం ఇండియాలో ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. Hand book of statistics on Indian States భారతదేశంలో మన రాష్ట్రాల మీద ఇటీవలే 2022లో ఆర్‌బిఐ వెలువరించిన దాని ప్రకారం, though it is a new and youngest State of India, Telangana has grown up to become the fastest wealth maker in this country.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మనకు మూడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు వాటిని 33కు పెంచుకుంటున్నామంటే ఇదే మా పాలనకు ఒకనిదర్శనం. కొత్తమెడికల్ కళాశాలలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నామనేది మొన్న ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పారు. ఇందాక అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడుతూ హెల్త్ యూనివర్సిటీలో పారా మెడికల్ కోర్సెస్‌కు ట్రీట్‌మెంటు ఇవ్వాలని చెప్పారు. ఇది చాలా ముఖ్యమైన విషయం, ఎందుకంటే ఒక ఆసుపత్రికి అన్ని హంగులు ఉంటేనే సమగ్రంగా ఉంటుంది కాబట్టి తప్పకుండా ఆ రకమైన చర్యలు తీసుకుంటాము.

దేశ తలసరి ఆదాయంలో మనమే నంబర్ వన్‌లో ఉన్నాము. సిక్కిం అనే రాష్ట్రం మనకంటే చాలా చిన్న రాష్ట్రం, కేవలం ఆరు లక్షల అరవై వేల జనాభా మాత్రమే ఉన్నది. అసలు మన రాష్ట్రంతో పోల్చదగిన రాష్ట్రమే కాదు. సిక్కిం రాష్ట్రం ఒక్క పాయింట్ 1% మనకంటే ముందు ఉన్నది. But we are the no.1 State in the Country. ఇవన్నీ వట్టిగనే రాలేదు. నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఒక సందర్భంలో మాట్లాడుతూ హెల్త్ విషయంలో మనం జాగ్రత్తలు తీసుకోవాలని అంటే ఇండియాలో ఏ రాష్ట్రంలో హెల్త్‌కు సంబంధించి బాగుందని అడిగితే తమిళనాడు రాష్ట్రంలో హెల్త్ విషయానికి సంబంధించి మంచి స్కీములున్నాయని చెబితే నా సెక్రటరీ స్మితా సబర్వాల్ గారి ఆధ్వర్యంలో ఇంకొక నలుగురు ఐఏఎస్ అధికారులను తమిళనాడు రాష్ట్రానికి అధ్యయం నిమిత్తం పంపిస్తే వారు అధ్యయనం చేసి వచ్చారు. IMR, MMR (ఇన్‌ఫ్యాంట్ మోర్టాలిటీ రేట్ అండ్ మదర్ మోర్టాలిటీ రేట్)కు సంబంధించి తమిళనాడు రాష్ట్రంలో బాగుందని చెబితే మేం గర్వానికి పోకుండా ఎక్కడ బాగుంటే అక్కడ నుంచి నేర్చుకునే ప్రయత్నం చేశాము. తమిళనాడు రాష్ట్రంలో అధ్యయనం చేసి వచ్చిన తరువాత అక్కడ అమలుచేసే మంచి స్కీములను మన రాష్ట్రంలో కూడా అడాప్ట్ చేసుకుని కేసీఆర్ కిట్‌ను ప్రారంభించుకున్నాం, ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీల శాతాన్ని పెంచుకోగలిగాం, న్యూట్రీషన్‌ను పెంచాం, అంగన్‌వాడీ సెంటర్లలో వాళ్లకిచ్చే గుడ్లు, పాలతోబాటు భోజనాన్ని ఎవరికి కావలసినంత వారికి పెట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. నీతి ఆయోగ్ తన నివేదికలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన హెల్త్ డిపార్ట్‌మెంటు వెలువరించిన దాంట్లో ప్రసూతి మరణాల సంఖ్యను తగ్గించడంలో తమిళనాడు రాష్ట్రంకంటే కూడా మన రాష్ట్రం ఇంప్రూవ్ అయిందని చెప్పడం జరిగింది. మన అధికారులు అధ్యయనం కోసం తమిళనాడు రాష్ట్రానికి వెళ్లినప్పుడు మన రాష్ట్రంలో ప్రసూతి మరణాల సంఖ్య 92 కాగా తమిళనాడు రాష్ట్రంలో 72గా ఉండేది కానీ ఇప్పుడు లేటెస్టు దాని ప్రకారం చూస్తే తమిళనాడులో 58 ప్రసూతి మరణాలుంటే తెలంగాణ రాష్ట్రంలో 56గా ఉన్నది. I really congratulate the Health Department. చాలా అద్భుతంగా మన రాష్ట్రం ముందుకు పోతున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పుడు మనకు మూడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలుంటే ఇప్పుడు ఆ సంఖ్యను 33కు తీసుకొని పోతున్నాం. మెడికల్ కళాశాలలతోబాటు కచ్చితంగా ప్రతి దగ్గర నర్సింగ్ కళాశాలలను కూడా ఏర్పాటు చేయబోతున్నాం. అది కూడా కంప్లీట్ కాబోతున్నది. విశ్వ విద్యాలయాలు కూడా గతంలో పదమూడు ఉంటే ఇప్పుడు ప్రైవేటు, ప్రభుత్వం కలిపి కొత్తగా 11 విశ్వ విద్యాలయాలను నెలకొల్పి ముందుకు పోతున్నాం.

అంతే కాకుండా మనం తెచ్చుకున్న అప్పులను ఒక్కరోజు కూడా ఆలస్యం చేయకుండా డిఫాల్ట్ లేకుండా ఇండియాలో తిరిగి చెల్లించే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. తెలంగాణ భాషలో చెప్పాలంటే దానిని పతార అంటారు. పతార మంచిగ ఉంటేనే ఎవరైనా మన దిక్కు చూస్తరు. నలభై సంవత్సరాల బాండ్లు కూడా అమ్ముడుపోయే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ. అప్పులకు సంబంధించి చూస్తే మన రాష్ట్రం

24వ ర్యాంకులో ఉన్నది. మనపైన 23 రాష్ట్రాలున్నాయి. పెరిగిన సంపద యొక్క ఫలితాలు డెఫినెట్‌గా ప్రజల అనుభవంలో ఉన్నాయి. దీనికి సంబంధించిన వివరాలన్నీ ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పారు కాబట్టి నేను ఆ వివరాలను చెప్పను. ఒక విషయం మాత్రం చెప్పి నా ప్రసంగాన్ని ముగిస్తాను.

రాష్ట్రంలో ప్రాజెక్టులు కడుతున్నాం, ఉచిత కరెంటు ఇచ్చాం, రైతుబంధును పెట్టుబడి కోసం ఇచ్చాం, చాలామంది దళిత వర్గాల మిత్రులు అంటే మా పార్టీలో కూడా చాలామంది దళితవర్గాలకు చెందిన యువకులు ఉన్నారు. వీరు ఉద్యమంలో భాగస్వాములై ఇవ్వాళ పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు అయ్యారు. అది కిషోర్ కావచ్చు, బాల్కసుమన్ కావచ్చు ఇంకా అనేక మంది పిహెచ్‌డిలు చేసినవారు కూడా ఉన్నారు. వాళ్లతో మేం సమావేశమైనప్పుడు వారు చెప్పిందేమిటంటే మీరు రైతుబంధు ఇస్తే మా దళితవర్గాల వారికి భూములే లేనప్పుడు రైతుబంధు ఎలా వస్తుందని వాళ్ల బాధను వ్యక్తం చేస్తూ వారి గురించి ఏదైనా ప్రత్యేకంగా చేయాలని కోరినప్పుడు కొంచెం ఓపిక పట్టండి రాష్ట్రసంపద పెరిగితే మీకు ఆ ఫలితం చూపెడతానని చెప్పినట్లుగా ఇప్పుడు రాష్ట్రసంపద పెంచినాం కాబట్టి భారతదేశంలోనే ఒక మహత్తర విప్లవం తీసుకొచ్చే పథకం "దళితబంధు" పథకం. దాని గురించి మా దళిత ప్రజాప్రతినిధులు, మేధావులు అందరితో సమావేశమై అనేక చర్చోపచర్చలు చేసి ఇప్పుడు "దళితబంధు" కార్యక్రమానికి రూపకల్పన చేశాం. 31,మార్చి వరకు 40వేల కుటుంబాలకు"దళితబంధు"ను అందించే విధంగా గ్రౌండ్ చేస్తున్నాము, డబ్బులు కూడా రిలీజ్ అయ్యాయి. ఈ పథకం అమలులో గ్రౌండ్ మీద కలెక్టర్లు ఎమ్మెల్యేలు నాలుగు రోజులు కూర్చొని ఆలోచించి చేసుకోవడానికి మాకేం అభ్యంతరం లేదు. మా టార్గెట్ ఏమిటంటే 40వేల కుటుంబాలకు 31,మార్చి వరకు "దళితబంధు" డబ్బులు రిలీజ్ కావాలని టార్గెట్ పెట్టుకున్నాం కాబట్టి నాలుగైదు రోజులు అటు, ఇటుగా రిలీజ్ అవుతాయి. సదరు స్కీం కోసం బడ్జెట్‌లో చాలా పెద్దఎత్తున నిధులు కేటాయించుకున్నాం. ఈసారి నుంచి మన టార్గెట్ ఏమిటంటే ఇప్పుడు బడ్జెట్‌లో కేటాయించుకున్న డబ్బులు ప్లస్ 40వేల కుటుంబాలు కలిపితే 2 లక్షల పైచిలుకు కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. ప్రతి సంవత్సరం రెండు లక్షల కుటుంబాల చొప్పున కవర్ చేసుకుంటా పోవాలనే టార్గెట్ పెట్టుకున్నాం. తరతరాల నుంచి వెనుకబడి, బాధలకు ఇబ్బందులకు, వివక్షకు గురైన జాతి దళిత జాతి. మనసు పెట్టి ఆలోచించినప్పుడు మనందరం కూడా సిగ్గు పడతాం, బాధ కల్గుతుంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వారి పరిస్థితులు ఉన్నాయి. కేవలం దళితులే కాకుండా గిరిజన వర్గాలలో కూడా పేదలు ఉన్నారు. తప్పనిసరిగా గిరిజనుల సమస్య కూడా పరిష్కారం కావాలి. నేను ఏమంటున్నానంటే దశలవారీగా అట్టడుగున బాటం లైన్‌లో ఎవరైతే ఉన్నారో ఏ సహాయం అందకుండా వివక్షకు, సోషల్ స్టిగ్మాకు గురై, రకరకాల బాధలు అనుభవించారో వాళ్లతో మొదలు పెట్టుకుందాం అని ఆలోచించి "దళితబంధు"ను దళితులకు అమలు చేయడం జరిగింది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద నగదు బదిలీ కార్యక్రమం. మొన్న ఆర్థిక శాఖ మంత్రి గారు బడ్జెట్ ప్రజెంటేషన్ రోజు దీని గురించి చక్కగా చెబుతుంటే నేను విన్నాను. అయినప్పటికీ నేను మళ్లీ ఒకసారి రిపీట్ చేస్తున్నాను. "దళితబంధు"కు సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేవు, బ్యాంకు టైఅప్ లేదు, పది లక్షల రూపాయలు నేరుగా లబ్ధిదారుడికి ఇవ్వడం జరుగుతుంది. వందకు వంద శాతం దీనికి గ్రీన్ ఛానల్‌పై డబ్బులు ఇస్తాం, చెప్పిన టార్గెట్‌ను వంద శాతం పూర్తి చేస్తాం. గౌరవ శాసనసభ్యులు కూడా తమ తమ నియోజకవర్గాలలో దయచేసి పూర్తిస్థాయిలో దీనిని విజయవంతం చేయాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే లబ్ధిదారులు వాళ్లకు నచ్చిన పని,వచ్చిన పని చేసుకోవచ్చు లేదంటే ఇద్దరు, ముగ్గురు కలిసి ఒకటి పెట్టుకోవచ్చు, పది లక్షల రూపాయలకు రెండు, మూడు యూనిట్లను కూడా పెట్టుకోవచ్చు అనే విధంగా చాలా లిబరల్‌గా ఉన్నది. ఈ డబ్బులు సద్వినియోగం అయితే దేశానికే మనం టార్చ్ బేరర్ అయ్యే ఆస్కారముంటుంది, మంచి మార్గం చూపెడుతుంది. కాబట్టి దయచేసి సదరు స్కీమును విజయవంతం చేయాలని మరొక్కసారి కోరుతున్నాను.

ఇందులో తెచ్చిన ఒక మంచి ఇన్నోవేషన్‌ను గౌరవ శాసనసభ్యులు ఎన్‌ష్యూర్ చేయాలి. గౌరవ మంత్రివర్యులు కూడా తమ తమ జిల్లాలలో ఎట్టి పరిస్థితులలో ఎన్‌ష్యూర్ చేయాలి. శాసనసభ్యులకే ఎందుకు చెబుతున్నానంటే దీంట్లో ప్రత్యేకించి నా అంతట నేను దళితుల అభివృద్ధి కోసం పెట్టినటువంటి స్కీం కాబట్టి ఆ దళిత కుటుంబాలు మళ్లీ ఆర్థికంగా చితికిపోవద్దనే ఉద్దేశంతో "దళిత రక్షణ నిధి"ని ఏర్పాటు చేసుకున్నాం which is very important. మనం దళితబంధు కింద పది లక్షల రూపాలు ఇచ్చి ఆ కుటుంబాలు బాగుపడ్డాయని వారిని వదిలేస్తే ఏదైనా కారణంచేత అంటే ఒక పెద్ద జబ్బు వచ్చినా, ఒక యాక్సిడెంటు జరిగినా ఇంకేదైనా ప్రమాదం జరిగినా ఆ కుటుంబం మళ్లీ ఇబ్బందుల్లోకి పోతుంది కాబట్టి వాళ్లు కిందికి పోకుండా ఉండటానికి ఈ దళిత రక్షణ నిధి ని అల్టిమేట్‌గా రాష్ట్రం మొత్తం కలిపి నలుగు వేల కోట్ల రూపాయలతో ఉంటుంది. అంటే సుమారు 35 నుంచి 40 కోట్ల రూపాయలు నియోజకవర్గం యూనిట్‌గా ఉంటుంది. ఆ నియోజకవర్గంలో ఉండే దళితబంధు కమిటీలే దీనికి కర్తలు, దర్తలుగా ఉంటూ చర్యలు చేపడతారు. దళితబంధు అమలుతోబాటు దళిత రక్షణ నిధి యొక్క కూర్పును కూడా ఏ నియోజకవర్గం శాసనసభ్యుడు ఆ నియోజకవర్గంలో బాధ్యత వహించి ఆ నిధి కూడా వెంట వెంటనే జమ అయ్యేటట్లుగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతే కాకుండా ఎస్.సి వెల్ఫేర్ శాఖ మంత్రిగారు కూడా ఈ విషయం మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి. దళితబంధు ఇవ్వడంతోబాటు దళిత రక్షణ నిధి కూడా వెంట వెంటనే ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని నేను కోరుతున్నాను.

మిత్రులు భట్టి విక్రమార్కగారు మరియు మా పార్టీ శాసనసభ్యులు కూడా పోడు భూముల వ్యవహారం గురించి మాట్లాడారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. అడవి బిడ్డలు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్నారు. అడవి బిడ్డలు దున్నుకుంటున్న భూమికి సంబంధించి వారికి హక్కు ఇవ్వాలి. దీని గురించి చీఫ్ సెక్రటరీ గారు అన్ని జిల్లాల కలెక్టర్లతో రెవ్యూ చేసి లెక్కలు తేల్చారు, అప్లికేషన్‌లన్నీ వచ్చినందున వీలైనంత త్వరలో ఆయా శాసనసభ్యుల ఆధ్వర్యంలో వారి నియోజవర్గాలలో పోడు భూములకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే జారీ చేస్తాము.

2.50 మ. వారికి ఆ బాధ కూడా శాశ్వతంగా తీరిపోతుంది. గౌరవ సోదరులు, శాసనసభ్యులు హౌస్ ప్లాట్లు కావాలని అడిగారు. అది సుప్రీంకోర్టులో ఇరుక్కపోయి ఉంది. సరే, మొన్న రెక్వెస్ట్ చేశాం. అధికారులు కూడా ఇరుక్కపోయి ఉన్నారు. గతంలో ఉన్న వాళ్లందరికి వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత చాలామంది పేద పిల్లలున్నారు, అదొక సహాయం చేద్దామని ప్రయత్నం చేస్తే ఆ అంశం సుప్రీంకోర్టు వివాదంలో ఉంది. నేను కూడా భగవంతున్ని ప్రార్థిస్తూ ఉన్నాను. తప్పకుండా ఆ చిక్కును విప్పదీసి, శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి గారు దానికి కన్వీనర్‌గా ఉన్నారు. ఇప్పుడు ఆమెను టార్గెట్ చేశారంటా. జర్నలిస్ట్‌లు కూడా దాంట్లోనే ఉన్నారు. వీరందరు కూడా చాలామంది పేదవారు ఉన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ఎవరికీ రాలేదు, రావాల్సిన అవసరం ఉంది. వీలైనంత త్వరలో నేనే వ్యక్తిగతంగా ఇనిషియేట్ తీసుకొని మాట్లాడి ఏమి చేయాలో చూసి ఆ రకంగా తప్పకుండా చేస్తాం.

ఇంకోమాట కూడా చెప్పారు. ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో కొన్ని చోట్ల అనుకోని పరిస్థితుల్లో వడగండ్ల వాన కురిసి కొంత మిర్చి పంటలో మరియు కొంత ఇతర పంటల్లో ఖమ్మం జిల్లా ప్రజలు కూడా నష్టపోయారు. ప్రస్తుత పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రాంతంలోని ప్రజలు కొంత పంటను నష్టపోయారు.

మిస్టర్ స్పీకర్ :- మా దగ్గర కూడా కొంత పోయింది.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు :- మీదగ్గర కూడా పోయిందా సార్. వారు రైతు పక్షపాతి కాబట్టి, నాది మిస్ కాగలదని వారు కూడా స్పీకర్ గారు తమరే స్వయంగా చెబుతున్నారు. కాబట్టి, వ్యవసాయ శాఖ మంత్రి గారికి నా విజ్ఞప్తి, ఆ రిపోర్ట్స్ వెంటనే కంపైల్ చేసి ఇస్తే ఇంత పెద్ద బడ్జెట్‌లో అది అంత పెద్ద విషయం కాదు. తప్పకుండా వారిని కడుపునిండా ఆదుకుంటాం ఉన్నటువంటి మార్గదర్శకాల ప్రకారం.

అధ్యక్షా, ఇదే శాసనసభలో వినయ్ భాస్కర్ గారి అన్నయ్య, ప్రణయ్ భాస్కర్ గారు ఉండేవారు, వరంగల్ జిల్లానుండి ప్రాతినిధ్యం వహించేవారు. వారు సభలో తెలంగాణ అని మాట్లాడితే, మాట్లాడవద్దు, తెలంగాణ అని అనవద్దు అని స్పీకర్ గారు రూలింగ్ ఇచ్చారు. అంటే, మాకున్న కమిట్‌మెంట్ ఏందంటే, ఇదే శాసనసభలో తెలంగాణ పదం అనవద్దు అనేటువంటి దాన్ని కోట్లాది మందితో అనిపించి యావత్ భారత రాజకీయ వ్యవస్థను ఒప్పించి తెలంగాణ తెచ్చినటువంటి వాళ్లం అధ్యక్షా, మాకు ఆ కమిట్‌మెంట్ ఉంది. డెఫినెట్‌గా అదే స్ఫూర్తితో పని చేస్తాం.

ఈమధ్య జరుగుతున్న ఇంకో విషయం కూడా చెప్పాలి. దేశంలో కొత్త నినాదం మొదలుపెట్టారు. ఏందంటే, డబుల్ ఇంజన్ గ్రోత్. ఇక డబుల్ ఇంజన్ గ్రోత్ కథ చెప్పాలి, నేను ఎక్కువ సమయం తీసుకోను కేవలం ఒక్క నిమిషం. డబుల్ ఇంజన్ గ్రోత్‌లో ఉన్న మర్మం ఏమిటో తెలవాలి కదా అధ్యక్షా ప్రజలకు. ప్రజలు అమాయకులు కాబట్టి నిజమే కావచ్చని నమ్మె పరిస్థితి కూడా ఉంటుంది. ఒకాయన ఎవరో పుణ్యాత్ముడు బయట మాట్లాడుతూ, డబుల్ ఇంజన్ గ్రోత్ ఉన్న రాష్ట్రాలు చాలా బాగుపడ్డాయి అని మాట్లాడారు.

డబుల్ ఇంజన్ గ్రోత్ అంటే కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే సర్కార్ అని అర్థం. అది ఎంత వెకిలిగా ఉందంటే, ఎంత అసహనమైఖరితో ఉందంటే, అది కూడా ఒక మెరమెచ్చికాలు చేసి ప్రజలను గోల్‌మాల్ చేసే పరిస్థితి. కానీ, నిజంగా చూస్తే డబుల్ ఇంజన్ గ్రోత్ ఉన్నటువంటి ఉత్తర్‌ప్రదేశ్‌ను తెలంగాణతో పోల్చితే, తలసరి ఆదాయంలో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం యొక్క ర్యాంక్, where the double engine growth is there, the great double engine growth.. తెలంగాణ తలసరి ఆదాయం రూ.2,78,000/- అయితే, డబుల్ ఇంజన్ గ్రోత్ ఉన్నటువంటి ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం యొక్క ఆదాయం రూ.71,000/-. దీని ర్యాంక్ చెప్పుదునా అధ్యక్షా. Last but One అధ్యక్షా, మొత్తం రాష్ట్రాల్లో. Last but One, this is the indication of the double engine growth. Double Engine కాదు, trouble engine అంటున్నారు మావాళ్లు. అధ్యక్షా, ఉత్తర్‌ప్రదేశ్ ఆర్థిక వృద్ధి రేటు-7.26శాతం ఉంటే, తెలంగాణ ఆర్థిక వృద్ధి రేటు-10.8శాతం. ఉత్తర్‌ప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ మోపైంది 2017 నుండి. మేము 2014 నుండి ఉన్నాం. కానీ, వారు 2017 నుండి ఉన్నారు. ఆ కంపారిజన్‌తో చెబుతున్నాను నేను. From 2017 to 2021 when the double engine growth started in Uttar Pradesh, their growth rate is a 29.69%. సింగిల్ ఇంజన్ గ్రోత్ ఉంది అధ్యక్షా తెలంగాణలో. సింగిల్ ఇంజన్ గ్రోత్ ఉన్నటువంటి తెలంగాణలో the rate of development is 55.46%. అంటే తెలంగాణలో సగం కూడా లేదు. సింగిల్ ఇంజన్ ఉన్న చోట రూపాయి సంపాదిస్తే, డబుల్ ఇంజన్ ఉన్న చోట ఆటాన సంపాదించారు. డబుల్ ఇంజన్ గ్రోత్ ఉన్నటువంటి ఉత్తర్‌ప్రదేశ్‌లో మాతా మరణాల సంఖ్య, the Mother Mortality Rate(MMR) is 167, whereas Telangana is only 56. ఉత్తర్‌ప్రదేశ్‌లో శిశు మరణాల రేటు 41, తెలంగాణలో శిశు మరణాల రేటు 23. అంటే డబుల్ ఇంజన్ గ్రోత్, డప్పుకొట్టే వాళ్ల ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలు, నావి కావు. కాబట్టి, ఈ డబుల్ ఇంజన్ గ్రోత్, ఈ మత పిచ్చి, ఈ రాష్ట్రాల అధికారాలు హరించే పద్ధతులు, సంస్కరణల పేరిట జరిగే మర్మామాయాజాలం వీటన్నింటిని తట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన ప్రగతి సాధించింది. ఇదే పద్ధతిలో అందరినీ గౌరవిస్తూ, రాష్ట్ర ప్రజానీకం యావన్మందిని కడుపులో పెట్టుకొని, సర్వులను సమాన దృష్టితో చూస్తూ, అందరికీ అభివృద్ధి ఫలాలు పంచుతూ మా ఏకాగ్రత దెబ్బ తినకుండా, detractors ఎన్ని ప్రయత్నాలు చేసినా మేము track తప్పకుండా ఇదే మార్గంలో ఈ రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో ముందుకు తీసుకొని వెళ్తామని తమ ద్వారా గౌరవ సభ వారికి హామీ ఇస్తూ దయచేసి ఈయొక్క అప్రాప్రియేషన్ బిల్లు (Appropriation Bill) ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER:- Now clarifications.

SRI AKBARUDDIN OWAISI :- Hon'ble Speaker Sir, through you I would like to thank the Leader of the House, Hon'ble Chief Minister, Janab KCR Saheb for giving a complete reply.

There are few clarifications which I would like to bring to the kind attention of the Hon'ble Chief Minister.

Sir, the first and most important thing is about the Minorities Finance Corporation. From the last 6 years, no applications have been called and a lot of applications have been pending.

SRI K. CHANDRASHEKAR RAO:- Akbar Saheb, can you kindly repeat.

SRI AKBARUDDIN OWAISI:- This is about the Minorities Finance Corporation...

بہت سالوں سے اقلیتی مالیاتی کارپوریشن میں جو درخواستیں آئی تھیں فنڈس جاری نہ ہونے کی بنا پر ان کو clear نہیں کیا گیا۔ تو اس تعلق سے میں آپ کی توجہ چاہتا ہوں کہ اقلیتی مالیاتی کارپوریشن سے قرضہ جات کی اجرائی ہو۔ میں نے آپ سے ایک اور مطالبہ کیا تھا کہ اگر آپ کے لیول پر بینکرس کی ایک میٹنگ بلائی جائے تو اس سے پتہ چلے گا کہ مسلمانوں کو قرضہ جات دیئے جارہے ہیں یا نہیں۔ آر بی آئی کا قانون ہے کہ 15% حصہ اقلیتوں کو دیا جانا چاہئے، لیکن مسلمانوں کو بینکس سے قرضہ جات نہیں دیئے جارہے ہیں۔ دوسری بات grant-in-aid کی ہے کہ اقلیتوں کو ریاست کی جانب سے جو گرانٹ ان ایڈ دیا جانا چاہئے، وہ بھی بہت کم دیا گیا جس کی وجہ سے نہ صرف شہر حیدرآباد میں بلکہ کئی اضلاع میں عرس وغیرہ کے لئے درگاہوں کو جو امداد دی جاتی تھی، وہ بھی نہیں دی گئی۔ ایسے ہی مساجد کے maintenance کے لئے بھی جو امداد دی جاتی تھی، وہ بھی نہیں دی گئی۔ میرے ساتھی اراکین اسمبلی بھی اس بات کو قبول کریں گے کہ ان کے بھی حلقہ جات میں شادی خانوں کی تعمیر شروع ہوئی اور کئی جگہوں پر شادی خانے نامکمل ہیں۔ اگر اس کے لئے بھی فنڈس دے دیئے جاتے ہیں تو وہ شادی خانے مکمل ہوجائیں گے۔ میں حکومت کو مبارکباد دیتا ہوں کہ ہر ضلع اور ہر گاؤں میں شمشان گھاٹ کے لئے آپ نے زمین دی جس کے لئے آپ کا شکریہ۔ آپ نے عیسائیوں کے قبرستان کے لئے بھی پچاس ایکرز زمین دی، اس کے لئے بھی شکریہ۔ شہر حیدرآباد کے لئے ہم نے نمائندگی کی تھی، کے ٹی آر صاحب نے فقیر ملاّ کی درگاہ کے پاس پچاس ایکرز زمین مسلم قبرستان کے لئے دی۔ اسی طریقہ سے آپ نے اس سے پہلے بھی وعدہ کیا تھا کہ مختلف اضلاع میں بھی قبرستان کے لئے زمین دیں گے جس طریقہ سے آپ نے عیسائی قبرستان اور شمشان کے لئے دیا۔ قبرستان کا معاملہ ہے، اس لئے مسلمانوں کو بھی تھوڑی سی زمین دے دی جائے۔ میں نے آپ سے درخواست کی تھی کہ شہر میں ترقیاتی سرگرمیاں تو ہورہی ہیں، بلدیہ میں بہت سارے کام ہورہے ہیں اور پرانے شہر میں بھی فلائی اوورس آرہے ہیں لیکن وہاں پر سڑکوں کی توسیع کا مسئلہ ہے۔ اس کے لئے ٹی ڈی آر کی شکل میں اگر غریب لوگوں کو وہ پیسہ دیا جاتا ہے تو مناسب ہوگا۔ اگر 200 کروڑ روپئے جاری کئے جاتے ہیں تو پرانے شہر میں سڑکوں کی توسیع کے سارے کام مکمل ہوجائیں گے۔ ہم جب مطالبہ کرتے ہیں تو یہی کوشش کرتے ہیں کہ جتنا ہوسکے لوگوں کو ٹی ڈی آر دیں۔ اگر آپ سڑکوں کی توسیع کے لئے تھوڑے سے فنڈس دے دیں گے تو یہ کام مکمل ہوجائیں گے۔ میں بڑے ہی درد کے ساتھ پھر سے آپ سے درخواست اور التجا کرتا ہوں کیونکہ وہ آپ ہی ہیں جو سنیں گے اور سمجھیں گے۔ میں نے عثمانیہ دواخانہ کے تعلق سے کہا تھا کہ وہاں پر کھلی اراضی بھی بہت ہے۔ آج جو طرف دواخانے بنائے جارہے ہیں اگر آپ عثمانیہ دواخانہ کے لئے بھی منظوری دیں گے تو وہاں پر بھی تعمیر ہوجائے گی۔ میں نے فروٹ مارکٹ کے تعلق سے بھی کہا تھا کہ وہاں کے تاجر بہت پریشان ہیں۔ ہم دواخانہ کے خلاف قطعی نہیں ہیں۔ آپ جہاں نئی مارکٹ بنارہے ہیں، وہ تاجر وہاں جانے کے لئے بھی تیار ہیں۔ نئی مارکٹ بننے تک مہیشورم اور ایرپورٹ کے پاس اوقاف کی زمین ہے، اگر آپ وہاں پر اجازت دے دیں تو وہ تاجر اپنے خرچ سے عارضی فروٹ مارکٹ بنا کر وہاں پر کاروبار شروع کرنا چاہتے ہیں۔ یہ فروٹ مارکٹ کا بہت بڑا مسئلہ ہے۔ آخر میں میں کہوں گا کہ جج ہاؤز سے متصل عمارت کھڑی ہے۔ محمود علی صاحب اور ہم نے وہاں کا دورہ کیا تھا اس عمارت کو مکمل کرنے کے لئے بھی اگر آپ کی طرف سے grant-in-aid کے فنڈس جاری کئے جاتے ہیں تو اقلیتوں کے تمام دفاتر ایک ہی جگہ پر آسکتے ہیں۔ اس عمارت کو مکمل کیا جاتا ہے۔ وہ عمارت کمزور ہوتی جارہی ہے۔ اس کے لئے بھی میں آپ سے درخواست کرتا ہوں۔ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی سنجیدگی سے غور کریں گے اور اس کو منظوری دیں گے۔ صاحب! گزشتہ عرصہ میں سارے ایم ایل ایز پلاٹس کے لئے پانچ پانچ لاکھ روپئے ادا کئے تھے، لیکن آج تک ایم ایل ایز کے پلاٹس کا وہ مسئلہ حل نہیں ہوا ہے۔ ایم ایل ایز اس تعلق سے بھی درخواست کرتا چاہ رہے ہیں۔ اسی طرح ایم ایل ایز اپنے حلقوں کی ترقی کے فنڈ کے تحت پانچ کروڑ روپئے دینے کی درخواست کررہے ہیں۔ آپ نے سب کو دیا ہے، اگر ایم ایل ایز کو بھی پانچ کروڑ روپئے دے دیں تو حلقوں کی ترقی بھی ہوسکتی ہے۔

3.00 మ.

جناب کے۔ چندر شیکھر راؤ (JANAB K.CHANDRASHEKAR RAO): اسپیکر صاحب! اکبر الدین اویسی صاحب نے اقلیتی مالیاتی کارپوریشن کے تعلق سے درخواستوں کے زیر التوا ہونے کی بات کی۔ میں نے ابھی جناب محمود علی صاحب اور متعلقہ منسٹر صاحب سے کہہ دیا ہے کہ چاہے وہ فروٹ مارکٹ کے تعلق سے ہو یا کسی اور چیز کے تعلق سے ہو یا جیسے درگاہوں کو دیئے کی جو چھوٹی موٹی رقم ہے، he will be personally taking interest and I promise you that the same will be done. I request the Hon'ble Health Minister to take up the reconstruction of Osmania Hospital as early as possible in accordance with the Heritage laws. عثمانیہ دواخانہ ہماری پہچان ہے، وہاں جو بھی کام ہوسکتا ہے، ہم اس کو نہیں چھوڑیں گے۔ ایسی کوئی بات ہی نہیں ہے لیکن وہاں پر جس طریقہ سے کام کیا جاسکتا ہے، I request the Chief Secretary also to pay a joint visit and see that the facilities are brought there as immediately as possible. دوسری چیز یں بھی ہیں، ہوم منسٹر صاحب سے کہہ چکا ہوں۔ میں نے وزیر بلدیہ سے بھی بات کی ہے۔ ہم نے 500 کروڑ روپئے خرچ کئے ہیں، ہم 200 کروڑ روپئے کے لئے پیچھے نہیں ہٹیں گے۔ دو دو سو کروڑ روپئے بالکل دیئے جائیں گے۔ یہ میں آپ سے وعدہ کرتا ہوں۔ ہمارا پرانا شہر بھی اچھا رہنا چاہئے، اس کے لئے بھی کوئی فکر کرنے کی ضرورت نہیں ہے۔

శ్రీ కాలె యాదయ్య (చేవెళ్ల) :- ధన్యవాదాలు అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను. మీ అందరికీ తెలుసు, మా చేవెళ్ళ నియోజకవర్గం

హైద్రాబాదుకు అత్యంత సమీపంలో ఉన్నా కూడా గతంలో జారీ చేసిన జి.ఒ.నెం.111 ఆంక్షల వల్ల మా నియోజకవర్గం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు, 84 గ్రామాలకు గుదిబండ లాంటి సమస్య ఈ జి.ఒ.నెం.111. రైతులు కొడుకు పెళ్ళికో, బిడ్డ పెళ్ళికో భూమి అమ్ముకుందామన్నా అది అమ్మే పరిస్థితిలేదు, కొనే పరిస్థితి లేదు. ఇళ్ళు కట్టుకున్నా ఆ ఇళ్ళకు అనుమతిలేదని, కట్టుకున్న ఇళ్ళకు పర్మిషను లేదని కూల్చడం ద్వారా మా నియోజకవర్గం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గానికి వచ్చినపుడు 111 జి.ఒ పరిధిలోకి వచ్చే గ్రామాలకు, రైతులకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఆ 111 జి.ఒ పై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఏమి చర్యలు తీసుకున్నారో తెలుపగలరని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా అస్సైన్‌మెంట్ కమిటీ ద్వారా ఏ కార్యక్రమాలు చేస్తున్నారు, 111 జి.ఒలో ఉన్నటువంటి రైతులకు న్యాయం జరిగేటట్టుగా, అక్కడ ఉన్న ప్రజలకు న్యాయం జరిగేటట్టుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు :– అధ్యక్షా, ఈ జి.ఒ.నెం 111 గురించి చెప్పాల్సిన బాధ్యత ఉంది. సుమారు 1,32,600 ఎకరాల భూమి ఈ జి.ఓ పరిధిలో ఉంది. మిత్రులు యాదయ్యగారు చెప్పినట్టుగా 83 గ్రామాలు, ఏడు మండలాలు దీనిలో కలిసి ఉన్నాయి. గతంలో మనకు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ఈ రెండు ట్యాంకులు ఉన్నాయి. అక్కడ నుంచి హైద్రాబాదు నగరానికి మంచినీరు సరఫరా అయ్యేవి. ఇప్పుడు అక్కడ నుంచి నీరు తీసుకోవడం తగ్గిపోయింది. కానీ ఎండా కాలంలో నీటి కొరత ఏర్పడినపుడు అక్కడనుంచి నీళ్ళు సరఫరా చేసుకునే సందర్భాలు ఉన్నాయి. ఆ చెరువులు కలుషితం కాకుండా ఉండాలంటే బ్యాన్ పెట్టాలి అని ఆరోజుల్లో ఉన్నటువంటి ప్రభుత్వం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక మేరకు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు నేను సంతోషంగా తెలియజేస్తున్నాను, హైద్రాబాదు నగరానికి ఈ రెండు ట్యాంకుల యొక్క నీరు వాడుకునే అవసరం ప్రస్తుతం లేదు అధ్యక్షా. అది పూర్తిగా సమిసిపోయింది. గోదావరి వాటర్‌ని, కృష్ణా వాటర్‌ని సమృద్ధిగా తీసుకువస్తున్నాము. అదేవిధంగా సుంకిశాల నుంచి ఇంకొక 40 టి.ఎం.సిల నీళ్ళు తేవడానికి ఇప్పటికే 15 కోట్ల రూపాయలు మంజూరు చేశాము. దానికి సంబంధించిన పనులు కూడా మొదలుపెట్టారు. మల్లన్న సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా గోదావరి జలాలు పుష్కలంగా హైద్రాబాదుకు వచ్చే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇంకొక వంద సంవత్సరాల వరకు కూడా హైద్రాబాదులో త్రాగునీటి సమస్య రాదు అధ్యక్షా. కాబట్టి ఈ జి.ఒ.నెం.111 అర్థరహితం అయిపోయింది. దీనిలో ఒక విషయం స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఒకేసారి 1,32,000 ఎకరాల భూమికి సంబంధించిన జి.ఒని ఎత్తివేస్తే అక్కడ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నేను చీఫ్ సెక్రటరీగారిని, హెచ్.ఎం.డి.ఎ వాళ్ళని కూడా రిక్వెస్టు చేశాను. మునిసిపల్ డిపార్టుమెంటువారు ఈ అంశాన్ని చూస్తున్నారు. అక్కడ కూడా గ్రీన్ జోన్స్ గానీ, మాస్టర్ ప్లాన్ రోడ్లు కానీ, జి.హెచ్.ఎం.సి పరిధిలో ఏ విధంగా అయితే ఉన్నాయో అదే పద్ధతిలో కొనసాగించే విధంగా కఠినంగా చర్యలు తీసుకోమని నేను మునిసిపల్ మినిస్టరుగారిని కూడా కోరుతున్నాను. దీనిపై ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు కూడా రావల్సి ఉంది, the report is also awaited, as and when we receive the report, G.O.111 will be lifted. దాన్ని ఎత్తేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.పి.వివేకానంద్:– ధన్యవాదాలు అధ్యక్షా. మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట మండలం, దేవరాంజాల్ గ్రామంలో సీతారామచంద్రస్వామివారి దేవస్థానానికి సంబంధించినటువంటి భూముల గురించి చాలా దశాబ్దాలుగా అక్కడ గొడవలు ఉన్నాయి. అక్కడ చాలా స్థలాలు అన్యాక్రాంతం అయినట్టు, కబ్జాకి గురైనట్టు చాలా సందర్భాలలో చూశాము, చాలా గొడవలు కూడా జరిగాయి. ఈ విషయమై గతంలో ఐ.ఎ.ఎస్ అధికారులతో కమిటీని వేశారు. దర్యాప్తు చేయమని ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇచ్చింది అధ్యక్షా.

3.10 మ. అయితే ఈ కమిటీ యొక్క నివేదిక ప్రభుత్వానికి అందిందా? వచ్చిన తరువాత ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంటుందనేది ఈ సభకు, ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది కాబట్టి, తమరి ద్వారా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, ఇటీవల కాలంలో గౌరవ సుప్రీం కోర్టు చాలా కఠినమైన జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. ఈ దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. దాని గురించి మాకు కంప్లయింట్స్ అందినప్పుడు నలుగురు ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీ వేశాము అధ్యక్షా. ఆ కమిటీ రిపోర్టు ఫైనల్ అయినట్లు చెప్పారు, కాని ఇంకా ప్రభుత్వానికి అందలేదు. As and when we receive the Committee Report, తప్పకుండా దేవస్థానం భూమి ఒక్క గజం కూడా అన్యాక్రాంతం కాకుండా, దేవుని మాన్యం దేవునికే చెందే విధంగా ప్రభుత్వం కాపాడుతుంది. ఆ ఆస్తుల పరిరక్షణ చేస్తుందని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, అనేక విషయాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా సెర్ప్‌లో, మెప్మాలో పనిచేస్తున్న ఉద్యోగస్తులను, ఫీల్డ్ అసిస్టెంట్లని పరిగణనలోకి తీసుకుని, గతంలో మా కాంగ్రెస్ శాసన సభ నుండి పదేపదే విజ్ఞప్తి కూడా చేశాము. ఎందుకంటే వారంతా బలహీన వర్గాలకు చెందిన వారే. మా అభ్యర్థనను మన్నించి, వారిని తీసుకుంటున్నందుకు, సెర్ప్, మెప్మా వాళ్లకు స్కేల్ ఇస్తున్నందుకు, తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లని మళ్లీ తీసుకుంటున్నందుకు తప్పనిసరిగా మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అట్లాగే ఇంకొక చిన్న విషయం అధ్యక్షా, తమరి ద్వారా నేను వారికి గుర్తుచేయాలనుకుంటున్నాను. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్‌కి సంబంధించిన ప్రమోషన్స్ పోయిన సారి కూడా చర్చకు వచ్చింది, పబ్లిక్యులర్లీ మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్, ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో వాళ్లసీనియారిటీ ఉండి కూడా, రావలసిన ప్రమోషన్ ఫైల్స్ అన్నీ కూడా 7,8 సంవత్సరాల నుండి అలాగే పెండింగ్‌లో ఉన్నాయి. మీరు కంపల్సరీగా చేస్తామని సభలో కూడా చెప్పారు. మరొకసారి నేను తమరి ద్వారా వారికి గుర్తు చేస్తున్నాను.

అలాగే విఆర్ఏలకు సంబంధించి పే స్కేల్ గురించి ఆలోచన చేస్తే మంచిదని నేను మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఉన్న యుపిఏ గవర్నమెంటు కంటే మేము బాగా చేస్తామని చెప్పి అత్యంత ప్రచార ఆర్భాటంతో, అంటే వాట్సాప్ యూనివర్శిటీ లాంటిది పెట్టుకుని, రకరకాల తప్పుడు దుష్ప్రచారంతో అధికారంలోకి వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీ ద్వారా ఈ దేశంలో జరుగుతున్న అనర్థం గురించి, యుపిఏ కంటే కూడా జీడిపి పూర్తిగా పడిపోయే విధంగా దేశానికి నష్టం చేసిన విషయాన్ని మీరు సభ ద్వారా ఈ రాష్ట్రప్రజలకు, దేశానికి తెలియచెప్పినందుకు కూడా నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇది వాస్తవం అధ్యక్షా. ఎందుకంటే మనం బడ్జెట్‌లో కూడా చూశాం. NREGS పథకం పేద వాళ్ల కోసం పెట్టిన స్కీంలో కూడా ఈ సంవత్సరం రూ.25 వేల కోట్లు కోత పెట్టారు. ఇంతకంటే దుర్మార్గం ఏం ఉండదు అధ్యక్షా. ఇది చాలా ప్రమాదకరమైనటువంటి విషయం అధ్యక్షా.

అట్లాగే నేను మీ ద్వారా ఇంకొకటి కూడా విజ్ఞప్తి చేయదలచుకున్నాను. నిన్ననే నేను భూదాన్ పోచంపల్లి వెళ్లాను. మీరు ఇందాక మాట్లాడుతూ, ఎక్కడైతే లా అండ్ ఆర్డర్ బాగుంటుందో, ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో, ఎక్కడైతే విమానం దిగితే, మేము ఇక్కడ పెట్టుబడులు పెట్టుకోవచ్చు, బాగా అభివృద్ధి చెందుతుంది అనుకుంటారో అక్కడికే పెట్టుబడులు వస్తాయి, అక్కడే జీఎస్‌డిపి పెరుగుతుంది అని ఏదైతే చెప్పారో దానితో నేను ఏకీభవిస్తున్నాను.

నేను నిన్న సర్వోదయ కార్యక్రమానికి వెళ్లొచ్చినపుడు అవన్నీ గమనంలోకి తీసుకున్నాను. ఎంత ప్రమాదకరం అంటే అధ్యక్షా, మనం ప్రజాస్వామ్య వాదులం అంతా కూడా

ఇంపీరియలిస్టిక్ దాడుల గురించి చాలా భయపడుతున్నాము. ప్రమాదకరంగా భావిస్తాము. సామ్రాజ్యవాద శక్తులు చాలా ప్రమాదం అని మాట్లాడుతాం. అటువంటి సామ్రాజ్యవాద శక్తులు కూడా గాంధీగారి జోలికి రాలేదండి. మేము పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే కూడా వారు రాలేదు. కాని వీళ్లు మాత్రం ఆరు నెలల్లోనే మనం అంతా పూజించే..గాంధీగారిని ఎవరైనా ఒక మాట అంటే తిడతారని భయపడతాం. అటువంటి గాంధీగారిని కూడా ఆరు నెలల్లోనే కాల్చి చంపినవాళ్లు అధ్యక్షా వీళ్లు. వీళ్లు ఇంపీరియలిస్టిక్ కంటే ప్రమాదకరం. సామ్రాజ్యవాద శక్తుల కంటే కూడా చాలా ప్రమాదకరం ఈ మత ఛాందసవాళ్లు. వీళ్లని ఎంత తొందరగా కట్టడి చేస్తే అంత మంచిది. సమాజానికి మంచిది, జీడిపి పెరగడానికి మంచిది, శాంతి భద్రతలు పెరగడానికి మంచిది. సమాజం అంతా కలసి బతకడానికి మంచిదని ఈ సందర్భంగా చెబుతూ, ఈ సర్వోదయ మూవ్‌మెంటు ద్వారా ఆచార్య వినోబాబావే గారు భూదాన్ బోర్డు ద్వారా పంచినటువంటి భూములు ధరణి పోర్టల్ వల్ల కొంత ఇబ్బంది పడుతున్నారు. భూములు పొందిన వారు ఆ పోర్టల్‌లోకి పట్టాలు రాలేదు.

అలాగే ఈ మూవ్‌మెంట్‌తో ప్రభావితమై మనం పంచిన ఎసైన్‌మెంట్ ల్యాండ్స్ కూడా చాలా చోట్ల ఇంకా వాటిని పార్ట్-బి లోనే ఉంచారు. ఇంకా సెటిల్ కాలేదు. అవి ధరణి పోర్టల్‌లోకి రాకపోవడం వల్ల వాళ్లకి పట్టాలు రాలేదు. పట్టాలు రాకపోవడం వల్ల మనం ఇచ్చే రైతుబంధు కూడా కోల్పోతున్నారు. అంటే పేదలు నష్టపోతున్నారు. దయచేసి దీనిని పరిగణనలోకి తీసుకుని, దీని పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ధరణికి సంబంధించి చాలా విషయాలు ఉన్నాయి అధ్యక్షా. పర్మిట్ చేస్తే నేను ముఖ్యమంత్రిగారికి లేఖ రాస్తాను. గతంలో కూడా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకువచ్చినప్పుడు సిఎస్‌గారికి చెప్పారు. నోటరైజ్డ్ డాక్యుమెంటరీస్‌గాని, లేదా రాంగ్ ఎంట్రీస్‌ని రెక్టిఫై చేయడం, ప్రాహిబిటెడ్ ప్రాపర్టీస్ విషయంలోగాని, రిపీటెడ్‌గా రిప్రజెంట్ చేస్తే కరెక్షన్ చేసినప్పటికీ, ఆ మేరకు చేసిన కరెక్షన్ గురించిన సమాచారాన్ని కూడా రిజిస్ట్రేషన్ డిపార్టమెంటుకి పంపించకపోవడం వలన, అవి ఇంకా ప్రాహిబిటెడ్ లాగానే రికార్డుల్లో కనిపిస్తున్నాయి.

అలాగే డబుల్ రిజిస్ట్రేషన్స్‌గాని, క్యాన్సిలేషన్, రెక్టిఫికేషన్ గురించిగాని, execution of Sale Deeds from Authorised institutions, successorsకి సంబంధించి కూడా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. నేను లేఖ రూపంలో మీకు పంపిస్తాను. దయచేసి వీటిని రెక్టిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

మనం రాష్ట్రం తెచ్చుకుంటే నదీజలాల గురించి. నేను దీని గురించి నిన్న కూడా మాట్లాడాను. ఈ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, అపెక్స్ కమిటీ అని మనం కడుతున్న ప్రాజెక్టుల పైన ఆరునెలల క్రితం, అంటే గత జూలై 21న అనుకుంటా, గెజిట్ రిలీజ్ చేశాము, గెజిట్‌లో ఉన్న దానిని యాజ్ టీజ్‌గా ఈ రోజు నుండి అమలు చేస్తాం, అనుమతులు లేని ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులన్నీ ఆపివేయాలని వాళ్లు పేర్కొన్నట్లు నేను పేపర్లలో చదివాను అధ్యక్షా. ఇది చాలా డిస్టర్బ్‌డ్‌గా ఉంది. మనం రాష్ట్రం తెచ్చుకున్నదే ప్రాజెక్టులను కంప్లీట్ చేసుకోవడానికి. ముఖ్యమంత్రిగా, ఈ రాష్ట్రప్రభుత్వ అధినేతగా మీరు సభకి, ఈ రాష్ట్రప్రజలకి వివరించండి. అసలు వాటర్ ఇష్యూ అంతా రాష్ట్రాలకి సంబంధించినది. ఇక్కడ ఉన్న మన వ్యవస్థ అంతా వాళ్ల చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నం చేస్తా ఉన్నారు. దీనికి సంబంధించి మీరు ఒక స్పష్టత ఇవ్వాలని కోరుకుంటున్నాను. అసలు వీళ్లేం చేయబోతున్నారు? దాని వల్ల మనకొచ్చే నష్టం ఏమిటి? ఆ నష్టాన్ని మనం ఏ రకంగా అధిగమించాలి? అధిగమించకపోతే మనకు జరిగే నష్టం ఏమిటి అనే విషయాలు తప్పనిసరిగా ప్రజలకు తెలియాలి. దానిని ఏ రకంగా రెక్టిఫై చేయాలనుకుంటున్నారో కూడా మీరు వివరించాలని కోరుకుంటున్నాను.

అలాగే నేను ఖమ్మం జిల్లా సెకండ్ జోన్‌లో ఉంటున్నాను. నాగార్జున సాగర్ టెయిల్ ఎండ్‌లో మా నియోజకవర్గం ఉంటుంది. జోన్-2లో ఉంటుంది. పక్క రాష్ట్రం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కడతా ఉంది. వాళ్లు అది కడితే మాకు నీళ్లు రావు. మధిర నియోజకవర్గం, సత్తుపల్లి నియోజక

వర్గం, వైరా నియోజక వర్గం పూర్తిగా నీళ్లు రాకుండా, ఎడారిగా మారుతుంది. సాగర్ ఆయకట్టుదారులను రక్షించడానికి నీళ్లు రావడానికి మనం ప్రభుత్వ పరంగా ఏం చేయబోతున్నాం అనే దాని గురించి కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మేము చెప్పిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, పరిశీలన చేస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు చెబుతూ, పవర్‌కి సంబంధించి డెవలప్‌మెంట్ చార్జెస్ ఇబ్బడిముబ్బడిగా వేస్తున్నారు. దాని గురించి కూడా కొంత స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాను.

3.20 మ. | శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, భట్టి విక్రమార్కగారు రెండు,మూడు విషయాలు చెప్పారు. అందులో ఎస్.సి.ఉద్యోగుల ప్రమోషన్ల గురించి చెప్పారు. అది అలా ఉండడానికి వీలులేదు. గత శాసనసభ సమావేశాల సమయంలో కూడా వారు సభలో చెప్పినప్పుడు నేను వెంటనే అధికారులకు చెప్పాను. ఇక్కడ బాక్స్‌లోమ చీఫ్ సెక్రటరీగారు కూడా ఉన్నారు Once again I am issuing strong instructions to administration not to delay the promotions of SC employees. గౌరవ ఆరోగ్యశాఖ మంత్రిగారు కూడా సభలో ఉన్నారు. ఆరోగ్యశాఖలో ఎస్.సి, ఎస్.టి. ఉద్యోగుల సమస్య గురించి చెప్పారు. సంబంధిత మంత్రులు, సి.ఎస్‌గారు కూర్చొని రెవ్యూ చేసి I assure that immediate steps will be taken.

ధరణి పోర్టల్ గురించి కూడా భట్టిగారు చెప్పారు. ఇది ఒక మంచి రెవల్యూషనరీ స్టెప్. ఇప్పటికీ నాకు అందిన సమాచారం మేరకు ఒక కోటి యాభై అయిదు లక్షల ఎకరాల భూమి ధరణిలోకి వచ్చి చేరింది. మిగిలింది ఏదైన ఉంటే అది చాలా తక్కువ ఎక్స్‌టెంట్‌కే ఉండి ఉంటుంది. పార్టు-బిలో ఉన్న భూములు గురించి వారు మాట్లాడుతూ ఈ విషయాన్ని అడ్మిట్ చేశారు. వాటిని ఎగ్జామిన్ చేస్తూ ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తూ పోతున్నాము. ఇటీవల కాలంలో నేను చీఫ్ సెక్రటరీగారు కూర్చొని రెవ్యూ చేసి దాదాపు ఏడెనిమిది వెసులుబాట్లు ధరణిలో ఉంచి చిన్న చిన్న చిక్కులు తొలగిపోవడానికి స్టెప్స్ తీసుకున్నాము. వారి దృష్టికి ఈ విషయం ఇంకా వచ్చి ఉండదు. తప్పకుండా ఆ చిక్కులన్నీ తొలగిపోతాయి. అందులో ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వారు లెటర్ రూపంలో పంపిస్తామన్నారు. స్పెసిఫిక్‌గా ఏమైనా ఉంటే పంపించండి. తప్పకుండా దాని మీద చర్యలు తీసుకుంటాము. భూదాన్ భూములు భూదాన యజ్ఞం ద్వారా వచ్చిన భూములు కాబట్టి నాకు తెలిసి వాటికి ఎటువంటి సమస్యలు ఉండకూడదు, ఏదైనా ఉన్నట్లయితే They will be immediately brought into the Dharani portal. అక్కడ కూడా ఇబ్బంది లేదు.

విఆర్ఏల గురించి వారు చెప్పారు. ప్రభుత్వం పెట్టుకున్న ప్రతిపాదన ఏమంటే విఆర్ఓ వ్యవస్థను మనం రద్దు చేసుకున్నాము. వాళ్లను కూడా ఈ ఉద్యోగ నియామకాలతోపాటు, ఎందుకంటే చాలా పరిపాలనా సంస్కరణలు రాష్ట్రంలో తెచ్చుకొని కొత్త జిల్లాలు, కొత్త డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త యూనిట్లు ఏర్పాటు చేశాము. అవన్నీ సమగ్రంగా ఇప్పుడు రావల్సిన అవసరం ఉంటుంది. They all have to become fully functional. వాటిని చేయడానికే కొత్త ఉద్యోగాల నియామకాల సందర్భంలో జరిగిన చర్చలో భాగంగా విఆర్ఓల పంపిణీ కూడా జరిగిపోతుంది. విఆర్ఏ ఎవరైతే గ్రామ సహాకులుగా ఉన్నారో వారిలో కొంతమంది విద్యాధికులు ఉన్నారు కాబట్టి వాళ్లు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. మిగతావాళ్లు కూడా ఎందరికో దారి చూపెట్టారు మాకు కూడా ఏదైనా దారి చూపెట్టమని అడిగారు. ధర్మం అందులో తప్పులేదు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో మన డైమన్షన్ మొత్తం మారిపోయింది. గతంలో ఉన్న తెలంగాణ ప్రాంతానికి నేడు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చాలా తేడా ఉన్నది. సుమారు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇరిగేషన్ ప్రాజెక్టులు రాష్ట్రంలో కట్టుకోవడం జరిగింది. ఇంకా సుమారు ముప్పై వేల కోట్ల రూపాయలు ఖర్చుతో పాలమూరు, సీతారామ తదితర ప్రాజెక్టులు పూర్తికాబోతున్నాయి. కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు కూడా నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ కావచ్చు, తమరి నియోజకవర్గమైన నిజామాబాద్ జిల్లాలో కావచ్చు చాలా చోట్ల

పెట్టుకున్నాము. వీటన్నింటి నిర్వహణ సమగ్రంగా జరగాలంటే లష్కర్ అనే పోస్టు ఉంటుంది తమరికి తెలుసు, ఈ కెనాల్స్ సిస్టమ్ అంతా బాగా జరగాలి. ఎవరైతే విఆర్ఏలు ఉన్నారో వాళ్లకు ఐచ్చికం అంటే ఆప్షనల్‌కు ప్రాధాన్యత ఇచ్చి వారికి పే స్కేలు ఇచ్చి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోకి వాళ్లందరిని తీసుకున్నట్లయితే బ్రహ్మాండంగా పని జరుతుందనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నది. నాకు తెలిసి భట్టి విక్రమార్కగారికి కూడా ఇందులో ఆబ్జెక్షన్ ఉంటుందని నేను అనుకోను. త్వరలోనే ఆ ప్రాసెస్ కూడా జరుగుతుంది. వాళ్లకు కూడా న్యాయం జరుగుతుంది. వాళ్లందరూ కూడా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లోకి విలీనం కాబోతారు. వాళ్లకు కూడా కొంత న్యాయం లభిస్తుంది.

